

స్పీడ్ పెంచిన 'తాటికొండ'...

ఎవరో వచ్చి కుప్ప మీద కూర్చుంటే ఊరుకుంటానా ? : ఎమ్మెల్యే రాజయ్య

నవతెలంగాణ - స్టేషన్‌ఘన్‌పూర్

స్టేషన్‌ఘనపూర్ నియోజకవర్గంలో రాజకీయం రసవత్తరంగా సాగుతోంది. బీఆర్ఎస్ అధ్యక్షుడు ఇటీవల 119 నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి టికెట్ల ప్రకటన తెలిసిందే. స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్యకు బదులు ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని బీఆర్ఎస్ అభ్యర్థిగా ప్రకటించిన తర్వాత మొదటి సారి కడియం నియోజకవర్గానికి రాగా, ఎమ్మెల్యే రాజయ్య మాత్రం హాజరు కాలేదు. కేసీఆర్ పంపిన దూతగా రాష్ట్ర రైతు బంధు సమితి అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి వీరిద్దరిని సమన్వయం చేసి, విభేదాలను పరిష్కరించే ప్రయత్నంలో భాగంగా బుధవారం 'పల్లా 'ఎమ్మెల్యే రాజయ్య ఇంటికి వెళ్లిన ఆయన లేడని సమాచారం. తాటికొండ రాజయ్య కలువకపోవడం రాజకీయ వర్గంలో చర్చకు దారితీసింది. పల్లా రాజేశ్వర్ రెడ్డి చేస్తున్న ప్రయత్నం ఫలించకపోతే హైదరాబాద్ స్థాయిలో ఇద్దరు నేతలను పిలిచి వారి మధ్య సమన్వ యం కుదిర్చి, ఎన్నికలను సమిష్టిగా ఎదుర్కొనేలా మార్గదర్శకత్వం చేసి పంపించే అవకాశాలున్నాయని సమాచారం. ఇదిలా ఉంటే ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య అధికార కార్యక్రమంలో సజావుగా పాల్గొని, తన వర్గీ యులకు కంటికి రెప్పలా కాపాడుకోవల్సిన బాధ్యత తనపై ఉందని, ఎవరూ అధైర్యపడవద్దని, అక్కడ కేసీఆర్, ఇక్కడ నేను... ఉండి అధినేత అందించే ప్రతీ ఫలం ప్రజలకు అందిస్తానని అంటున్నారు. తన పర్యటనలో భాగంగా శుక్రవారం స్టేషన్‌ఘన్ పూర్ నియోజకవర్గం ధర్మసాగర్ మండలంలో బీసీ కుల వత్తుల లబ్ది దారుల చెక్కుల పంపిణీ వ్యాఖ్యలు చేసారు. ఆరు నూరైనా ప్రాణం అడ్డేసైనా...మీ అంద రిని కాపాడుకుంటానని, చెట్టుకు కాయలు కాస్తేనే దెబ్బలు అధికంగా తగులుతాయని, రాబోయే రోజుల్లో ప్రజాక్షేత్రంలో ఉండి తీరుతానని స్పష్టం చేశారు. 'భూమి కొని, మొట్లు కొట్టి, ముళ్ళు ఏరి, దుక్కి దున్ని, నీళ్ళు పోసి, నారు పోసి, కంకులో, వరినో కుప్పగొట్టి, రాసిపెట్టి హవ్వా... ఎక్కడన్నా ఉ న్నదా...వంట ఎండినప్పుడో.. నీళ్లు లేనప్పుడో సా యం చేయకుండా.. పంట పండించి ఇప్పుడు ఎవరో వచ్చి కుప్ప మీద కూర్చుంటే ఊరుకుం టానా..?" అని రాజయ్య వ్యాఖ్యానించారు. మనకు మంచి నాయకుడు కేసీఆర్ ఉన్నాడని, రేపోమాపో మనం అనుకున్న కార్యక్రమం జరగబోతుందని అన్నారు. 'మీకోసం నేనుంటా ప్రాణమిస్తా... మీ మధ్యలో చచ్చిపోతా.. ప్రజల కోసమే నేనున్నా' అని అన్నారు.



'తూర్పు'పై బీఆర్ఎస్ పునరాలోచన ?

రంగంలోకి కొత్త అభ్యర్థులు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో వరంగల్ తూర్పు నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ పేరును ఖరారు చేసినా మళ్లీ అభ్యర్థిత్వాన్ని పార్టీ నాయకత్వం మార్చే అవకాశమున్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. సీఎం కేసీఆర్ ప్రకటించిన 115మంది అభ్యర్థుల్లో 10 నియోజకవర్గాల్లో అభ్యర్థుల మార్పు ఉండే అవకాశముందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఆయా నియోజకవర్గాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలపై ఉన్న వ్యతిరేకత, గ్రూపుల ఆధిపత్యం, సమన్వయం లోపం, సిట్టింగ్‌ల ఏకపక్ష ధోరణలు, నేతల మధ్య కుమ్ములాటలు ప్రతిపక్షాలకు లాభించే అవకాశాలున్నాయని పార్టీ భావిస్తున్నది. ఈ నేపథ్యంలో తాజాగా మళ్లీ సర్వే నిర్వహించి నివేదిక ఆధారంగా అభ్యర్థిత్వాలను మార్చడానికి అధిష్టానం కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది.

ఎమ్మెల్యే నరేందర్ తొలుత మేయర్‌గా పార్టీ అవకాశమిచ్చింది. అనంతరం ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడంతో ఆయన విజయం సాధించి ఎమ్మెల్యే అయ్యారు. ఎమ్మెల్యే పార్టీ సీనియర్ నేతలతో సఖ్యతగా లేరనే ప్రచారం అటు పార్టీ వర్గాల్లో, ఇటు ప్రజల్లోనూ వుంది. ఒంటెద్దు పోకడలతో పార్టీ నేతలలోనూ అసంతృప్తి ఉంది. ఈ క్రమంలోనే వరంగల్‌లో బీఆర్ఎస్ బహిరంగసభ సందర్భంగా మంత్రి కేటీఆర్ 'నన్నపనేని'కి పార్టీ టికెట్ విషయంలో గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు. ఈ క్రమంలో 'నన్నపనేని'కి పార్టీ టికెట్ రాదని భావించారు. చివరకు సీఎం కేసీఆర్ 'నన్నపనేని'కి పార్టీ టికెట్ ఖరారు చేశారు. తాజాగా చేయించిన సర్వే నివేదికతోపాటు, కాంగ్రెస్ అనుసరించే వ్యూహాన్ని సైతం దృష్టిలో పెట్టుకొని 10 నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను మార్చే అవకాశముందని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. ఇందులో వరంగల్ తూర్పు నియోజకవర్గమొకటి. కాగా నన్నపనేని నరేందర్ ముందు నుండి ఒంటరి పోరాటమే చేస్తున్నారు. ఈ నియోజకవర్గంలో శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ డాక్టర్ బండా ప్రకాశ్, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, మేయర్ గుండు సుధారాణి, కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టు శ్రీనివాస్‌లతో సయోధ్య లేదు. ఇదే పెద్ద బలహీనతగా పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. మేయర్ వద్దకు కార్పొరేటర్లను వెళ్లకుండా కట్టడి చేయడంతో మేయర్‌కు తీవ్ర ఇబ్బందులు సృష్టించారు. ఈ నేపథ్యంలో వీరిద్దరి మధ్య విభేధాలున్నాయి. ఈనేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఇక్కడ బలమైన అభ్యర్థిని రంగంలోకి దించే అవకాశముందని బీఆర్ఎస్ వర్గాలు భావిస్తున్నాయి. ఈ క్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ మందలింపు నేపథ్యంలో ఒకమారు సీనియర్ నేతలతో విడివిడిగా కలిశారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎవరితో విభేధాలు లేవని చూపించే ప్రయత్నం చేసినా, ఆచరణలో విభేధాలు సమసిపోలేదని పార్టీ భావివంచడం గమనార్హం.

వీసాల పేరుతో మోసం..

రూ.4లక్షల40వేలు రికవరీ

నవతెలంగాణ-మహబూబాబాద్

యూకే వంటి విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగ యువకులను నకిలీ వీసాల పేరుతో మోసం చేసిన విషయంలో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో మహబూబాబాద్ సీసీఎస్, టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి ఇద్దరు నిందితుల నుండి అక్రమంగా వసూళ్లు చేసిన రూ. 4,40,000 స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ శరత్చంద్ర పవర్ శుక్రవారం తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన షేక్ అలీ అహ్మద్, ఎండి మీనాజుద్దీన్ ఖాన్, ఎండీ దానిష్ ముగ్గురు కలిసి హైదరాబాద్ మలక్‌పేటలో ఎంఎస్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ అనే సంస్థను నాలుగు సంవత్సరాల నుండి నడుపుతున్నారు. నిరుద్యోగ యువకులకు వీసాలు ఇప్పించి విదేశాలలో ఉద్యోగాలు ఇప్పిస్తా మని చెప్పి వరంగల్‌కు చెందిన హసీబ్(ఫ్రీ లాన్సర్)తో పరిచయం ఏర్పర్చు కుని తెలంగాణ, ఆంధ్ర, ఇతర ప్రాంతాలకు చెందిన 25 మంది నిరుద్యోగ యువకుల నుండి రూ.1,08,00,000 హఫీజ్‌ఖాన్ నుండి బ్యాంక్ ట్రాన్సాక్షన్ ద్వారా జనవరి-2023లో ఎంఎస్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ సంస్థ అకౌంట్‌లోకి పంపించారు. సదరు సంస్థ ఒప్పందం ప్రకారం మూడు నెలల్లో యూకే టైర్ టు వీసా ప్రాసెస్‌లో భాగంగా సర్టిఫికేట్ ఆఫ్ స్పాన్సర్షిప్(సీఓఎస్) పత్రాలు ఇవ్వాలి. కానీ, నకిలీ సర్టిఫికేట్‌లు తయారు చేసి వారికి ఆన్లైన్‌లో పంపించారు. దీనిని గ్రహించిన హఫీజ్ ఎంఎస్ ఎడ్యుకేషనల్ సర్వీసెస్ వారు నకిలీ పత్రాలు ఇచ్చారని ఇతర బాధితులకు చెప్పడంతో సంస్థ పరిస్థితి తేటతెల్లమైంది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడారు. నిరు ద్యోగ యువకులు నకిలీ వీసాల పేర్లతో విదేశాలలో ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పే సంస్థలను నమ్మి మోసపోవద్దని అన్నారు. అలాంటి వారు ఎవరైనా మీ దష్టికి వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.



సారా తయారీ కేంద్రాలపై దాడులు

2 వేల లీటరల బెల్లం పానకం, 20 లీటర్ల సారా లభ్యం

ముగ్గురిపై కేసు నమోదు

నవాతెలంగాణ-వెంకటాపురం

మండల పరిధిలోని బెస్తగూడెం గ్రామంలో సారా తయా కేంద్రాలపై పోలీస్,ఎక్సైజ్ శాఖలు సంయుక్తంగా శుక్రవారం దాడులు నిర్వహించారు. సారా తయారీకి ఉపయోగించే 2వేల లీటర్ల బెల్లంపానకం, 20 లీటర్ల నాటు సారాను ధ్వంసం చేశారు. సారా తయారీ చేస్తున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడుల్లో వెంకటాపురం ఎస్సై ఆర్ అశోక్ , భూపాల పల్లి ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సీఐ రాజ్‌సమ్మయ్య, ఏటూరునాగరం ఎక్సైజ్ ఎస్సై చందు వెంకన్న, ములుగు జిల్లా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్, పోలిస్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

పారదర్శకంగా గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక : జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-గణపురం



పారదర్శకంగా గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక చేస్తామని ప్రతి నిరుపేద కు ఈ పథకం వర్తింపజేస్తామని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించి గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపికపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల వారీగా మొత్తం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి గ్రౌండ్ లెవెల్‌లో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేయాలన్నారు ఇందుకు అనుగుణంగా సంబంధిత అధికారులు నిజమైన నిరుపేద లబ్ధిదారులను ఎంపిక చేసి గృహలక్ష్మి పథకం వర్తింపజేసేలా కృషి చేయాలన్నారు. అర్జీలు పెట్టుకున్న అప్లికేషన్లను క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. ఈ పథకంలో ఒంటరి మహిళలు ఇంటి స్థలం ఉండి ఇల్లు లేని నిరుపేదలను గుర్తించి, గ్రామాల వారిగా ఎంపిక చేయాలన్నారు. మండలంలో 3,480 దరఖాస్తులు వచ్చాయని తాసిల్దార్ సతీష్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రమాదేవి, డీఆర్‌డీఓ పురుషోత్తం, ఎంపీడీఓ అరుంధతి తదితరులు పాల్గొన్నారు.

రేగొండ : జిల్లాలోని గృహలక్ష్మి లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలని,అర్హులైన ప్రతి నిరుపేదలకు ఈ పథకం వర్తింపజేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. శుక్రవారం రేగొండ తాసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మండల తాసిల్దార్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మండల వారిగా 5732 మొత్తం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి గ్రౌండ్ లెవెల్‌లో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేయాలని అన్నారు. ఈ పథకంలో ఒంటరి మహిళలు ఇంటి ,స్థలం ఉండి ఇల్లు లేని నిరుపేదలను గుర్తించాలని అన్నారు. అర్జీలను ఫీల్డ్ లెవెల్‌లో విచారణ చేసి నిజమైన అర్హులను లబ్ధిదారులుగా ఎంపిక చేయాలన్నారు. తాసిల్దార్ సత్యనారాయణ స్వామి, మండల స్పెషల్ ఆఫీసర్ సామ్యూల్, మండల అభివృద్ధి అధికారి సురేందర్ గౌడ్, ఎంపీఓ రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కూల్చిన చోటే ఇండ్లు కట్టించి, పట్టాలు ఇవ్వాలి

గుడిసెల తొలగింపు నీచమైన చర్య

సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు జగదీష్

నవతెలంగాణ-కాశిబుగ్గ



చిన్న వడ్డేపల్లి చెరువు వద్ద అధికారులు కూల్చిన పేదల గుడిసెల స్థానంలోనే ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి పేదలకు పట్టాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యుడు జగదీష్ డిమాండ్ చేశారు. చిన్న వడ్డేపల్లి చెరువు సమీపంలోని ఎంహెచ్‌నగర్-2లో గురువారం తెల్లవారుజామున అధికారులు కూల్చిన గుడిసెలను శుక్రవారం స్థానిక పార్టీ నాయకులతో కలిసి జగదీష్ పరిశీలించారు. గుడిసె వాసులను ఓదార్చి, ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ ఎంహెచ్‌నగర్-2 ప్రభుత్వ భూమిలో 18నెలల క్రితం సొంత ఇల్లు లేని పేదలు, శ్రామికులు, కార్మికులు, దినసరి కూలీలు గుడిసెలు వేసుకుని నివసిస్తున్నట్లు తెలిపారు. 59 జీవో ప్రకారం పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి పక్క గహాలు కట్టించి పట్టాలు ఇవ్వాల్సిన ప్రభుత్వం పోలీసులతో దాడి చేయించి 1600 గుడిసెలను కూల్చడం నీచమైన చర్య అన్నారు. దీనిని ప్రతి ఒక్కరూ ఖండించాలని అన్నారు. సొంత ఇంటి స్థలాలు లేని పేదలు ప్రభుత్వ భూమిలో వేసుకున్న గుడిసెలను తీసివేసినంత మాత్రాన ఊరుకునే ప్రసక్తే లేదని, మున్సిపల్ కార్పొరేషన్, జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల ముందు ధర్నా చేపడతామని హెచ్చరించరు. అనంతరం జిల్లా కార్యవర్గ సభ్యుడు సింగారపు బాబు మాట్లాడుతూ ప్రభుత్వం గహలక్ష్మి పథకం పెట్టి మరోపక్క ప్రభుత్వ భూముల్లో పేదలు వేసుకున్న గుడిసెలను కూల్చడం అమానుషం అన్నారు. ఉపాధి లేక పొట్టచేత పట్టుకొని నగరానికి వచ్చిన పేదలు ఇంటి కిరాయి కట్టలేక ప్రభుత్వ భూములు గుడిసెలు వేసుకుంటే జిల్లా రెవెన్యూ, మున్సిపల్ అధికారులు పోలీసులతో దాడులు చేయించి గుడిసెలను కూల్చడం ఆప్రజాస్వామిక చర్య అని మండిపడ్డారు. కొత్తపేట ఏరియా కార్యదర్శి అక్కెనపల్లి యాదగిరి మాట్లాడుతూ పేదలు వేసుకున్న గుడిసెలపై మరోసారి దాడులు జరగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాశిబుగ్గ ఏరియా కమిటీ కార్యదర్శి మహమ్మద్ బషీర్ అహ్మద్ మాట్లాడుతూ అధికారులు, ప్రజా ప్రతినిధులు కుమ్మక్కై ఎంహెచ్ నగర్-2లో గుడిసెలను కూల్చారని మండిపడ్డారు. చిన్న వడ్డేపల్లి చెరువు భూమిని స్థానిక ప్రజాప్రతినిధుల అండతో భూ కబ్జాదారులు చాలావరకు ఆక్రమించారన్నారు. ఉన్న కొద్దిపాటి భూమిని కాపాడుకుంటూ గుడిసెలు వేసుకున్న తరుణంలో పోలీసు సిబ్బంది బలగాలతో వచ్చి గుడిసెలను కూల్చడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు పేద ప్రజలను కనికరించి తగిన న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్‌నగర్-2శాఖ కార్యదర్శిలు జన్ను సురేష్, దిడ్డి సుమన్, వట్టి కల్పన సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు దామెర రమేష్, ముఖేష్, రమేష్, రజిత, కనకలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

సాగులో ఉన్న ప్రతి ఒక్కరికీ పట్టాలు ఇస్తాం

ములుగు ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-ములుగు/తాడ్వాయి

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే సాగులో ఉన్న ప్రతి ఒక్కరికీ పట్టాలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క అన్నారు. మండలంలోని పేగడపల్లి గ్రామ సర్పంచ్ బద్దుల లచ్చక్కతోపాటు గ్రామ పెద్ద తాటి తిరుపతి సాంబయ్య,ఇనుముల రామస్వామి తో పాటు సుమారు 100 మంది సీతక్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరగా శుక్రవారం వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కెసిఆర్ బంగారు తెలంగాణ చేస్తానంటూ అప్పుల తెలంగాణగా మార్చారని విమర్శించారు.

అమలు గానీ హామీలతో రెండు పర్యాయాలు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ముఖ్యమంత్రి కేసీఆర్ మళ్ళీ అధికారంలోకి రావడం కోసం కల్లిబొల్లి మాటలు చెబుతున్నారని అన్నారు. ఆ యన మాటలను నమ్మి ప్రజలు మరోసారి మోసపోవద్దన్నారు. కేసీఆర్ పాలనలో ప్రజలు విసుకు చెంది కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అన్నారు. దేశంలో రైతుల ఆత్మహత్యల్లో తెలంగాణ రెండో స్థానంలో ఉందన్నారు. గిట్టుబాటు ధర లేక 8వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, రైతుల పాలిట శాపంగా మారిన ధరణి పోర్టల్ వలన పట్టాలు కాక ఇబ్బందులు పడుతున్నారన్నారు. కనీసం క్రాఫ్ లోన్లు రాక బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రైతులకు శాపంగా మారిన ధరణి పోర్టల్ రద్దు చేస్తామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇందిరమ్మ ఇళ్లు కట్టుకునే పేదలకు రూ.5లక్షలు అందిస్తామన్నారు. రూ.5లక్షల వరకు ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ఉచిత వైద్యం అందిస్తాం అన్నారు. రైతులకు రూ.2లక్షలు రుణమాఫీ చేసి రైతులను ఆదుకుంటాం, 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను ఏడాది లోగా భర్తీ చేస్తామన్నారు. రూ.500కే గ్యాస్ సిలిండర్ అందిస్తామని అన్నారు. మహిళకు ఉచిత బస్ ప్రయాణం సౌకర్యం కల్పిస్తామని అన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం కోసం ఒక్క అవకాశం తెలంగాణ ప్రజలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు నల్లెల భరత్ కుమార్,బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు తోట ప్రవీణ్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రచార కార్యదర్శి నునేటి శ్యామ్,ములుగు ఎంపీటీసీ మవురపు తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి రావడం ఖాయం

కాంగ్రెస్ పార్టీ అనుబంధ కల్లు గీత కార్మికుల సంఘం, ములుగు జిల్లా అధ్యక్షులు బొడిగే భిక్షపతి గౌడ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భిమగాని ఆనంద్ గౌడ ఆధ్వర్యంలో ఇంచర్ల, జంగాలపల్లి, బంజరుపల్లి గ్రామాలకు చెందిన 60 మంది గీత కార్మికులు కార్మిక సంఘం నాయకుడు జనగాం శ్రీనుగౌడ్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపెల్లి రాజేందర్‌గౌడ్ నేతృత్వంలో ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి సీతక్క మాట్లాడారు. తెలంగాణ ఉద్యమంలో గీత కార్మికుల పాత్ర అమోఘమైందని, నేడు గీత కార్మికులను పట్టించుకోవడం లేదని అన్నారు. ఇలాంటి మోసకారి ప్రభుత్వానికి ప్రజలు చరమ గీతం పాడాలన్నారు. తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్ల పెల్లి రాజేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోత్ రవి చందర్, మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, వేముల సమ్మి రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ముశినపెల్లి కుమార్ గౌడ్, కునురి అశోక్ గౌడ్, నల్లెల భరత్ కుమార్, నునేటి శ్యామ్, మవురపు తిరుపతి రెడ్డి, రతన్, తదితరులు పాల్గొన్నారు.



కార్యకర్తల నిర్ణయమే... నా నిర్ణయం

మాజీ మార్కెట్ చైర్మెన్ డాక్టర్ అజ్మీర ప్రహ్లాద్

నవతెలంగాణ-ములుగు/తాడ్వాయి

కార్యకర్తల నిర్ణయమే నా నిర్ణయమని, అసెంబ్లీ బరిలో ఉండాలంటూ కార్యకర్తలు పట్టు బడుతున్నారని, గెలుస్తామన్న ధీమా వ్యక్తం చేస్తున్నారని మాజీ మంత్రి తనయుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డాక్టర్ అజ్మీర ప్రహ్లాద్ అన్నారు. మండలంలోని సారంగపెల్లి గ్రామంలో మండల సీనియర్ నాయకులతో భవిష్యత్ కార్యాచరణపై చర్చలు జరిపారు. అనంతరం ప్రహ్లాద్ మాట్లాడుతూ ములుగు నియోజకవర్గంలో మాజీ మంత్రి అజ్మీరా చందులాల్ ఈ నియోజకవర్గంలో ఎన్నో అటు పోట్లను ఎదుర్కొని ప్రజలతో మమేకమవుతూ తెలంగాణ సాధించడంలో కీలక పాత్ర పోషించాడని, ఆయన కుమారుడిగా తాను ఉద్యమం చేసిన వాళ్లమేనని అన్నారు. ములుగు నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా తన నాన్న గెలుపొంది మంత్రి హెూదా అనేక అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు గుర్తు చేశారు. నియోజకవర్గం కోసం అజ్మీర చందులాల్ తన చివరి శ్వాస వరకు, నేను మీరందరూ బిఆర్ఎస్ పార్టీ కోసం కష్టపడ్డామని తెలిపారు. అందరి సహకారంతో కార్యకర్తల ఆభీష్టం మేరకు తాను నడుచుకుంటానని అన్నాడు. ముఖ్యమంత్రి కేసీఆర్ ములుగు నియోజకవర్గ అసెంబ్లీ టికెట్ తనకు ఇస్తారని ఆశిస్తే చివరకు టిక్కెట్ ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. బీఆర్ఎస్ రెబల్ అభ్యర్థిగా నిలబడినా గెలిపిస్తామని తన అనుచరులు ముక్తకంఠంతో చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు మండలం సీనియర్ నాయకులు చందులాల్, ప్రహ్లాద్ అభిమానులు, ఉద్యమ నాయకులు పాల్గొన్నారు.



అందరం కలిసి పని చేద్దాం..

అందరం కలిసి పని చేద్దామని, అందరి కార్యకర్తల ఇష్టమే నా ఇష్టం అని మాజీ మంత్రి అజ్మీర చందులాల్ తనయుడు, ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డాక్టర్ అజ్మీర ప్రహ్లాద్ అన్నారు. శుక్రవారం తాడ్వాయి మండల కేంద్రంలో ముఖ్య అనుచరులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో అత్యవసర సమావేశం నిర్వహించారు. వారితో చాలాసేపు ఇష్ట గోష్ఠి నిర్వహించారు. మండలం సీనియర్ నాయకులతో భవిష్యత్ కార్యాచరణ పై చర్చలు జరిపారు. ఈ సందర్భంగా అజ్మీరా ప్రహ్లాద్ మాట్లా డారు. అందరి అభిప్రాయం మేరకు నడుచుకుంటా నని ప్రహ్లాద్ అన్నారు అందరి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. కార్యకర్తలందరూ మాట్లాడుతూ ప్రహ్లాదన్న ఎటుంటే, తాము అటే సపోర్ట్ చేస్తాం, అధిక మెజార్టీతో ప్రహ్లాదన్నని గెలిపిస్తామన్నారు. తాను గెలిచిన,ఓడిన ఎప్పుడు ప్రజాక్షేత్రంలో ఉంటానని ప్రహ్లాద్ హామీ ఇచ్చారు. నార్లాపూర్ ఎంపిటిసి కుక్కల శ్రీను, ఊరట్టం సర్పంచ్ గొంది శ్రీధర్, మేడారం మాజీ సర్పంచ్ గడ్డం సంధ్యారాణి, నార్లాపూర్ ఉపసర్పంచ్ రతన్ సింగ్, బయ్యక్కపేట సర్పంచ్ గుర్రం రామసమ్మిరెడ్డి, ఉద్యమకారుల సంఘం జిల్లా అధ్యక్షులు పత్తి గోపాల్ రెడ్డి, ముస్లిం మైనార్టీ మండల నాయకులు సయ్యద్ హుస్సేన్ (వహీద్), బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సుభాష్ రెడ్డి, కడారి సమ్మిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలి

కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ధర్నా

నవతెలంగాణ-జనగామ

61రోజులుగా సమ్మె చేస్తున్న స్వీపర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాపర్తి రాజు డిమాండ్ చేశారు. శుక్రవారం తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జిల్లాలోని ఆయా ప్రభుత్వ పాఠశాల్లో పనిచేస్తున్న స్వీపర్లు కలెక్టరేట్ ఎదుట నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొట్ల శ్రీనివాస్, రాపర్తి రాజు మాట్లాడారు. రాష్ట్రంలో 3200మంది వివిధ పాఠశాలల్లో స్వీపర్లు పనిచేస్తున్నారని తెలిపారు. గత 40ఏండ్ల నుండి పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్లను ప్రభుత్వం రెగ్యులరైజ్ చేయకపోవడం దారుణమని అన్నారు. నెలకు రూ.1600 చాలీచాలని వేతనంతో ఎలా పని చేస్తారని ప్రశ్నించారు. స్వరాష్ట్రంలోనూ స్వీపర్ల బతుకులు మారలేదన్నారు. కనీస వేతనం నెలకు రూ. 27,000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్వీపర్లందర్నీ ఫుల్ టైం వర్కర్లుగా గుర్తించాలని అన్నారు. 61 సంవత్సరాలు నిండిన వారికి జీవో 45 ప్రకారం రూ.15 లక్షలు రిటైర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలన్నారు. రిటైర్మెంట్ అనంతరం నెలకు రూ.10,500 పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సర్వీసులో ఉండి చనిపోయిన వారి కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని కోరారు. పాఠశాల స్వీపర్ల న్యాయమైన సమ్మె డిమాండ్లు పరిష్కరించకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏవో రవీందర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ పాఠశాల స్లీపర్స్ యూనియన్(సీఐటీయూ) జనగామ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వై అంజయ్య, జి అయోధ్య, స్వీపర్ల యూనియన్ జిల్లా నాయకులు జీ లాలు, టి రాములు, ఎం రాములు, అజిత్ ఖాన్, ఈ అంబాదాస్ మల్లేష్ జి వెంకటయ్య ఎండి జావీద్, రాం నర్సయ్య, పరశురాములు, యాదయ్య, కె కలమ్మ, యాదగిరి, యాకయ్య, ప్రమీల, రసూల్, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కొత్త రెవెన్యూ డివిజన్‌గా కాటారం

నవతెలంగాణ- కాటారం

పరిపాలన సౌలభ్యం కోసం తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. కొత్తగా మరో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఐదు మండలాలతో కొత్తగా కాటారం డివిజన్‌ను ఏర్పాటు చేసింది. కాటారం, మహాదేవపూర్, పలిమల, మహా ముత్తారం, మాల్హర్ మండలాలు ఈ డివిజన్ పరిధిలోకి వస్తాయని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కొత్త రెవెన్యూ డివిజన్ సంబంధించిన ప్రభుత్వ ప్రతిపాదన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ నిర్ణయంపై కాటారం డివిజన్ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.



మౌంట్ ఎల్బర్న్ పర్వతాన్ని అధిరోహించిన వాసం వివేక్‌కుమార్

కలెక్టర్ ఇలా త్రిపాఠి, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యుల అభినందన

నవతెలంగాణ-ములుగు

ములుగు జిల్లా మంగపేట మండలం వాడాగూడేనికి చెందిన టెక్ మహేంద్ర ఉద్యోగి వాసం వివేక్‌కుమార్ యూరోప్‌లో అత్యధిక ఎత్తయిన మౌంట్ ఎల్బర్న్ పర్వతాన్ని అధిరోహించారు. రష్యా జార్జియా సరిహద్దుల్లో ఉండే ఈ పర్వతం సముద్ర మట్టానికి సుమారు 5 ,642 మీటర్లు (18 ,510 అడుగులు) ఎత్తులో ఉంటుందని, ఇది ప్రపంచంలోని 10వ అత్యంత ప్రముఖ శిఖరంగా పేరుగాంచించిందని, ఐరోపా, ఆసియ దేశాల్లోనే అత్యధిక ఎత్తులో ఉండే అగ్నిపర్వతం ఈ శిఖరం పై ఉంటుందని చెబుతున్నారు. పంద్రాగస్టు రోజు వివేక్ ఈ పర్వతాన్ని అధిరోహించి భారత జాతీయ జెండా, తెలంగాణ మ్యాప్ ప్రదర్శించిన వాసం వివేక్ కుమార్‌ను శుక్రవారం కలెక్టర్ ఇలా త్రిపాఠి, ఆర్డిఓ సత్యపాల్ రెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈవి.శ్రీనివాస్ రావు,కే ప్రసాద్ రావు శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా సభ్యులు రాజిరెడ్డి, బండి ఈశ్వర్, శ్రమశక్తి అవార్డు గ్రహీత కుసుమ శ్యామసుందర్ తదితరులు పాల్గొన్నారు.

కూలీల సొమ్ము స్వాహా చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

సీపీఐ(ఎం) డిమాండ్

నవతెలంగాణ-ఏటూరునాగారం ఐటీడీఏ

వెంకటాపురం మండలం మరికాల గిరిజన మహిళా సొసైటీ ఇసుక క్వారీలో కూలీల సొమ్ము కాజేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎండీ దావూద్ డిమాండ్ చేశారు. ఇసుక క్వారీలో జరుగుతున్న అవినీతిపై మహిళా సొసైటీ సభ్యులు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో శుక్రవారం ఐటీడీఏ పీఓను కలిసి సమస్యను తెలిపారు. ఈ సందర్భంగా దావూద్ మాట్లాడుతూ మరికాల ఇసుక ర్యాంప్ లో ఇసుక మాఫియా అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నదని,



గోదావరి నుండి ఇసుక తోలకాలు కూలీల ప్రమేయం లేకుండా యంత్రాలను ఉపయోగించి టిప్పర్ల ద్వారా చేపట్టారని అన్నారు. నిబంధనలకు విరుద్ధంగా తొలకాలు చేపట్టినా సంబంధిత శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించారని ఆరోపించారు. దీంతో రోజువారి కూలి పనులు చేసుకునే ఆదివాసీలు ఉపాధి కోల్పోయారన్నారు. మరికాల రాజకీయ పలుకుబడి ఉన్న వ్యక్తి రేసింగ్ కాంట్రాక్టర్ కుమ్మక్కై మూడు గ్రామాల ఆదివాసులను మోసం చేస్తున్నారని ఆరోపించారు, మూడు గ్రామాల్లో 150 మంది ఆదివాసి మహిళలు ఉంటే కేవలం కొద్ది మందికే సభ్యత్వాలు ఇచ్చి మిగిలిన వారిని ఆర్థికంగా నష్టపరుస్తున్నారని తెలిపారు. ఇసుక లారీ లోడింగ్ చేసినందుకు ఒక్కొక్క లారీకి రూ.900 లారీ డ్రైవర్ ఇస్తుండగా ఆ పలుకుబడి నాయకుడు కూలీలకు రూ.600 ఇస్తూ మిగిలిన రూ.300 గ్రామపంచాయతీ అభివృద్ధికి, గుడి అభివృద్ధికి, ఇతర ఖర్చులకు అంటూ కూలీల కష్టార్జితాన్ని స్వాహా చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే ఆ ర్యాంప్ నుండి వేలాది లారీలు ఇసుకను తరలించారని తద్వారా సుమారు పది లక్షల రూపాయల వరకు వసూళ్లు చేసిన సొమ్మును తిరిగి కూలీలకు ఇచ్చేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా ఐటీడీఏ పీవో అంకిత్ స్పందించి మరికాల ఇసుక ర్యాంపులో జరుగుతున్న అక్రమాలపై విచారణ జరిపిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం మండల కార్యదర్శి కుమ్మరి శ్రీను, జిల్లా కమిటీ సభ్యులు గ్యానం వాసు, మండల నాయకులు కట్లా నరసింహ చారి, మరికాల ఉపసర్పంచ్ చిలకమ్మా, గౌతమి, రాధ, తిరుపతమ్మ, సుజాత, సీత, రమేష్, గోపి తదితరులు పాల్గొన్నారు.



వారం రోజులుగా అంధకారంలో ఎస్సీ కాలనీ

పట్టించుకోని విద్యుత్‌శాఖ అధికారులు

నవతెలంగాణ- మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని ఎస్సి కాలనిలోని 3వ వార్డులో గత పది రోజులుగా విద్యుత్ సరఫరా లేక అంధకారంతో కొట్టుమిట్టాడుతోంది. ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. రాత్రివేళల్లో కారుచికట్లో ఎప్పుడు ఏం జరుగుతుందోని భయాందోళనకు గురవుతున్నారు. కాలనీకి విద్యుత్ సరఫరా చేసే ట్రాన్స్‌ఫార్మర్ చెడిపోయి రెండు వారాలు దాటుతున్నా విద్యుత్ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులు చేయించాలని స్థానిక విద్యుత్ అధికారులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులకు అయ్యే ఖర్చును మీరే పెట్టుకోవాలని విద్యుత్ అధికారులు అంటున్నారని వాపోతున్నారు. ఇందుఖయ్యే ఖర్చులు సైతం జమ చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని, స్థానిక విద్యుత్‌శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టిం చుకుని ఎస్సికాలనీకి విద్యుత్ సరఫరా అయ్యేలా చూడాలని కోరుతున్నారు.

రేడియం స్టిక్కర్లు ఏర్పాటు

నవతెలంగాణ- తాడ్వాయి

ఏజెన్సీలో రోడ్డు ప్రమాదాల నివారణకు ములుగు ఎస్పీ గౌస్ ఆలం ఆదేశాల మేరకు శుక్రవారం పస్రా నుండి తాడ్వాయి మధ్యలో 163 వ జాతీయ రహదారిపై ఇరువైపులా ఉన్న చెట్లకు ములుగు డీఎస్పీ ఎన్ రవీందర్, పస్రా సిఐ శంకర్, స్థానిక ఎస్సై ఓంకార్ యాదవ్ లు ఎరుపు రంగు గల రేడియం స్టిక్కర్లను అమర్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాత్రి వేళల్లో వాహనాలు 163 జాతీయ రహదారిపై అతివేగంగా ప్రయాణించి ప్రమాదాలు జరుగుతున్నాయని, ఈ ప్రమాదాలు తగ్గించడానికి రోడ్లకి ఇరువైపులా ఎరుపు రంగులో రేడియంతో కూడిన స్టిక్కర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీంతో జాతీయ రహదారిపై కొంతమేర ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు.

బాడీ ఫ్రీజర్ అందజేత

నవతెలంగాణ-ములుగు

లయన్స్ క్లబ్ ఆఫ్ ములుగు ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ ములుగు ప్రెసిడెంట్ పూజారి రఘు ఆదేశాల మేరకు ములుగు మండలం మదనపల్లి గ్రామపంచాయతీకి శుక్రవారం బాడీ ఫ్రీజర్ అందజేశారు. లయన్స్ ఇంటర్నేషనల్ 320ఎఫ్ డిస్టిక్ గవర్నర్ ఎన్ వెంకటేశ్వరరావు లయన్స్ క్లబ్ ఆఫ్ ములుగు వారి ఆర్థిక సహాయంతో పాటు మదనపల్లి గ్రామ ప్రజల సహకారంతో మదనపల్లి గ్రామ పంచాయతీకి బాడీ ఫ్రీజర్‌ను లయన్ డీఎంహెచ్‌ఓ అప్పయ్య ద్వారా మదనపల్లి గ్రామ పంచాయతీకి అందించారు. సర్పంచ్ బాబురావు, ఎంపీటీసీ విజయ్ మాట్లాడుతూ తమ గ్రామానికి బాడీ ఫ్రీజర్ బాక్స్‌కు ఆర్థిక సహాయం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ములుగు లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు గంగిశెట్టి శ్రీనివాస్ కార్యదర్శి చుంచు రమేష్, కోశాధికారి కొండి సాంబశివ డిస్టిక్ చైర్ పర్సన్ సాని కొమ్ము రవీందర్ రెడ్డి, లయన్ ముక్కు సుబ్బారెడ్డి, లయన్ సుంకరి రవి, లయన్ మాట్ల బద్రి, మదనపల్లి గ్రామపంచాయతీ సెక్రటరీ, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీని కలిసిన భూపాలపల్లి ప్రెస్ క్లబ్ అడహాక్ కమిటీ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కరుణాకర్‌ను జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం కాకతీయ ప్రెస్ క్లబ్ అడహాక్ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. పర్యావరణహితం కోరుతూ ఎస్పీకి మొక్కను అందించారు. నూతనంగా ఎన్నికైన కమిటీని పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో అడహక్ కమిటీ కన్వీనర్ మంతెన సమ్మయ్య, కో కన్వీనర్లు పర్కాల సమ్మయ్య గౌడ్, రంజిత్, ముఖ్య సలహాదారు చెరుకు సుధాకర్ . సభ్యులు పాలకుర్తి మధు, మహమ్మద్ వలి, బెజ్జంకి సాంబమూర్తి ,మారేపల్లి చంద్రమౌళి ,మాదాసు ఉమేష్ ,పుల్ల సజన్ తదితరులు పాల్గొన్నారు..

యోధ హాస్పిటల్ ఉచిత ఆరోగ్య శిబిరం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



మహదేవపూర్ మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో శ్రీ యోధ హాస్పిటల్ భూపాలపల్లి వారు ఉచిత ఆరోగ్య శిబిరం శుక్రవారం నిర్వహించారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారు. రక్తపరీక్షలు చేసి మందులు ఉచితంగా అందజేశారు. ఎంబీబీఎస్(జనరల్ మెడిసిన్) డాక్టర్ ఎ విద్యాసాగర్, ఎంఎస్‌ఆర్థో డాక్టర్ ఇషాం అలీ ఖాన్, ఎంబిబిఎస్(డిసిహెచ్)డాక్టర్ టి పృథ్వీ సేవలందించారు. సేవ చేయాలనే ఆలోచనలతో వచ్చిన ప్రతి అవకాశాన్నీ సద్వినియోగం చేసు కుంటున్నామని, ఏది చేసినా ప్రజలకు మేలు జరిగితే చాలునని సర్పంచ్ శ్రీపతిబాపు అన్నారు. సేవ ద్వారా మాత్రమే గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల్లోకి వ్యాపారాన్ని మరింత బలంగా తీసుకెళ్లవచ్చని అన్నారు.

దివ్యాంగుల మండల అధ్యక్షులుగా చంద్రమౌళి

నవతెలంగాణ-రేగొండ

దివ్యాంగుల మండల అధ్యక్షులుగా మండలంలోని జగ్గయ్యపేట గ్రామానికి చెందిన మెరుగు చంద్రమౌళి నియమించినట్లు దివ్యాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు దైనంపల్లి మల్లికార్జున్ వర్కింగ్ ప్రెసిడెంట్ లాసాని నర్సింగరావు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ తనపై నమ్మకంతో నాకు ఈ పదవి ఇచ్చిన రాష్ట్ర నాయకులకు ఆయన కతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో వికలాంగుల హక్కుల సంక్షేమానికి నిరంతరం కషి చేస్తానని అన్నారు.

విద్యార్థుల్ని పట్టించుకోని ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేయాలి

పాఠశాల గేటు ఎదుట ఎస్ఎఫ్ఐ ధర్నా

నవతెలంగాణ-ములుగు

విద్యార్థుల్ని పట్టించుకోని మల్లంపల్లి సోషల్ వెల్ఫేర్ పాఠశాల ప్రిన్సిపాల్ అంకయ్యను సస్పెండ్ చేయాలని కోరుతూ పాఠశాల గేటు ముందు శుక్రవారం ఎస్ఎఫ్ఐ నాయకులు ధర్నా చేశారు. మల్లంపల్లి సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో కనీస మౌలిక సదుపాయాలు లేవని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గుగులోత్ రమేష్ నాయక్ , టిఎల్ రవి ఆధ్వర్యంలో శుక్రవారం మల్లంపల్లి పాఠశాలలో సర్వే చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలలో గడిచి దాదాపు మూడు నెలలు కావస్తున్నా విద్యార్థులకు సరైన మౌలిక సదుపాయాలు లేవన్నారు. తాగటానికి మంచి నీళ్ల కూడా లేవన్నారు. విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు రాలేదన్నారు. పిల్లలతో పని చేయించడం, మరుగుదొడ్ల పని చేయకపోవడంతో విద్యార్థులంతా అత్యవసరాలకు ఫారెస్ట్



పోతున్నారన్నారని అన్నారు. దీంతో విద్యార్థులకు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. కనీసం విద్యార్థులను ప్రిన్సిపల్ పట్టించుకోవడం లేదన్నారు. పాఠశాలలో సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నిర్లక్ష్యం వహిస్తున్న ప్రిన్సిపాల్‌ను వెంటనే సస్పెండ్ చేయకుంటే పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రాంప్రసాద్, శివ శంకర్, బైరేష్, రవితేజ, స్వామి తదితరులు పాల్గొన్నారు.

రెండో విడత గొర్రెల పంపిణీ చేసిన జెడ్పీటీసీ గొర్రె సాగర్

నవతెలంగాణ-చిట్యాల

మండలంలోని కైలాపూర్ గ్రామంలో యాదవుల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన గొర్రెల పంపిణీ కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. జెడ్పీటీసీ గొర్రె సాగర్ పాల్గొని యాదవులకు గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం పాటు పడుతుందని అన్నారు. ఇందులో భాగంగానే పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేసిన 12 యూనిట్ల గొర్రెలను కైలాపూర్ గ్రామానికి చెందిన మల్లికార్జున యాదవ సంఘానికి అందజేశారు. ఈ సందర్భంగా సంఘం యాదవ సోదరులు సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యురాలు మహతి, సర్పంచి చింతల శ్వేతసుమన్, యాదవ సంఘం సోదరులు పాల్గొన్నారు.



బీసీల రాజ్యాధికారం కోసం 50 ఏండ్లుగా రాజీలేని పోరాటం

జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య

నవతెలంగాణ-మల్హర్‌రావు

బీసీల రాజ్యాధికారం కోసం బీసీ సంక్షేమ సంఘం 50 సంవత్సరాలుగా రాజీలేని ఉద్యమాలు, పోరాటాలు చేస్తోందని, ఇందుకు బీసీ ఉప కులలాన్ని ఐక్యంగా మరో పోరాటానికి సిద్ధం కావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమా వేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో 56 శాతం బీసీలు ఉన్నారని వారికి విద్య,ఉద్యోగ పరంగా అన్యాయం జరుగుతుందన్నారు. మంథని నియోజకవ ర్గంలోని కాటారంలో త్వరలో భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భూపాలపల్లి, పేద్దపల్లి జిల్లాల్లో బీసీలు వెనుకబడి ఉన్నారని వారిలో చైతన్యం పెంచాలని స్థానిక నాయకులను ఆదేశించారు.



భూపాలపల్లి జిల్లా ఇన్‌చార్జిగా సమ్మయ్య

జాతీయ బీసీ సంక్షేమ సంఘం భూపాలపల్లి జిల్లా ఇంఛార్జిగా మండలంలోని ఎడ్లపల్లి గ్రామానికి చెందిన విజయగిరి సమ్మయ్యను నియమించారు. తనపై నమ్మకంతో నియామకం చేసిన జాతీయ అధ్యక్షుడు ఆర్.కష్ణయ్య, రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రం సత్య నారాయణకు సమ్మయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీసీల హక్కులపై, సమస్యలపై తన వంతుగా ఉద్యమాలు చేస్తానన్నారు.

మలిదశ ఉద్యమకారులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలి

ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షులు అజ్మీర సురేష్

నవతెలంగాణ-గోవిందరావుపేట

జార్ఖండ్ రాష్ట్రంలో మాదిరిగా మలిదశ ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం పెన్షన సౌకర్యం కల్పించాలని తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షులు అజ్మీర సురేష్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కమ్యూనిటీ హాలులో మలిదశ ఉద్యమకారుల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సురేష్ హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాటం చేసిన ఉద్యమకారులకు సంక్షేమ బోర్డు లేదా కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించి తెలంగాణ మలిదశ ఉద్యమకారులను ఆదుకోవాలని అన్నారు. మలిదశ ఉద్యమకారుల సంఘం సమస్యల పరిష్కారం కోరుతూ హైదరాబాద్‌లో ఇందిరా పార్క్ వద్ద ఆదివారం 27 న తలపెట్టిన ధర్నాకు ఉద్యమకారులు భారీగా తరలి



రావాలని అన్నారు. 2001 నుండి బీఆర్ఎస్‌లో ఉంటూ రాష్ట్ర ఏర్పాటు కోసం పోరాటం చేశామని అన్నారు. ఈ పోరాటంలో ఎన్నో కష్ట నష్టాల కోర్చి రెండు సార్లు ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా వ్యవరించామని అన్నారు. అయినా తగిన గుర్తింపు ప్రభుత్వం ఇవ్వలేదని తెలిపారు. అందుకే అందరూ కలిసి రాష్ట్రవ్యాప్తంగా ధర్నా కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు. ప్రభుత్వం స్పందించి ఉద్యమకారుల కోసం సంక్షేమ కార్యక్రమాలు వెంటనే చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉట్ల మోహన్,నిమ్మగడ్డ నరేందర్, అకినేపల్లి రమేష్, మెడిదుల వెంకన్న, దర్శనాల సంజీవ, బత్తుల రాణి, నామాల మురళి, జన్ను రాంబాబు గట్టయ్య, రేండ్ల శ్రీనివాస్, పెండెం హేమాద్రి, సారయ్య, సుధాకర్ ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యామ్నాయ రాజకీయ నాయకులు అవసరం

నవతెలంగాణ - ములుగు



ఆదివాసీ వీర వనితలు సమ్మక్క సారలమ్మ పోరాట వారసత్వం కొనసాగించ డం కోసం ములుగు నియోజకవర్గ ప్రజల కష్టాలు తీర్చడం కోసం ప్రత్యామ్నాయ రాజకీయ నాయకత్వం అవసరముందని గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పొదేం కృష్ణప్రసాద్ అభిప్రాయపడ్డారు. శుక్రవారం తుడుం దెబ్బ రాష్ట్ర సాంస్కృతిక కార్యదర్శి ఆగబోయిన రవి అధ్యక్షతన జరిగిన ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ములుగు నియోజకవర్గం ఎన్నో రకాల వనరులున్న ప్రాంతమని, కానీ అభివద్ధిలో వెనుకబాటుకు గురైందని అన్నారు. జిల్లాఉన్నతాధికార యంత్రాంగం, అన్ని జిల్లా కార్యాలయాలు, కమలాపురం ఫ్యాక్టరీ, గోదావరి నది, ఐటీడీఏ ఉన్నా అభివృద్ధి శూన్యమన్నారు. తనకు అవకాశం వస్తే నియోజికవర్గ ప్రజలకు సేవ చేసి అభివృద్ధి పథంలో నడిపి స్తానని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో ఏఎస్యు రాష్ట్ర అధ్యక్షులు దబ్బకట్ల సుమన్, టీఎస్ ఏటీఎం సిద్దబోయిన బిక్షం, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు, అలెం జంపయ్య, ఈక విజయ్ లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ వైఫల్యాలపై పోస్టల్ కార్డు ఉద్యమం

నవతెలంగాణ- కాటారం

కాటారం మండలం ధన్వాడ గ్రామంలో టీపీసీసీ ఆదేశాల మేరకు ఏఐసీసీ కార్యదర్శి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని 36 బూత్‌ల బీఎల్ఏ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి ప్రతి బూత్ లో ఓటర్ లిస్టు సవరణ గురించి దిశ నిర్దేశాలను నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ పూర్వ వైభవం తీసుకురావడం కోసం ప్రతి బీఎల్ఏ కృషి చేయాలని కోరారు. మండలంలో పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరు కషి చేయాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా మంథనిలో ఎగరేస్తామని, నాయకులు కార్యకర్తలు మరింత ఉత్సాహంగా ప్రజలకు మమేకం చేసుకుంటూ ముందుకు పోవాలని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యం ముద్రించిన పోస్ట్ కార్డులను గ్రామాలలో పంపిణీ చేయాలని, ముద్రించిన పోస్ట్ కార్డులను ప్రతి ఒక్క కార్యకర్త పోస్ట్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు రఘురాం నాయక్, అంగజాల అశోక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, ఎన్ఎస్‌యు ఐ శివ సాయి కష్ణ, కిరణ్, ముద్దం బాపు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



కాటారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు...

నవతెలంగాణ-మహాదేవపూర్

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలోని 5 మండలాల ప్రజల సౌకర్యం కోసం కాటారం కేంద్రంగా నూతన రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు పలు మార్లు ప్రభుత్వాన్ని కోరిన విషయం విధితమే. ఎట్టకేలకు స్పందించిన ప్రభుత్వం కాటారం రెవెన్యూ డివిజనల్ మంజూరు చేసింది. ఆర్డీవో ఆఫీస్ ఏర్పాటుకు కృషి చేసిన ఎమ్మెల్యే శ్రీధర్ బాబుకు ఐదు మండలాల కాంగ్రెస్ నాయకులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. అయితే కాటారంను రెవెన్యూ డివిజన్‌గా చేయాలనే తన చిరకాల డిమాండ్‌కు ఎట్టకేలకు ప్రభుత్వం అంగీకరించినందుకు సంతోషంగా ఉందని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబబు అన్నారు. కొత్త రెవెన్యూ డివిజన్ వల్ల మంథని నియోజకవర్గంలోని కాటారం, మహదేవ్‌పూర్, మల్హర్, మహాముత్తారం, పలిమెల మండలాల ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. కాటారం రెవెన్యూ డివిజన్ మంజూరు చేయించినందుకు 5 మండల కాంగ్రెస్ నాయకులుప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

అలాగే మంథని మాజీ ఎమ్మెల్యేపెద్దపెల్లి జెడ్పి చైర్మన్ పుట్ట మధు, జెడ్పీచైర్‌పర్సన్ జక్కుశ్రీహర్షని విజ్ఞప్తి మేరకు కాటారం రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారి చేసింది. కాటారంలో రెవెన్యూ డివిజన్ తీసుకొచ్చిన బడుగు బలహీన వర్గాల ముద్దుబిడ్డ మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత జడ్పీ చైర్మన్ ప్రస్తుత బిఆర్ఎస్ పార్టీ మంథని అభ్యర్థిపుట్ట మధుకు 5 మండలాల బీఆర్ఎస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు, రేపు ఓటర్ నమోదుపై ప్రత్యేక ప్రచారం : తహసీల్దార్

నవతెలంగాణ-మహాదేవపూర్

గ్రామాలలో ఓటర్ నమోదుపై ప్రత్యేక ప్రచారం నిర్వహించాలని తాసిల్దార్ లక్ష్మి రాజయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో బూత్ లెవెల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈనెల 26 27 తేదీలలో వచ్చేనెల 2 మూడవ తేదీలలో ప్రత్యేక ప్రచారం నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి బూత్ లెవల్ అధికారి వారి పోలింగ్ కేంద్రానికి ఉదయం 10 గంటలకు హాజరుకావాలని అన్నారు. ఇంటింటికి తిరిగి పరిశీలించి పిఎస్ ఇ, డిఎస్ఈ ఇతర లోపాల నివేదికను సూపర్వైజర్ గానీ, ఏఈ ఆర్ఓకు సమర్పించాలని అన్నారు. అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి యాప్ ద్వారా ఫారం ఆరు ద్వారా నమోదు చేయాలన్నారు. అంగవైకల్యం కలిగిన వ్యక్తులను గుర్తించి ఓటర్ జాబితాలో నమోదు చేయాలని అన్నారు. ఓటరు జాబితాలో ముఖ్యమైన ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ మొదలగు వారి పేర్లు ఉండేలా చూసుకోవాలని, లేనిపక్షంలో వారి పేర్లు నమోదు చేయాలని అన్నారు. ఓటర్ నమోదు అధికారి తన పరిధి 10 పోలింగ్ కేంద్రాలను సందర్శించి పరిశీలించాలని అన్నారు. తదుపరి జిల్లా ఎన్నికల అధికారికి సమర్పించాలని అన్నారు డిప్యూటీ తాసిల్దార్ కృష్ణ, బీఎల్ఓలు పాల్గొన్నారు.



ఎస్ఎఫ్ఐ కాటారం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-కాటారం

ఎస్ఎఫ్ఐ కాటారం మండల కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు బొడ్డు స్మరణ, జిల్లా సహాయ కార్యదర్శి కిషోర్ పాల్గొన్నారు. అధ్యక్షుడిగా గజ్జల కార్తీక్, కార్యదర్శిగా నైనాల సంధ్యారాణి, ఉపాధ్యక్షుడిగా కనుకుల తరుణ్, సహాయ కార్యదర్శిగా బొడ్డు సాగర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ మండలంలో విద్యారంగంలో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి ఎస్ఎఫ్ఐ పోరాడుతుందన్నారు. విద్యార్థులను చదువుతోపాటు అన్ని రంగాల్లోనూ ప్రోత్సహిస్తూ విద్యాభివద్ధికి కృషి చేస్తామని తెలిపారు. విద్యార్థులు విద్యాసంస్థలకు వెళ్లడానికి అవసరమైన బస్సులు, హాస్టల్లో ఎదుర్కొంటున్న సమస్యలపై ఎస్ఎఫ్ఐ పోరాడి పరిష్కారానికి కృషి చేస్తుందని అన్నారు. మండలంలో ఉన్న స్కూల్, కాలేజీల కమిటీలు పాల్గొన్నట్లు తెలిపారు.

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి వారోత్సవాలు

నవతెలంగాణ-గణపురం

సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వారోత్సవాలను మండల కేంద్రంలో శుక్రవారం ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గౌడ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని శివశంకర్ గౌడ్., మధాసు మొగిలి గౌడ , హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఫ్రోబెల్ స్కూల్ కరస్పాండెంట్. యాదగిరి గౌడ్ , చిర్ర యకయ్య , మామిండ్ల క్రిష్ణ గౌడ్, గౌడ సంఘం నాయకులు రవి, ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రచార కమిటీ సభ్యులు కండే, రవి, మండల ప్రచార కమిటీ సభ్యులు కుర్రి, స్వామి, గ్రామ కమిటీ అధ్యక్షులు ఇంజపెల్లి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీపీ మండల్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలకేంద్రంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్ పితామహుడు బీపీ మండల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీపీ మండల్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.ప్రజా సంఘాల నాయకుడు అక్కల బాపుయాదవ్ మాట్లాడారు దేశంలో అత్యధిక ప్రజల బీసీ లుగా ఉండి రిజర్వేషన్ లు లేక వెనుకబాటుకు గురవుతున్నారని గ్రహించి రిజర్వేషన్ ల కోసం బీపీ మండల్ అలుపెరుగని పోరాటం చేశారన్నారు. బీపీ మండల్ పోరాట స్ఫూర్తి మరువలేనిదని బీసీ లు ఆర్థికంగా ఎదగడానికి ఈయనే ముఖ్య కారకులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నగేష్,నర్సింగమ్, పోచయ్య పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా చింతల భిక్షపతి

నవతెలంగాణ-ములుగు

బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా చింత నిప్పుల బిక్షపతిని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికష్ణ గౌడ్ లు శుక్రవారం నియమించారు. ఈ సందర్భంగా బిక్షపతి మాట్లాడుతూ రాష్ట్ర జనాభాలో 60 శాతం వాటా ఉన్న బీసీల సామాజిక అభివద్ధి కోసం రాజ్యాధికార కోసం పనిచేస్తానని అన్నారు. తన నియమకానికి తోడ్పడిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ కి, రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికష్ణ గౌడ్ కి, రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య, బచ్చు ఆనందం, ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

తెలంగాణ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం

వైస్ చైర్మన్‌గా దీటి మల్లయ్య

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

తెలంగాణ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం వైస్ చైర్మన్‌గా దీటి మల్లయ్యను ఫిషరీస్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో ఎన్నుకున్నారు. ముఖ్య అతిథులుగా మత్స్యశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ముషీరాబాద్ ఎమ్మెల్యే గంగాపుత్ర ముఠా గోపాల్ హాజరయ్యారు. రాష్ట్ర నలుమూలలో ఉన్న గంగపుత్రులందరూ హాజరయ్యారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలోని గంగపుత్రలు నాగుల ధర్మయ్య, మచ్చ వెంకటస్వామి, ముద్రగడ వెంకన్న, శివరాం, సంతోష్, శ్రీధర్ నవీన్, రాజేష్, మహేష్ బాబు, మల్లయ్యకు సన్మానం చేశారు.

లక్ష మెజార్టీతో గెలుపు ఖాయం



నవతెలంగాణ-వర్ధన్నపేట

భారీ మెజారిటీతో రెండుసార్లు విజయం సాధించిన ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పనితీరును గమనించిన టిఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు,ముఖ్యమంత్రి ఆరూరి రమేష్‌కు టికెట్ కేటాయించినందుకు కేసీఆర్‌కు వర్ధన్నపేట పట్టణ నాయకులు కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం హనుమకొండ ప్రశాంత్ నగర్‌లోని ఎమ్మెల్యే ఆరూరి రమేష్‌ను ఆయన స్వగృహంలో పట్టణ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొండేటి శ్రీనివాస్, కంజర్ల రవికుమార్, తుమ్మల సోమనాథం, జన్ను నవీన్, కన్నం కుమార్‌లు కలిసి శాలువా పూల బొకేలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడవసారి లక్ష మెజారిటీ సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

కలెక్టర్‌ను కలిసిన టీఎన్జీవోస్ ప్రతినిధులు



నవతెలంగాణ-సుబేదారి

హనుమకొండ జిల్లా టీ ఎన్ జీ ఓస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ అధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ,మునిసిపల్ కమిషనర్ రిజ్వాన్ బాషా లను కలెక్టర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి భద్రకాళి అమ్మవారి జ్ఞాపికను అందజేయడం జరిగిందని ఆకుల రాజేందర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ కలెక్టర్ మార్గదర్శకత్వంలో జిల్లా అభివద్ధి కొరకు కషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరీ సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణు గోపాల్, కోశాధికారి పనికెల రాజేష్,కేంద్ర సంఘం నాయకులు భూక్యా రాము నాయక్,లక్ష్మి ప్రసాద్, జిల్లా నాయకులు రాజేష్ ఖన్నా, రామ్ ప్రసాద్, రాజీవ్, యమునా, రజిత, అనూప్,అశోక్,శివ,రాజు,పైడి రాజు తదితరులు పాల్గొన్నారు.

కష్టాల్లో రైతు కన్నీరు తుడిచింది కేసీఆరే : పెద్ది



నవతెలంగాణ-నర్సంపేట

వడగండ్ల వానలతో నష్టపోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న రైతును ఓదార్చింది సీఎం కేసీఆర్ మాత్రమేనని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మార్కెట్ యార్డులో ఆధునిక యంత్రీకరణ పరికరాల ప్రదర్శన నిర్వహించారు. వడగండ్లతో దెబ్బతిన్న రైతులకు పంట నష్టపోయిన పరిహారం చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు సంక్షోభంలో ఉన్న వ్యవసాయ రంగాన్ని సీఎం కేసీఆర్ అద్భుతంగా తీర్చిద్దాడన్నారు. సాగు నీటిరంగ ప్రాజెక్టులను త్వరితగతిన నిర్మించడం వల్ల ప్రతీ పల్లె సస్యశ్యామలంగా మారిందన్నారు. ఒకనాడు రైతుఆత్మహత్యలకు నిలయంగా మారిన రాష్ట్రంలో నేడు రైతు గుండెమీద చేయి వేసుకొని అధిక దిగుబడులను సాధించే స్థాయికి చేరుకున్నాడన్నారు. రైతే కేంద్ర బిందువుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఎంతో దోహదపడుతున్నాయన్నారు. ఈ యేడాది చరిత్రలో ఎన్నడు లేని విధంగా పడిన వడగండ్లవానలకు అపారంగా పంటలు దెబ్బతిని నష్టపోయిన రైతును ఓదార్చేందుకు సీఎం కేసీఆర్ వంద డిగ్రీల జ్వరంతో బాధ పడుతూ కూడా స్వయంగా సందర్శించి ఓదార్చి భరోసానిచ్చాడన్నారు.

అడవీరంగాపురం గ్రామంలో ఓ రైతుకు చెందిన పీవీసీ పైపుకు వంద రంధ్రాలు పడి దెబ్బతిన్నది చూసి కేసీఆర్ క్షణంగా పరిశీలించి రైతు గుండె కూడా ఇలాగా పగిలిఉంటుందని చలించిపోయి రైతుకు ఎకరాకు రూ.10వేల నష్టపరిహారం ప్రకటించి ధైర్యం చెప్పింది మహోన్నత నేత కేసీఆర్ మాత్రమేనన్నారు. ఒక్క నియోజకవర్గంలోనే 38,500వేల మందికి పైగా రూ.37 కోట్ల నష్ట పరిహారం అందిస్తున్నామన్నారు. తానో ఓ రైతు బిడ్డగా ఆ కష్టం ఏంటో చవిసూచిన వాడిని రైతును ఎన్ని విధాలుగా ఆదుకోవాలో ఆలోచించి నాడే కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి ఆధునిక యంత్రీకరణ పరికరాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేయగానే స్పందించి పైలెట్ ప్రాజెక్టుకు అనుమతి ఇచ్చాడని తెలిపారు.

రైతుకు చేయూతనిచ్చి ఆదుకోవాలనే చిత్తశుద్ధితో రేయింబవళ్ల రూపొందిస్తే

మొద్దు నిద్రలో ప్రధాన ప్రతిపక్ష నేతలు..
ఆధునిక యంత్ర పరికరాల ప్రదర్శన..
రైతులకు నష్టపరిహారం చెక్కుల పంపిణీ



నే నేడు ప్రభుత్వం రూ.75 కోట్ల విలువజేసే యాంత్రీకరణ పరికరాల పైలెట్ ప్రాజెక్టు మంజూరై నేడు రైతుదరికి చేరుకొందన్నారు. 50శాతం సబ్సిడీ రూ.32 కోట్ల సబ్సిడీని ప్రభుత్వం విడుదల చేయగా 51 వేల మంది రైతులకు లబ్ధి చేకూరేందుకు ప్రాజెక్టును రూపకల్పన చేశామన్నారు. ఇందుకు జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారుల సహకారం అభినందనీయమన్నారు. పంటల పెట్టుబడుల భారం పెరుగుతున్న క్రమంలో యాంత్రీకరణ అవశ్యకత ఏర్పడిందని తెలిపారు. ఆధునిక యాంత్ర పరికరాలతో రైతులే స్వయాన విత్తనం విత్తే దశ నుంచి పంట కోతకు వచ్చేవరకు ఎంతో ఉపయోకరంగా మారి పెట్టుబడుల భారం తగ్గుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కష్టాల్లో ఉన్న రైతును ప్రతిపక్షానికి చెందిన ఇద్దరు మాజీ ఎమ్మెల్యేలకు ఓదార్చే తీరిక లేకపోవడం సిగ్గుచేటన్నారు. ఇటీవల మొద్దు నిద్రనుంచి లేచి ఓట్లకోసం రైతు పట్ల మొసలీ కన్నీరు పెడుతున్నారని విమర్శించారు. వారు రైతుకు చేసింది ఏమిలేదని ఎద్దేవాచేశారు. వారి పట్ల నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఆధునిక యంత్ర పరికరాలకు కంపెనీ ధరలకే సరఫరా చేయాలని షరతులు విధించగా దేశంలోని వివిధ 161 కంపెనీలు టెండర్‌లో పోటీ పడి బిడ్‌లను వేశారని తెలిపారు. మార్కెట్‌లో ఉన్న ఎంఆర్‌పీ ధరకు తక్కువగా నేరు సరఫరా చేయడం వల్ల రైతులకు ఒక్కో యూనిట్‌కు రూ.10 నుంచి 50 వేలకు పైగా లబ్ధి చేకూరుతుందన్నారు.18500మందికి పీవీసీ పైప్‌ల యూనిట్‌లను అందిస్తామన్నారు. అత్యధిక మందికి లబ్ధి చేరేలా తొలత రూ.50 వేల సబ్సిడీ వర్తింపజేసేలా యూనిట్‌లను కేటాయిస్తున్నట్లు చెప్పారు. పోడురైతులకు కూడా కరెంట్ మోటర్‌లను అందజేస్తామన్నారు. రూ.50లక్షల నుంచి రూ.1కోటి వరకు విలువజేసే మి



గతా యూనిట్‌లపై నాబార్డు సహాయంతో ఎఫ్‌పీవో, మహిళా సంఘాలు, పీఏసీఎస్‌లకు రుణాలు ఇప్పించిప అధిక మొత్తాదు ధరలు పలికనున్న యంత్రాలను కేటాస్తామన్నారు.రాష్ట్రంలో ఎక్కడ లేనివిధంగా ఒక్క నర్సంపేట నియోజకర్గ రైతుకు ఆధునిక యంత్రాలు దక్కడానికి ఎంతో చిత్తశుద్ధి ఉంటేనే సాధ్యపడుతుందని అర్థం చేసుకోవాలన్నారు.

సెప్టెంబర్ 10 తేదిలోపు గ్రౌండింగ్ చేసి రైతులకు అందించడానికి వ్యవసాయాధికారులు సిద్ధపడాలని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. యంత్రాల కేటాయింపుల్లోరైతు సమన్వయ సమితి, సొసైటీ ప్రతినిధులు రైతులకు అవగాహన కల్పించడంలో ముఖ్య పాత్ర పోషించాలన్నారు.

పైలెట్ ప్రాజెక్టులతో ప్రతిపక్షాల ఖేల్‌ఖతం..దుకాణం బంద్..

ఎంపీ మాలోతు కవిత మాట్లాడుతూ సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి రైతు పక్షపాతి అన్నారు. నర్సంపేట ప్రజలు ఎంతో అదృష్టవంతులని ఎమ్మెల్యే తీసుకొస్తున్న పైలెట్ ప్రాజెక్టుల సంక్షేమ పథకాల అమలుతో ప్రతిపక్షాల ఖేల్‌ఖతం..దుకాణం బంద్ అని అన్నారు. రాష్ట్రంలో హన్మంతుడి గుడి లేని ఊరు లేదని, కేసీఆర్ పథకాలు అందని ఇల్లు లేదన్నారు.

వరంగల్ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల పట్ల రైతులకు అవగాహ కల్పించి వారికి అవసరమయ్యే పరికరాలు ఎంపిక చేసుకొనేలా ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నామన్నారు. జిల్లాలో రూ.67 కోట్ల పంట నష్టపరిహారాన్ని ప్రభుత్వం విడుదలచేయగా ఒక్క నర్సంపేట రైతులకే రూ.37 కోట్ల పరిహారం అందించనున్నట్లు తెలిపారు. యాంత్రీకరణ పరికరాలకై రైతు వేదికల వద్ద వ్యవసాయాధికారులను సంప్రదించించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఉషాదయాల్, ఓడీసీఎంఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఏడీఏ టీ.శ్రీనివాసరావు, ఎంపీపీ, జెడ్పీటీసీలు, సొసైటీ చైర్మన్‌లు, రైతు సమన్వయ సమితి కో-ఆర్డినేటర్‌లు, డైరెక్టర్‌లు పాల్గొన్నారు.

డిజిటల్ యుగంలోనూ గ్రంథాలయాలు అవసరం
కేయూ వీసీ ఆచార్య తాటికొండ రమేష్

నవతెలంగాణ-కేయూ క్యాంపస్



డిజిటల్ యుగంలో కూడా గ్రంథాలయాలు అవసరమని కాకతీయ విశ్వ విద్యాలయ వైస్ ఛాన్స్‌లర్ ఆచార్య తాటికొండ రమేష్ అన్నారు. శుక్రవారం విశ్వ విద్యాలయ లైబ్రరీసైన్సు విభాగాదిపతి డాక్టర్ బి.రాధికా రాణి అధ్యక్షతన విశ్వవిద్యాలయ లైబ్రరీసైన్స్ విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో ముఖ్య అతిథిగా విచేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు, గొప్ప గొప్ప నాయకులు తమ విద్యార్థి దశలో సమయాన్నంత గ్రంథాలయాల్లో గడిపారన్నారు. మంచి స్నేహితుడు ఎవరు అంటే, పుస్తకమేనన్నారు. సోషల్ మీడియాలో విహరించటం కంటే, గ్రంథాలయాల్లో సమయం గడపాలన్నారు. ఎన్ని కొత్తకొత్త సాంకేతిక సాధనాలు వచ్చినా లైబ్రరీకి ఒక ప్రత్యామ్నాయం కాలేవన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఐఎస్సిలో గోల్డ్ మెడల్ సాధించిన విద్యార్థిని టీ.మౌనికకు 'శ్రీ వెంపాటి లక్ష్మీనారాయణ చారిటబుల్ ట్రస్ట్' తరపున డాక్టర్ కోలాహలం రామకిషోర్ రూ.10వేలు అవార్డును వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ టి.రమేష్ చేతుల మీదుగా విద్యార్థినికి అందించారు. అదే విధంగా ఇటీవల మద్రాస్ లైబ్రరీ అసోసియేషన్ వారు ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డును విభాగాధిపతి డాక్టర్ బి.రాధికారాణి అందజేయగా వీసీ ఆమెను అభినందించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కృష్ణమాచారి, డాక్టర్ అంజయ్య, డాక్టర్ పి.జయరాంరెడ్డి, లైబ్రరీ సైన్సు క్లర్క్ వివేక్ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రత్యేక వయో వృద్దులకు ప్రజావాణి రద్దు

నవతెలంగాణ-వరంగల్

ప్రత్యేక వయో వృద్దులకు ప్రజావాణి రద్దు రద్దు ఐనదని మహిళా శిశు దివ్యాంగుల వయోవృద్దుల జిల్లా సంక్షేమ అధికారి శారద తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతినెల శనివారం దివ్యాంగులకు, వయోవృద్దుల కొరకు నిర్వహించబడే ప్రత్యేకప్రజావాణి జిల్లా అధికార కార్యక్రమాల వల్ల రద్దు చేయబడిందని ఈ విషయాన్ని దరఖాస్తుదారులు గమనించి ఎవరూ వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయంకు రావద్దని మహిళా శిశు దివ్యంగుల వయో వృద్దుల జిల్లా సంక్షేమ అధికారి శారద ఒక ప్రక టనలో తెలిపారు.

నేటి జాతీయ దళిత సదస్సును జయప్రదం చేయండి
కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మందసంపత్

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



నేటి నుండి ప్రారంభమయ్యే దళిత ఎజెండా పై శని, ఆదివారాలలో జరిగే రెండు రోజుల జాతీయ సదస్సును జయప్రదం చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కార్యాలయంలో జరిగిన కెవిపిఎస్ ఆఫీస్ బేరర్స్ సమావేశంలో మంద సంపత్ మాట్లాడుతూ 76 ఏళ్ల స్వాతంత్ర్య భారత దేశంలో దళితులు నేటికీ అంటరాని వారిగా పూరి గుడిసెల్లో నివసిస్తూ తీవ్రమైన వివక్షకు గురవుతున్నారని, నేటికీ అనేకమంది దళితులకు సెంటు భూమి లేకుండా ఉన్నారు అన్నారు. దళిత వాళ్ళ అభివృద్ధికి ఏ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయడం లేదు అని రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయకపోవడం వలన ఉన్న రిజర్వేషన్లు దళితులకు దక్కక మరింత వెనుకబడి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఏర్పడిన నాటునుండి దళితులపై దాడులు అత్యాచారాలు నగ్న ఊరేగింపులు పెరిగాయన్నారు. విద్య, ఉపాధి రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయడంలేదని కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందన్నారు ప్రైవేటీకరణను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేయడం వలన రిజర్వేషన్లు అందకుండా దళితులకు అన్యాయం చేస్తుందన్నారు. దళితులకు ఉపాధి కల్పనకై ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు కల్పించాలని రాజ్యాంగ రక్షణకై రాజ్యాంగంలోని హక్కులను సాధించుకొనుటకు ఈ జాతీయ సదస్సు వేదికగా చర్చించనున్నట్లు తెలిపారు.

యూజీసీ మాజీ చైర్మన్ థరూర్ మాజీ ఐఏఎస్ అధికారి రాజశేఖర్ల నాయకత్వంలో హైదరాబాద్‌లోని టూరిస్ట్‌ప్లాజాలో జరిగే ఈ సదస్సును ప్రజలు, కళాకారులు, మేధావులు, ఉద్యోగ, కార్మికవర్గం తమవంతుమద్దతు ఇవ్వాల్సిందిగా కేవీపీఎస్ హనుమకొండ జిల్లా కమిటీ విజ్ఞప్తి చేస్తుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య, ఉపాధ్యక్షులు దూడపాక రాజేందర్, సహకార్యదర్శులు కనకం కావ్య శ్రీ, గడ్డం అశోక్, బొట్ల కుమార్, మామిడి రమేష్, హర్షం రామ్ కి, బొట్ల సారంగం పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి
టీఎస్‌యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు

నవతెలంగాణ-శాయంపేట



ఉపాధ్యాయుల దీర్ఘకాలంలో పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని టిఎస్ యుటిఎఫ్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండెం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని కేజీబీవీ, మహాత్మజ్యోతిరావుపూలే పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. చాలాకాలం నుంచి అనేకడిమాండ్లు పెండింగ్లో ఉంటున్నాయని, ఉపాధ్యాయులకు గత 8 ఏళ్లుగా పదోన్నతులు లేవని, ఐదేళ్లుగా బదిలీలు లేవని, వెంటనే హైకోర్టులోస్టేను వేకేట్ చేయించి బదిలీలు, పదోన్నతులు నిర్వహించాలని డిమాండ్ చేశారు.

కేజీబీవీ ఉపాధ్యాయులకు మినిమం టైంస్కేల్ ఇవ్వాలని, పిఆర్సి కమిటీని వేసి మధ్యంతర భృతి ఇవ్వాలని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. గురుకులాల్లో కేర్ టేకర్‌ను నియమించాలని, నైట్‌డ్యూటీ లోనుంచి మహిళా ఉపాధ్యాయులను మినహాయించాలని, గురుకుల ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి డి.కిరణ్ కుమార్, జిల్లా కార్యదర్శి పి.చంద్రయ్య,జిల్లాకార్యదర్శి చైతన్య,శాయంపేట మండల బాధ్యులు జి.భాస్కర రావు, శ్రీనివాస్ తదితరలుఉ పాల్గొన్నారు.

వంతెన నిర్మాణ సర్వేలు చేపట్టిన అధికారులు

నవతెలంగాణ-చెన్నారావుపేట



మండల పరిధిలోని తిమ్మరాయనిపహాడ్, రంగాపురం గ్రామాల మధ్య ప్రవహిస్తున్న మున్నేరువాగుపై చెక్ డ్యామ్, బ్రిడ్జి నిర్మాణ పనుల కోసం అధికారులు ఏఈ మణితేజ, కేబీఆర్ కన్సల్టెన్సీ ఆధ్వర్యంలో టీఎస్ సర్వేను పనులను చేపట్టారు.ఈ సర్వే పనులను కొండవీటి ప్రదీప్ కుమార్, మాస్‌కిషోర్, రైతులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రదీప్ మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సహకారంతో మున్నేరు వాగు చెక్ డాం, బ్రిడ్జి నిర్మాణ పనుల కోసం ప్రభుత్వం రూ.7 కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు. గత 30 సంవత్సరాలుగా మున్నేరు వాగు బ్రిడ్జి లేక ఎంతో మంది రైతులు ప్రాణాలు కోల్పోయారని, ఇప్పటికీ రైతుల తమ ప్రాణాలు ప్రాణంగా పెట్టి వాగు దాటి వెళ్లి వ్యవసాయ పనులు చేస్తున్నారన్నారు. వాగు దాటి వ్యవసాయ పనులు చేయాలంటేనే రైతులు భయపడుతున్నారని అన్నారు. ఈ బ్రిడ్జి నిర్మాణం పనులను త్వరగా ప్రారంభించాలని అధికారులను కోరారు.

సర్వేలో పాల్గొన్న ఎంపీపీ ప్రకాష్‌రావు

ఖానాపురం : మండలం నుండి చెన్నారావుపేట మండలంను కలిపే బ్రిడ్జి నిర్మాణ పనుల కోసం అధికారులు చేపట్టిన అంచనా వ్యయం సర్వేను శుక్రవారం ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు సందర్శించారు.

ఉపాధ్యాయుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం



నవతెలంగాణ-ఆత్మకూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలన్న లక్ష్యాన్ని ఉపాధ్యాయుల నిర్లక్ష్యం మూలంగా నీరు గారి పోతుంది. ఆత్మకూరు మండలం కటాక్షపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 5 తరగతులు..ఇద్దరూ విద్యార్థులు..ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారు.వీరికి భోజనం వడ్డించేందుకు మహిళా సంఘం సభ్యులు ఇంటి వద్దనే భోజనం తయారు చేసి తీసుకొని వస్తున్నారు.ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడం ఉపాధ్యాయుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా పాఠశాలలో ఇద్దరే విద్యార్థులు ఉండడం పై గ్రామస్తులు అధికారుల తీరుపై మండిపడుతున్నారు. గ్రామం నుండి ఎందరో

ఐదు తరగతులు.. ఇద్దరే విద్యార్థులు
ఆ పాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులు
పాఠాలు చెప్పరు.... జీతాలు వదలరు

నిరుపేదల పిల్లలను కూలీనాలి చేసుకొని ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సరిగా విద్యాబోధన చేయడం లేదని దీనితో తమ పిల్లలకు సరిగా చదువు రాకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఎంత కష్టమైనా భరిస్తాం కానీ తమలాగే తమ పిల్లలు ఉండవద్దని ఉన్నత చదువులు చదవాలనే ఆకాంక్షతో ప్రవేట్ పాఠశాలలకు పంపిస్తున్నామని నిరుపేద కూలీలు చెప్తున్నారు. ప్రభుత్వ పాఠశాలలకు మూడు సంవత్సరాలు పంపించిన కూడా సరిగా పాఠాలు బోధించకపోవడంతో వారికి సరిగాఅక్షరాలే రాకపోవడం చూసిన తల్లిదండ్రులు వెంటనే ప్రభుత్వ పాఠశాలలో నుంచి అప్పుచేసి ప్రైవేట్ పాఠశాలలో చేర్పిస్తున్నారు. కటాక్షపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 5 తరగతులు ఉన్నా కూడా ఇద్దరే ఉపాధ్యాయులు ఉండడంతో 5 తరగతులు చదువుతున్న విద్యార్థులకు బోధనచేయకపోవడంతో రోజురోజుకు విద్యార్థుల చదువును గమనిస్తున్న తల్లిదండ్రులు వారికి ఏమి రావడం లేదని ప్రభుత్వ పాఠశాలలకు బందచేసి ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తున్నారు.

దీనితో ప్రభుత్వ పాఠశాలపై గ్రామస్తులకు నమ్మకం కోల్పోవడంతో పాఠశాలకు వచ్చే విద్యార్థులను బంద్‌చేసి ఇతర ప్రైవేటు పాఠశాలలకు పంపించడంతో ఇద్దరే విద్యార్థులు మిగిలారు. ఆఇద్దరికీ విద్యాబోధన చేసేందుకు ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారు. వీరికి వంట చేసేందుకు మహిళా సంఘం సభ్యురాలు తమ ఇంటి వద్ద భోజనం తయారు చేసుకుని నిత్యం పాఠశాలకు తీసుకొని వచ్చి వడ్డిస్తున్నారు.

పాఠాలు చెప్పరు.. జీతాలు వదలరు

సంవత్సర కాలంలో అన్ని సెలవులు పోను 170 నుండి 200 పని దినాలు పనిచేసేందుకు కూడా ఉపాధ్యాయులు ఆసక్తి చూపడం లేదు అందుకు నిదర్శనమే పిల్లలతో కలకలలాడవలసిన ప్రభుత్వ పాఠశాలలు నేడు విద్యార్థులు లేక వెలవెల పోతున్నాయి.దీనికి తోడు ఉన్నత అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఉపాధ్యాయుల ఇష్టారాజ్యంగా మారుతుంది. ప్రభుత్వ పాఠశాలలో సరియైన విద్యా బోధనచేసి ఉంటే మేమెందుకు ప్రైవేటు పాఠశాలలకు పంపిస్తామని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు. తమ పిల్లలకు విద్యను అందించడం కోసమే కూలీనాలి చేసి ప్రైవేట్ పాఠశాలకు పంపిస్తున్నామన్నారు.

ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించి విద్యా బోధనతో పాటు కనీస వసతులు కల్పించి ప్రభుత్వ పాఠశాలలపై భరోసా కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామస్తులు కోరుతున్నారు.

వసతులు లేకనే విద్యార్థులు ఉండలేదు : రజిత, హెచ్ఎం

ఈ సంవత్సరం బడిబాట కార్యక్రమంలో కూడా 22 మంది విద్యార్థులు జాయినింగ్ అయ్యారు.కానీ స్కూల్లో వసతులు బాలేక వాపోసు వెళ్లిపోయి ముగ్గురు విద్యార్థులు మాత్రమే మిగిలారు.పాఠశాలలో పోయిన సంవత్సరం మొదలైన మరమ్మత్తులు ఇంకా పూర్తి కాలేదు.పూర్తయ్యాక వచ్చే సంవత్సరం మోటివేషన్ చేసి విద్యార్థుల సంఖ్య పెరిగేలా చూస్తాం.

బీసీ, ఎస్సీలను మోసం చేస్తున్న కేసీఆర్

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ



నవతెలంగాణ-హనుమకొండ

రాష్ట్రంలో ఎక్కువ శాతం ఉన్న ఎస్సీ, బీసీలను ముఖ్యమంత్రి కేసీఆర్ మోసం చేస్తున్నారని వారికి మంత్రిపదవిలో కానీ రాబోయే ఎన్నికల్లో ప్రకటించిన ఎమ్మెల్యేల స్థానాల్లోగాని సరైన ప్రాతినిధ్యం ఇవ్వడం లేదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణమాదిగ ఆరోపించారు. శుక్రవారం హనుమకొండ హరిత హోటల్‌లో విలేకరుల సమావేశంలో మందకష్ణ మాట్లాడారు. కెసిఆర్ క్యాబినెట్లో బర్తరఫ్ చేసిన బీసీమంత్రి ఈటల రాజేందర్ స్థానంలో బీసీ ఎమ్మెల్యేకు అవకాశం ఇవ్వకుండా పట్నం మహేందర్‌రెడ్డికి అవకాశం ఇవ్వడం బీసీలను ముమ్మాటికి మోసం చేయడమే అని అభివర్ణించారు. పట్నం మహేందర్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వడం మాకు వ్యతిరేకంకాదని బిసిమంత్రి స్థానంలో రెడ్డి కులానికి మంత్రి పదవి ఇవ్వడం మాకు వ్యతిరేకమన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో రెడ్డి మంత్రుల సంఖ్య ఆరు నుంచి ఏడుకు పెరిగిందని బీసీల సంఖ్య ఒకటి తగ్గింది అని అన్నారు. 50 శాతం పైగా ఉన్న బీసీలకు ముగ్గురు మంత్రులు ఉండగా ఒక శాతం ఉన్న వెలమలకు నలుగురు మంత్రులు ఉన్నారని అన్నారు.

రాబోయే ఎన్నికల్లో బీసీలకు 23 మందికి మాత్రమే ఎమ్మెల్యేలను ప్రకటిస్తే 40 మంది రెడ్డిలకు 11 మంది వెలమలకు ఐదు కమ్మలకు ఒక్కస్థానం వైశ్య,బ్రాహ్మణులకు కేటాయిస్తే బీసీ వర్గాల్లోనీ ముదిరాజ్ లకు ఒక్కస్థానం కూడా కేటాయించకపోవడం బీసీలను కూడా అణగతొక్కడమే అన్నారు.

రాజకీయ కక్కుర్తి తో కడియం శ్రీహరి

స్టేషన్‌ఘన్‌పూర్‌లో మాదిగ సామాజిక వర్గానికి చెందిన తాటికొండ రాజయ్యను కాదని మాదిగ ఉపకులానికి చెందిన కడియం శ్రీహరికి టికెట్ ఇవ్వడం కూడా కడియం శ్రీహరికి రాజకీయ కక్కుర్తి ఉందని భావన వ్యక్తమవుతోందని అన్నారు. గతంలో కూడా రాజయ్య నుండి ఉపముఖ్యమంత్రి పదవి లాక్కున్నారని ఇప్పుడు ఎమ్మెల్సీ పదవిలో ఉన్న కడియం శ్రీహరికి మళ్లీ టికెట్ ఎందుకు ఇచ్చారని కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ తరఫున కడియం శ్రీహరికి ఎట్టి పరిస్థితిలో మద్దతు ఇవ్వమని స్పష్టం చేశారు.

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కమ్మ సా మాజిక వర్గం ఆధిపత్యం చెలాయించగా ఇప్పుడు తెలంగాణలో వెలమ కు లం రాజ్యం మేలుతోందని బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీ వర్గాలు తలుచుకుంటే ప్రభుత్వానికి గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. సెప్టెంబర్లో మాదిగ విశ్వరూపం పెద్దఎత్తున మహాసభ జరుగుతున్నామని అందులో ఏపార్టీకి మద్దతు ఇవ్వాలో నిర్ణయిస్తాయమని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మంద కుమార్ మాదిగ, తీగల ప్రదీప్ గౌడ్, వేల్పుల సూరయ్య, గద్దల సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో పేర్లను నమోదు చేయాలి : కలెక్టర్

నవతెలంగాణ-వరంగల్

జిల్లాలోని 18 ఏళ్ల నిండిన వారందరూ, అక్టోబర్ 1 2023 నాటికి 18 ఏళ్ళు నిండబోయే పౌరులు తమ పేర్లను ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య పేర్కొన్నారు. ఓటరు నమోదు కార్య క్రమంలో భాగంగా ఆగస్టు 26, ఆగస్టు 27, సెప్టెంబర్ 2, సెప్టెంబర్ 3 తేదీల్లో ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని, బూత్ స్థాయి అధికారులు పోలింగ్ కేంద్రాల వద్ద ఓటరు జాబితాతో అందుబా టులో ఉంటారని, ప్రజలు ప్రత్యేక శిబిరాల ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఓటరు జాబితాలో పేరు, చిరునామా తదితర సవ రణల గురించి, శాసనసభ నియోజ కవర్గం లోని ఒక పోలింగ్ కేంద్రం నుండి మరొక పోలింగ్ కేంద్రం నకు, ఇతర శాసనసభ నియోజ కవర్గమునకు మార్పిడి గురించి క్లెయిమ్స్ ను, అభ్యంతరంల దరఖాస్తులు కూడా స్వీకరిస్తారని కలెక్టర్ తెలిపారు.

గోవిందరాజుల దేవాలయా భూమిపై సర్వే మళ్లీ వాయిదా

నవతెలంగాణ-మట్టెవాడ

చరిత్ర ప్రసిద్ధిగాంచి వరంగల్ నడి బొడ్డున ఉన్న శ్రీ గోవిందరాజుల స్వామి గుట్ట దేవాలయానికి సంబంధించిన భూమిపై కొనసాగుతున్న వివాదంలో భూ సర్వేలు ప్రాథమిక విచారణతో సరిపోతూ మాటిమాటికి వాయిదాలు పడుతూ హరిమంటున్నాయి. వరంగల్ బస్టాండ్ సమీపంలో నున్న గోవిందరాజుల గుట్ట చుట్టుగల ప్రదేశం 15/1, 15 / 2 సర్వేల మధ్య ప్రైవేటు వ్యక్తులకు దేవస్థానానికి సంబంధించిన భూవివాదం కోర్టులో నడుస్తున్నది దీనిపై సర్వే కోసం హై కోర్ట్ అడ్వకేట్ కమిషనర్ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ డిపార్ట్మెంట్ , దేవాదాయ శాఖ అధికారులు శుక్రవారం సర్వే నిమిత్తం గోవిందరాజుల గుట్టకుచేరుకొని ప్రాథమిక విచారణ చేసి సర్వేను మళ్లీవాయిదా వేశారు. ఈ సర్వేలో దేవాదాయ ధర్మాదాయశాఖ డిసి శ్రీకాంత్‌రావు, ఏసి రామాల సునీత , ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ వై రత్నాకర్ రెడ్డి,ఏ డి దేవరాజ్.అర్ డి ఒ భుజంగరావు, సర్వేయర్ ఎంఆర్ఓ సందీప్, సర్వేయర్ అనిల్‌లతోపాటు స్థానిక 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ చింతాకుల సునీల్ లతోపాటు పాలకమండలి చైర్మన్ సోమరాజు సత్యనారాయణ, సభ్యులు అడ్వకేట్ చకిలం ఉపేందర్, ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాస స్వామి, బాష్పాక సదానందం, ఆదినారాయణ, శ్రీనివాస్, శరత్, పోలిపాక రమేష్, పరిషవంశి, సాగర్‌లు పాల్గొన్నారు.

నేడు ఎస్ఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా : ప్రిన్సిపల్ కెంగర్ల రాజు



నవతెలంగాణ-జనగామ

నేడు (శనివారం) జిల్లా కేంద్రంలోని శ్రీ రాజ రాజేశ్వరి (ఎస్ఆర్ఆర్) డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మ్యాజిక్ బస్ ఫౌండేషన్‌తో పాటుఎస్ఆర్ఆర్ కళాశాల ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ కెంగర్ల రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 26వ తేదీ శనివారం నిర్వహించు ఈ జాబు మేళాలో విప్రో, జెన్ ప్యాక్ట్, టెక్ మహీంద్రా, హెచ్‌ఆర్‌హెచ్, నెక్స్, ఎస్బిఐ కార్డ్స్, టెల్ పర్ఫామెన్స్, ముత్తూట్ ఫైనాన్స్, అపోలో ఫార్మసీ, న్యూ జెన్ టెక్, బిగ్‌సి మొబైల్స్ ఇతర ప్రముఖ కంపెనీలు పాల్గొంటారని ఈ సందర్భంగా తెలిపారు. 2017-23 మధ్య డిగ్రీ పాసైన వారు అందరూ అర్హులన్నారు.ఈ అవకాశాన్ని జనగామ పరిసర ప్రాంత నిరుద్యోగులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ఆశ్రమ పాఠశాల ఆకస్మిక తనిఖీ



నవతెలంగాణ-బయ్యారం

మండల పరిధిలోనే ఇర్సులాపురం గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలను శుక్రవారం మహబూబాబాద్ ఏసీఎంఓ వీరులాల్, ఏటిడిఓ కొత్తగూడ ఆర్.భాస్కర్ రావు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న మెను గురించి, సిలబస్, ఆరోగ్యం గురించి విద్యార్థులతో అడిగి సంతోషం వ్యక్తం చేశారు. అదే విధంగా ఎస్ఎస్‌సిలో మెరుగైన ఫలితాలు సాధించుట కొరకు ప్రణాళిక బద్ధంగా చదవాలని సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల బెస్ట్ స్కూల్‌గా ఎంపికై కలెక్టర్ ద్వారా ప్రశంస పత్రం అందుకున్న ప్రధానోపాధ్యాయులును అభినందించారు.


సీఎం సహాయనిధి చెక్కులు అందజేత



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రానికి చెందిన ఎండి యూసఫ్ బాబా, దీటి ఎల్లయ్యలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజ య్య సహకారంతో శుక్రవారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు కెమిడి యాదగిరి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గవ్వల మల్లే శం, మాజీ మండలాధ్యక్షులు ఎదునూరి వీరన్న, మండల యూత్ అధ్యక్షులు గట్టగల్ల శ్రీహరి, ఎడ్ల రాజు, లింగాల వెంకటేష్, ఎండి.జానీ, నీల అగయ్య, ఎదు నూరి శ్రీశైలం, గూటం రవి, జాగిలాపురం అబ్బులు, ఎడ్ల స్వామి పాల్గొన్నారు.

అందరికీ సంక్షేమ ఫలాలు : ఎంపీపీ రాజేశ్వరీ



నవతెలంగాణ-పెద్దవంగర

స్వరాష్ట్రంలోని అర్హులైన పేద ప్రజలందరికీ కేసీఆర్ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎంపీపీ ఈదురు రాజేశ్వరి అన్నారు. శుక్రవారం మండ లంలోని చిట్యాల గ్రామానికి చెందిన కల్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ లబ్దిదారు లకు చెక్కులు సర్పంచ్ రావుల శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్యతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ సీఎం కేసీ ఆర్ ప్రవేశపెట్టిన కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలు పేదిం టి ఆడబిడ్డలకు ఆసరాగా నిలుస్తున్నాయన్నారు. నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో దోహదపడుతుందన్నారు. మంత్రి ఎర్రబెల్లి ద యాకర్ రావు సహకారంతో పాలకుర్తి నియోజకవర్గంలోని సకాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ అందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ భూక్యా ల ష్కర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొల్లూరి రమేష్, నాయకులు మొగుల గాని హరీష్, వల్లపు పరమేష్, ఆవుల సోమన్న, ఆవుల వసంత కొమురల్లి, గట్ల సాయి, కొ య్యేడి వీరయ్య, ఆవుల సోమన్న, కొయ్యేడి యాకయ్య, ఆవుల బాలయ్య, వల్లపు వేణు, దేశెట్టి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ల జాబితా పారదర్శకంగా నిర్వహించాలి

తహసీల్దార్ వినోద్ కుమార్

నవతెలంగాణ-తొర్రూరు

ఓటర్ల జాబితాను పార దర్శకంగా సిద్ధం చేసి సమ ర్థవంతంగా ఎన్నికలు నిర్వ హించడానికి బీఎల్ఓలు పనిచేయాలని తహసిల్దార్ వినోద్ కుమార్ అన్నారు. ఈనెల 26, 27 తేదీలలో ఓటర్ల జాబితా సిద్ధం చేయడానికి రెండు రోజుల పాటు స్పెషల్ క్యాంపైనింగ్ డే ఉన్న సందర్భంగా తొర్రూరు మండలంలోని 74 పోలీస్ స్టేషన్లకు సంబంధించిన బీఎల్ఓలకు శుక్రవారం ప్రత్యేక శిక్షణ శిబిరం ఏర్పాటు చేసిన సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ అందరు బీఎల్వోలు ఈ రెండు రోజులు పోలింగ్ స్టేషన్లో అందుబాటులో ఉండి నూతన ఓటర్ల దరఖాస్తులు స్వీకరించడం, మరణించిన వారి ఓటర్లతొలగింపు కార్యక్రమం, చేర్పులు మార్పులు కార్యక్రమాలు త్వరితగతిన చేపట్టాలని 01-10-2023 తేదీని ప్రామాణికంగా చేసుకొని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరి నుంచి నూతన ఓటుకు దరఖాస్తులు స్వీకరించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు రామారావు, ఎలక్షన్ మొబిలైజర్ రాయిపల్లి యాకయ్య ఆర్ఐ ప్రవీణ్ రెడ్డి, బీఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఓటరు జాబితా రూపొందించాలి

తహసీల్దార్ మహేందర్

నవతెలంగాణ-పెద్దవంగర

ఓటర్ జాబితాను బూత్ లెవల్ అధికారులు అత్యంత పారదర్శకంగా రూపొందించాలని తహసీల్దార్ వీరగంటి మహేందర్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 2వ ఓటరు జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం 2023లో భాగంగా పారదర్శకమైన ఓటరు జాబితాను తయారు చేయాలని బీఎల్ఓలకు సూచించారు. ఈ ప్రక్రియలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. అధికారులు నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితాలో మార్పులు, సవరణలు, తొలగింపుల కొరకు అందిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఓటరు నమోదు, జాబితా సవరణలపై మండల వ్యాప్తంగా ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం చేపట్టాలని కోరారు. ముసాయిదా ఓటరు జాబితాపై సెప్టెంబర్ 19 వరకు ఫిర్యాదులు, అభ్యంతరాలు స్వీకరిస్తామని తెలిపారు. 18 సంవత్సరాల వయస్సు నిండిన యువతీ యువకులు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎమ్మెల్యే డా.రాజయ్య ఆర్థికసాయం



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని కుందారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు ఆగరాజు బావ కొమ్మరాజు పరుశారం మృతి చెందారు. శుక్రవారం స్టేషన్‌ఘనపూర్ ఎ మ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య కుందారం గ్రామంలోని పరుశారం పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించి మృతుడి కుటుంబానికి ఐదువేల రూ పాయల ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు శ్రీని వాస్, మండల యూత్ అధ్యక్షుడు శ్రీవారి, జెడ్పీటీసీ అజయ్, దిశ జిల్లా కమిటీ సభ్యురాలు భాగ్యలక్ష్మి, ప్రజాప్రతినిధులు, పార్టీ ప్రతినిధులు ఉపేందర్, ఖలీల్, యాకన్న, పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి విరాళం



నవతెలంగాణ-లింగాలఘనపురం

హైదరాబాద్‌లో స్థానిక జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డిని లింగాలఘనపూర్ మండలంలోని నాగారం గ్రామానికి చెందిన సర్పంచ్ బొట్ల భాస్కర్, గ్రామ పెద్దలు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి వారి గ్రామంలో పోచమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి విరాళం కోరగా 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కలిసిన వారిలో మోటికే సోమరాజు, గొల్లపల్లి ఏళ్లగౌడ్, ఉల్లెంగుల సాయికుమార్, గిరి భాస్కర్, దండు ఉపేందర్, గొల్లపల్లి రమేష్, శివ, పోశాల్, రాజు, రమేష్ తదితరులు ఉన్నారు.

హరితహారం సత్ఫలితాలనిస్తుంది : ప్రిన్సిపాల్

నవతెలంగాణ-ఇనుగుర్తి

ఇనుగుర్తి మండలం సాంఘిక సంక్షేమ కళాశాలలో మైదాన ప్రాంతంలో ఆకుపచ్చని వర్ణంగా మారిందని, హరితహారం సత్ఫలితాలనిస్తుందని ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అన్నారు. శుక్రవారం హరితహారంలో భాగంగా కళాశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం మాట్లాడుతూ ఖాళీ సమయంలో పిల్లలతో కలిసి పూల చెట్లు, పండ్ల చెట్లు, అదే విధంగా సైన్స్ సంబంధిత మొక్కలు నాటుతూ పిల్లలకు మొక్కల యొక్క లక్షణాలు వాటి గుణాలను ప్రతిరోజు పిల్లలకు తెలియజేస్తున్నామని, కళాశాల ఆవరణలో వివిధ రకాల పండ్ల మొక్కలు, పూల మొక్కలు, కూరగాయల మొక్కలు నాటినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



మార్కెట్ వాల్యూలను సవరించాలి

జీవో నెంబర్ 59 పేరుతో భారీగా వసూలు - మా వల్ల కాదు అంటున్న పేదలు

సవరించాలే పట్టాలి ఇవ్వాలి - సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సోమయ్య డిమాండ్

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో పేదల దరఖాస్తు చేసుకున్న జీవో నెంబర్ 59 పేరుతో రెవెన్యూ అధికారులు రిజిస్ట్రేషన్ మార్కెట్ వేల్యూలను భారీగా పెంచి వసూలు చేస్తున్నారని తక్షణం సవరించి 2014లో ఉన్న రిజిస్ట్రేషన్ వాల్యూ ప్రకారమే పేదల దగ్గర చార్జీలు వసూలు చేయాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సుర్ణపు సోమయ్య కోరారు. శుక్రవారం సీపీఎం పార్టీ పెరుమండ్ల జగన్నథం భవన్‌లో జీవో 59క్రమ బాధికరణ బాధితుల సమావేశం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సుర్ణపు సోమయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం 2014 నవంబర్ నెలలో 58,59 జీవోలలో క్రమబద్దీకరణలో చేసుకోమని చెప్పడంతో ప్రజలు 58 ప్రకారం 120గజాల లోపు ఇల్లు కట్టుకొని నివాసం ఉంటున్న ప్రజలకి ఫ్రీగా పట్ట ఇస్తామని 120గజాలు కంటే ఎక్కువ ఉంటే 59 ద్వారా 2014లో ఉన్న గవర్నమెంట్ వల్యూయేషన్ 1000 ఉంటే అందులో 120 పై నుండి 200 గజాలలోపు ఉన్న వారికి 25% అనగా 250 గజనికి చొప్పున కట్టాలి. అదే విధంగా 200నుండి 350 గజాలు లోపు ఉన్న వారికి 50% కట్టాలని, 350నుండి 500లోపు గజలకి 75% కట్టాలని, 500పై బడి ఉన్న వారికి100% కట్టాలని అప్పుడు రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలను ప్రకటించింది. అప్పుడు ప్రజలందరూ 120 కంటే ఎక్కువ భూమి ఉన్న వారు అందరూ 59 జీవో ద్రరా క్రమబద్దీకరణ చేసుకోవడం జరిగింది అన్నారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం అప్పుడు దరఖాస్తు చేసుకున్న ప్రజలకి అప్పుడు ఉన్న మార్కెట్ వలువేషన్ ప్రకారంగా డబ్బులు కటించుకొని రిజిస్ట్రేషన్ చేయకుండా 2014 నుంచి 2023 వరకు 3 సార్లు రిజిస్ట్రేషన్ మార్కెట్ విలువను పెంచి 2023లో మళ్లీ క్రమబద్దీకరణ చేసుకోమని చెప్పిన వెంటనే ప్రజలు ఇప్పుడు ఉన్న మార్కెట్ వాల్యూయేషన్ తెలియక దరఖాస్తు చేసుకోవడంతో అధికారులు ధరకాస్తు దారులకు ఉన్న భూమిని కొలిచి 2014లో ఉన్న ప్రభుత్వ రిజిస్ట్రేషన్ మార్కెట్ విలువ 1000ఉంటే 2023లో అదే భూమికి ప్రభుత్వ రిజిస్ట్రేషన్ మార్కెట్ విలువ 10,500 పెంచడం జరిగింది. పెంచిన రిజిస్ట్రేషన్ మార్కెట్ విలువ ప్రభుత్వ మార్కెట్ అనుకునంగా దరఖాస్తు దారునికి 10,00,000 నుంచి 300 గజాలు ఉన్న దరఖాస్తు దారునికి 30,00,000 పైచిలుకు డబ్బులు కట్టాలని అధికారులు నోటీసులు ఇవ్వటం జరిగింది అన్నారు. ఇట్టి డబ్బులను కట్టని యెడల ప్రభుత్వ అధికారులు ఎంఆర్‌వో, ఆర్‌డీవో కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు పోలీసుల సహాయంతో జేసీబీలను తీసుకువచ్చి డబ్బులు కట్టని దరఖాస్తుదారుల ఇండ్లను కూల్చడానికి వచ్చారని అన్నారు. ఇన్ని లక్షల రూపాయలు పేద ప్రజలు అక్కడనించి కడతారని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం 2014లో ఉన్న ప్రభుత్వ రిజిస్ట్రేషన్ మార్కెట్ విలువ ప్రకారంగా కట్టించుకోవలని సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ప్రభుత్వం 2014 రిజిస్ట్రేషన్ మార్కెట్ విలువ ప్రకారంగా డబ్బులు కట్టించుకున్నట్లయితే 59 దరఖాస్తు దారులతో సీపీఎం ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీపీఎం టౌన్ కార్యదర్శి భానోత్ సీతారాం నాయక్, టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు రావుల రాజు, సీపీఎం నాయకులు, 59 జీవో బాధితులు బోడకాంతమ్మ, రాజబోయిన కట్టయ్య, షేక్ ఇమాంబి, సారిన వెంకటలక్ష్మి, రాపెల్లి శేఖర్, మారుతి రమేష్, షేక్ అప్సర్ పాల్గొన్నారు.



పోచంపల్లిని కలిసిన మండల బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-బచ్చన్నపేట

ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డిని శుక్రవారం బచ్చన్నపేట మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ మండల నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. పోచంపల్లిని కలిసిన వారిలో కేబీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కొండి వెంకటరెడ్డి, బచ్చన్నపేట పట్టణ ఉపసర్పంచ్ కొండ హరికిషన్,జనగామ కౌన్సిలర్ మల్లవరం అరవింద్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుర్రపు బాలరాజు, వార్డ్ మెంబర్లు కక్కెర్ల విజయ్, కక్కెర్ల రాజు, నాయకులు ఏనుగుల కనకయ్య, మహేందర్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

అడ్డుగా వెళ్లిన వ్యక్తి పై దాడి చేశారని ఫిర్యాదు

నవతెలంగాణ-గార్ల

తల్లిని కొడుతుండగా అడ్డుగా వెళ్ళి ఎందుకు కొడుతున్నావని అడగ్గా వ్యక్తి పై దాడి చేసిన ఘటన మండలంలో గురువారం చోటు చేసుకుంది. ఎస్సై బానోత్ వెంకన్న తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పోచారం గ్రామానికి చెందిన నక్క శివ కృష్ణ అనే వ్యక్తి తన తల్లి గురువమ్మను కొడుతుండగా అదే బజార్‌కు చెందిన అల్లం నారాయణ ఎందుకు కొడుతున్నావని అడిగినందుకు అడ్డుగా వెళ్ళినందుకు తనను కొట్టి గాయపరిచాడని నారాయణ పోలీసు స్టేషనులో ఫిర్యాదు చేయగా అకారణంగా కొట్టిన నక్క శివకృష్ణ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకన్న తెలిపారు.

పీజీ సెట్‌లో సత్తా చాటిన తొర్రూరు విద్యార్థులు



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి పీజీ సెట్ (పోస్ట్ గ్రాడ్యుయేషన్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ 2023)లో సత్తా చాటారు. క ళాశాలకు చెందిన ఎండి.అమీర్, ఈ.అజిత్ కుమార్, పి.రాజ్ కుమార్, రమ్యలతో పాటు అనేకమంది కళాశాల విద్యార్థులు ఎంఏ, ఎంకామ్, ఎంఎస్సీ ఇతర పిజి కోర్సుల్లో ప్రతిభ చూపి సీట్లు సాధించారు. పీజీ సీట్లు సాధించిన విద్యార్థులను శుక్రవారం తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో కళాశాల ప్రిన్సిపల్ బానోతు రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.వెంకటరమణ, అకాడమిక్ కోఆర్డినేటర్ డి సునీత, ఇంగ్లీష్ విభాగాధిపతి ఏల్ది రమేష్‌తో పాటు ఇతర అధ్యాపకులు పుష్ప గుచ్ఛం జ్ఞాపికలు అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ భానో త్ రెడ్డి మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులకు పాఠ్యాంశ బోధనలతో పాటు భవి ష్యత్తులో ఉన్నత విద్య, ఉద్యోగ రంగాల్లో స్థిరపడేందుకు నిరంతరం ప్రత్యేక శిక్షణ తరగతులను ఏర్పాటు చేశామని చెప్పారు. విద్యార్థులను అభినందించిన వారిలో కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా వెంకట్ లాల్ దరఖాస్తు



నవతెలంగాణ-గార్ల

రానున్న అసెంబ్లీ ఎన్నికలలో ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా తనకు అవకాశం ఇస్తే ప్రజాసేవ చేయడానికి సిద్ధంగా ఉన్నానని మాజీ ఎంపిపి, ము ల్కనూరు ఎంపిటీసి మాళోత్ వెంకట్ లాల్ అన్నారు. త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్ని కలలో ఇల్లందు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసే అవ కాశం కల్పించాలని హైదరాబాదులోని గాంధీభవన్‌లో శుక్రవారం అ పార్టీ జిల్లా అధ్యక్షుడు జెన్నా రెడ్డి భరత్ చంద్రారెడ్డి, జిల్లా నాయకులు డాక్టర్ మురళి నాయక్, చీమల వెంకటేశ్వర్లు, మండల నాయకులతో పిసిసి రాష్ట్ర కమిటీ నాయకత్వానికి దరఖాస్తు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు టి.కృష్ణ గౌడ్, ఎద్దు రవి, షంషాద్ బేగం, బాబురావు,పి.నర్సయ్య,సుందర్, బిక్షపతి, కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు

ఆయిల్ ఫాం సాగు పై అవగాహన సదస్సు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



తక్కువ పెట్టుబడుతూ ఎక్కువ లాభాలు సాధించవచ్చని ఆయిల్ ఫామ్ సాగుతో రైతులు లక్షాధికారులుగా మారుతారని మండల వ్యవసాయ అధికారి కుమార్ యాదవ్, వ్యవసాయ విస్తరణ అధికారి దీపిక అన్నారు. మండలంలోని ఖానాపురం గ్రామంలో ఆయిల్ ఫామ్ తోటలను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి కుమార్ యాదవ్ మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు అర్జించవచ్చని ఎకరా ఆయిల్ ఫామ్ సాగుకు సంవత్సరానికి 4,200 చొప్పున రాయితీ పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కో ఆర్నేటర్ ముడుపు వెంకటరెడ్డి, మాచర్ల వెంకన్న, శెట్టిపల్లి సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

చార్జింగ్ స్టేషన్‌ల ఏర్పాటుకు ధరఖాస్తుల స్వీకరణ

జనగామ కలెక్టరేట్: ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్లను పిపిపి పద్ధతిలో ఏర్పాటు చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర రెడ్ కో ఇన్చార్జి జిల్లా మేనేజర్ మహేందర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనగామ జిల్లా వ్యాప్తంగా 11 అనువైన స్థలాలను గుర్తించామని, తెలంగాణ రాష్ట్ర రెడ్ కో ఎంపిక చేయబడ్డ చార్జింగ్ పాయింట్ లను ఆపరేటర్లకు 10 సంవత్సరాల వరకు రెవెన్యూ షేరింగ్ ఆధారంగా ఈ స్థలాన్ని కేటాయిస్తారని, ఈ స్థలముగా ఎంపిక చేయబడ్డ చార్జింగ్ పాయింట్ ఆపరేటర్లు గైడెన్స్ ప్రకారము చార్జింగ్ స్టేషన్స్ సొంత ఖర్చుతో ఏర్పాటు చేసుకుని పదేళ్లపాటు వాటిని నిర్వహించవలసి ఉంటుందని, ఆసక్తిగల వాళ్ళు టీఎస్ రెడ్డికో హెడ్ ఆఫీస్ హైదరాబాదులో సంప్రదించాలని కోరారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే రాజయ్య

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని థానేదార్ పల్లి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు బాస్కుల జైహింద్ తండ్రి బాస్కుల పెద్ద నర్సయ్య మరణించగా శుక్రవారం ఎమ్మెల్యే డా. తాటికొండ రాజయ్య పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులతో కలిసి బాధిత కుటుంబా న్ని పరామర్శించి, రూ. 5వేల ఆర్థికసాయం అందించారు. ఈ కార్యక్రమంలో జె డ్పీటీసీల జిల్లా అధ్యక్షుడు బొల్లం అజయ్, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, ఏ ఎంసీ వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి, ముసిపట్ల విజయ్, గ్రామ శాఖ అధ్యక్షుడు రాజిరెడ్డి, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే టిక్కెట్‌ను అభ్యర్థించిన చేపూరి వినోద్



స్టేషన్‌ఘనపూర్: కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ కోసం పోటీ చే సేందుకు టిపిసిసి రాష్ట్ర కార్య దర్శి చేపూరి వినోద్ కుమార్ గాం ధీభవన్‌లో దరఖాస్తు చేసుకున్నా రు. ఈ సందర్భంగా శుక్రవారం నియోజక వర్గ కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు మేలు జరగాలన్నా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే సాధ్యపడుతుందన్నారు. నెరవేర్చలేని హామీలను ఇచ్చి రాష్ట్రంలో కెసిఆర్ నియంత పాలన సాగిస్తున్నారని ప్రజలే రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

పోటీ చేయననే దుష్ప్రచారాన్ని ఎవ్వరూ నమ్మొద్దు

టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సింగపురం ఇందిర

స్టేషన్‌ఘన్‌పూర్: నియోజకవర్గంలో కొందరు పనిగట్టుకుని తాను ఎమ్మెల్యే బరిలో పోటీ చేయ ననే దుష్ప్రచారాన్ని ఎవ్వరూ నమ్మొద్దని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలో సీఎం కేసీఆర్ మాయ మాటలు చెప్పి ప్రజల్ని మోసం చేశారని మండిపడ్డారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో దళిత సామాజిక వర్గం ఎక్కువగా ఉన్నారని, రాష్ట్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో ప్రకటించిన ఏ ఒక్క హామీనైనా నెరవేర్చిందాని ప్ర శ్నించారు. 30 ఏళ్ల రాజకీయ అనుభవమని చెప్పుకునే కడియం శ్రీహరి మూడు పర్యాయాలు మంత్రిగా, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక డిప్యూటీ సీఎంగా పనిచేసి నియోజక వర్గానికి ఏం చేశారని అన్నారు. ఒక్కటంటే ఒక్కటి డిగ్రీ కళాశాల తేలేని నాయకుడని విమర్శించారు. ఓటమి భయంతోనే కడియం భారీ ఖర్చుతో ర్యాలీ తీశారని, ఆయనలాగా సొంత నియోజకవర్గం వదిలి పక్క నియోజకవర్గంలో పో టీ చేసే నీచమైన సంస్కృతి తనకు లేదని అన్నారు.

ఓటరు నమోదుకు ప్రత్యేక క్యాంప్‌లు

మహబూబాబాద్: ఓటర్ నమోదుకు ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ శశాంక నేడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెలలో రెండు రోజులు అనగా ఆగస్టు 26వ తేదీ శనివారం, 27వ తేదీ ఆదివారం అలాగే సెప్టెంబర్ నెలలో రెండు రోజులు అనగా 2వ తేదీ శనివారం 3వ తేదీ ఆదివారం మొత్తంగా 4 రోజులు స్పెషల్ క్యాంపెనింగ్ చేపడుతున్నామన్నారు. ప్రతి బీఎల్వో ఉదయం 10 గంటలకే పో లింగ్ కేంద్రానికి హాజరు కానున్నందున ఓటుహక్కు నమోదుకు అర్హులైన వారు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్

నెల్లికుదురు: మండలంలోని మదనుర్తి గ్రామంలో ఇటీవల మృతి చెందిన కొప్పు వెంకన్న కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మాజీ కేం ద్రమంత్రి పోరిక బలరాం నాయక్ తెలిపారు.మృతి చెందిన కొప్పు వెంకన్న చి త్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ మృతి చెందిన కుటుంబాన్ని ప్రతి ఒక్కరు ఆదుకోవాలని అ న్నారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి ఆర్థిక సహాయాన్ని అందజే సి వారి కుటుంబానికి అండగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు యదళ్ళ యాదవ రెడ్డి, నెల్లికుదురు మండల పార్టీ అధ్యక్షుడు గొల్లపె ల్లి ప్రభాకర్ గౌడ్, ఎస్సీ సెల్ రాష్ట్ర కన్వీనర్ తుళ్ల ప్రణయ్, మాజీ అధ్యక్షుడు బైరి అశోక్ గౌడ్, ఓబిసి సెల్ మండల అధ్యక్షులు వారిపల్లి పూర్ణచందర్, వావిలాల గ్రామ పార్టీ అధ్యక్షుడు నలమస బిక్షపతి, శ్రీరామగిరి మాజీ ఉప సర్పంచ్ గంజి గోవర్ధన్, బోల్లపెల్లి సతీష్, దేశగాని యాకన్న మైనార్టీ మండల నాయకులు ఎం డి మౌలానా, శ్రీరామగిరి గ్రామపట్టి అధ్యక్షులు పైఆవుల భిక్షం, మాజీ గ్రామ క మిటీ అధ్యక్షులు జగ్జీవన్, కొప్పు జనార్ధన్, కిసాన్ సెల్ గ్రామ అధ్యక్షులు పర్వత జగదీష్, యూత్ అధ్యక్షులు గుంతపాక ప్రశాంత్, గుగులోతు రాము ఉన్నారు.



సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత



నవతెలంగాణ-గార్ల

మండల కేంద్రానికి చెందిన షేక్ అబ్దుల్ గఫార్ ఇటీవల అనారోగ్యానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందగా ఉపాధ్యా య ఎమ్మెల్సీ అలుగు బెల్లి నర్సిరెడ్డి సహకారంతో మంజూరైన 22,500 రూపాయల చెక్కును సీపీఎం మండల కార్యదర్శి కందునూరి శ్రీనివాస్ చేతుల మీదుగా బాధితుడికి శుక్రవారం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యానికి గురై హాస్పి టల్‌లో చికిత్స పొందిన బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం ఒక వరంలా నిలుస్తోందని చెప్పారు. నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్‌కు, అందుకు కృషి చేసిన ఎమ్మెల్సీ అలుగు బెల్లి నర్సిరెడ్డిలకు బాధితుడు అబ్దుల్ గఫార్ కృతజ్ఞతలు తెలియజేశారు. చెక్కును అందజేసిన వారిలో మండల నాయకులు వి.పి.వెంకటేశ్వర్లు, ఐ.గోవింద్, ఎ.సత్యవతి, నాగేంద్ర పవన్ కుమా ర్, వి.కొండయ్య, సిహెచ్. కోండల్ రావు, బి.రవీందర్ తదితరులు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్‌తో పేదకుటుంబాలకు ఆర్థిక చేయూత

ఎమ్మెల్యే శంకర్ నాయక్



నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రతీ పేద కుటుంబానికి మేలు జరుగాలనే సంకల్పంతో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి పథ కంతో కార్పోరేట్ స్థాయిలో వైద్యం అందుతోందని ఎమ్మెల్యే బానోతు శంకర్ నా యక్ మహబూబాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గూడూరు మండలం, గ్రామానికి చెందిన ఈ.సుశీలకు మంజూరు అయిన 1,00,000 రూ పాయల ఎల్‌వోసీ ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, భారాస నాయకుల ఉన్నారు.

వరద బాధితులకు నిత్యవసర వస్తువులు పంపిణీ



నవతెలంగాణ-గూడూరు

ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం కొండాయి మల్యాల గ్రామాలతో పాటు గోవిందరావుపేట మండలం మొట్ల గూడెం గ్రామపంచాయతీ ప్రాజెక్ట్ నగర్ గ్రామంలో ఇటీవల వరద ఉధృతతతో నిర్వాసితులైన గిరిజనులకు మహబూబాబాద్ ఆదివాసి టీచర్స్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో 30వేల విలువగల నిత్యవసర వస్తువులను శుక్రవారం అందజేశారు. అనంతరం ఆట రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సువర్ణపాక పాపారావు మాట్లాడుతూ వరద ప్రభావం వలన అనేక ఆదివాసి గ్రామాల కుటుంబాలు నిర్వాసితులయ్యారు. అట్టి గ్రామాలకు తక్షణమే వారికి సౌకర్యాలను కల్పించి ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు పెనుక ప్రభాకర్, ములుగు జిల్లా నాయకులు పెనుక వెంకటేశ్వర్లు, గడ్డం లక్ష్మీనారాయణ, చింత సతీష్, మహబూబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుంట సూర్యనారాయణ,కొట్టెం వీరాస్వామి, గట్టి శ్రీను, మూతి బద్రి, రేగ పాపారావు, రేగ రమేష్, గూడూరు మండల అధ్యక్షులు ముయ్యబోయిన వెంకన్న, రేగ సాంబయ్య, దారం వెంకటటేశ్వర్లు, ఈసం సారయ్య, కొట్టెం రవి, మద్దెల రమేష్, పెనుక సాంబయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజలకు సాయం చేయడంలో సంతృప్తి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

ప్రజలకు సాయం చేయడంలో ఎంతో సంతృప్తినిస్తుందని నాయి బ్రాహ్మణ మండల అధ్యక్షులు, బీఆర్ఎస్ యువనాయకుడు, ఆరవ వార్డు సభ్యులు కొలిపాక వేణు అన్నారు. మండలకేంద్రంలో ఇటీవల మరణించిన ఇద్దరి నిరుపేద కుటుంబాలకు 50కిలోల బియ్యం, నిత్యావసరాలను సాయంగా అందించారు. అంతేగాక మండల కేంద్రంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తు, పేద ప్రజలకు మేలు చేస్తున్న తీరును చూసి, ప్రజలు అభినందిస్తున్నారు. పేదరికంలో మగ్గుతున్న ఇంకా ఎన్నో కుటుంబాలను ఆదరించాలని కోరారు. ఈకార్యక్రమంలో జీడి మహేష్, కొలిపాక శంకర్, రడపాక ఆరోగ్యం, గట్టు రఘు, సింగపురం అభిలాష్, చింత అమత రాజ్, ఇరుగు అఖిల్, విక్రమ్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ టికెట్టుకై దరఖాస్తు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

స్టేషన్ ఘన్ పూర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ కోసం టిపిసిసి కోఆప్షన్ సభ్యులు, సీనియర్ నాయకులు గంగారపు అమృత రావు దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ సేవలు అందించానని, పార్టీ సూచించిన పనులన్నీ తూచా తప్పక పాటిస్తూ గ్రామాలలో పార్టీ ప్రతిష్టతకు కృషి చేశానన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలో విజయకేతనం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రైలు నుండి జారీ పడి గుర్తు తెలియని వ్యక్తికి గాయాలు

నవతెలంగాణ-గార్ల

డోర్నకల్-గుండ్రాతి మడుగు రైల్వేస్టేషన్‌ల మధ్య దిగువ లైన్‌లో గుర్తు తెలియని వ్యక్తి రైలు నుండి ప్రమాదవశాత్తు జారీ పడిన వ్యక్తికి తీవ్ర గాయాలు అయినట్లు డోర్నకల్ రైల్వే పోలీసు అధికారి కె.శ్రీకాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ స్టేషన్‌ల నడుమ కిలోమీటర్ నెంబర్ 459/26-28 వద్ద రైలులో ప్రయాణిస్తున్న వ్యక్తి జారీ పడి ఉండగా సమాచారం అందుకున్న డోర్నకల్ జీఆర్‌పి పోలీసు అధికారులు ఘటన స్థలానికి చేరుకుని 108 అంబులెన్స్‌లో జిల్లా ప్రభుత్వ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అతని వద్ద ఎలాంటి గుర్తింపు కార్డు ఆధారాలు లేవు అని, అతని వయస్సు సమారుగా 40-45 సంవత్సరాల మధ్యలో ఉంటుందని తెలిపారు. వివరాలు తెలిసిన వారు డోర్నకల్ జీఆర్‌పి పోలీసు అధికారి నెంబర్ 8712658600 ఫోన్ నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.



పర్యావరణ పరిరక్షణలో బీసీఐ రైతులు ముందుండాలి

నవతెలంగాణ-పర్వతగిరి

పర్యావరణ పరిరక్షణలో బీసిఐలు ముందుండాలని పియు మేనేజర్ శ్రీధర్ అన్నారు. మండలం ఎబి తండాలో ప్రజ్వల్ ఎఫ్ పిసిఎల్, డబ్ల్యూ డబ్ల్యూ ఫ్ ఇండియా సహకారంతో నిర్వహిస్తున్న బెటర్ కాటన్ ఇనిషియేటివ్ ప్రాజెక్ట్ లో భాగంగా శుక్రవారం రైతులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రజ్వల్ రైతు ఉత్పత్తి దారుల కంపెనీ మేనేజర్ మాట్లాడుతూ పత్తి పంటలో సమగ్ర సస్య రక్షణ పద్ధతులు పాటిస్తూ, పెట్టుబడి వ్యయాన్ని తగ్గించుకోవాలి అని, అధికంగా ఎరువులు, పురుగు మందులు వాడి నేలను, పర్యావరణాన్ని కలుషితం కాకుండా బి సి ఐ రైతులు చూడాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పియూ మేనేజర్ శ్రీధర్, హిమవర్షిణి, నవజీవన్ సొసైటీడైరెక్టర్ మాలోత్ గోపి, సంస్థ సిబ్బంది జాటోత్ భద్రు నాయక్, కందికట్ల స్కైలాబ్ బాబు, బెల్లం వేణు, బక్కి రాజు, చీదురు మమత, గ్రామ రైతులు పాల్గొన్నారు.

మంత్రి ఎర్రబెల్లి, ఎమ్మెల్యేను కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-నడికూడ



తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు ని, పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ని నడికూడ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. కలిసిన వారిలో బిఆర్ఎస్ పార్టీ నడికూడ మండల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి (చందు), నడికూడ సర్పంచ్ ఊర రవీందర్‌రావు, రిపోర్టర్ నారగాని రమేష్, బిఆర్ఎస్ నాయకులు అట్టం బాబు, రాచర్ల కిరణ్, మిన్నపురం సంతోష్, రాయరాకుల రఘు తదితరులు ఉన్నారు.

జనరిక్ మెడిసిన్‌పై అవగాహన కల్పించాలి

నవతెలంగాణ-మట్టెవాడ



ప్రజలలో జనరిక్ మెడిసిన్ ఉపయో గించడంపై అవగాహన కల్పించాలని జిల్లా ఆసుపత్రుల సమన్వయ కో-ఆర్డినేటర్ డాక్టర్ చౌహన్ పేర్కొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి హనుమకొండ ఛాంబర్‌లో జనరిక్ మెడిసిన్ మానిటరింగ్ కమిటీ సమావేశం శుక్రవారం డాక్టర్ చహాన్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి బి.సాంబశివరావు కమిటీ సభ్యులుగా హాజరై మాట్లాడుతూ జనరిక్ మెడిసిన్ ఉపయోగించడం కోసం ప్రజలలో అవగాహన కార్యక్రమాలు ఇతర లైన్ డిపార్ట్మెంట్ల సహకారంతో నిర్వహిస్తామని జిల్లాలోని ప్రైవేటు ఆసుపత్రిలోని మందుల షాపులలో జనరిక్ మెడిసిన్ లభించేలా మందుల షాపుల యజమానులు చొరవ తీసుకొని జెనరిక్ మందులకు ప్రత్యేకమైనరాక్‌ని ఏర్పాటు చేసుకుని ధరల పట్టికను సూచించే విధంగా ఏర్పాటు చేయించాలని నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. తెలంగాణ హాస్పిటల్స్ పేషంట్స్ కోఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సతీష్, మాట్లాడుతూ ఈ మానిటరింగ్ కమిటీ సమావేశాలు ప్రతి రెండు నెలలకు ఒకసారి ఏర్పాటు చేసుకోవాలని, తమ కమిటీ ఆధ్వర్యంలో కూడా ప్రజలలో విరివిగా అవగాహన కల్పిస్తామని తెలిపారు. సమావేశంలో ప్రభుత్వ ప్రసూతి దావకాన, హనుమకొండ సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, తెలంగాణ హాస్పిటల్స్ మరియు పేషంట్స్ కోఆర్డినేషన్ కమిటీ, సభ్యులు జనార్ధన్, లక్ష్మారెడ్డి, డిప్యూటీ డెమో ప్రసాద్, రమేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

మన సంస్కృతి, సాంప్రదాయాలు భావితరాలకు వారసత్వంగా అందివ్వాలి

ఆత్మ జిల్లా ఛైర్మన్ కందుకూరి చంద్రమోహన్

నవతెలంగాణ-హసన్‌పర్తి



భారతదేశ సంస్కృతి, సాంప్రదాయాలు గొప్పవని వాటిని మన భావితరాలకు అందించి వారసత్వ సంపదకు వారసులు గా నిలబెట్టాలని ఆత్మ జిల్లా ఛైర్మెన్ కందుకూరి చంద్రమోహన్ అన్నారు. మండల కేంద్రంలోని పాటమార్కెట్ వీధి శ్రీరాజ రాజేశ్వరస్వామి దేవాలయంలో శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం నిర్వహించా రు. ఆలయ ప్రాంగణంలో వేద పండితులచే మహిలాలచే సామూహిక వరలక్ష్మి వ్రతాలను నిర్వహింప చేశారు. అనంతరం రాజరాజేశ్వర స్వామి ఆలయంలో కొలువుదీరిన పలు దేవతలకు ప్రత్యేక పూజలు చేయించి భక్తులకు ఆశీర్వాదాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు కందుకూరి సూర్యమోహన్, శేశవేని, రాణి, మంజుల, వనజ పాల్గొన్నారు.

పెద్దమ్మ తల్లి ఆలయంలో అన్నదానం

గ్రేటర్ 66వ డివిజన్ హసన్ పర్తిలోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో శ్రావణ శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ముదిరాజుల కులదైవం పెద్దమ్మ తల్లి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ కందుకూరి చంద్రమోహన్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు పావుషెట్టి శ్రీధర్, సీనియర్ నాయకులు పిట్టల కుమారస్వామి, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శీలం పథ్వీరాజ్, గౌరిశెట్టి కష్ణమూర్తి, ఆత్మకూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చకిలం రాజేశ్వంరావు, పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు కేదాసి రాకేష్, సోషల్ మీడియా ఉపాధ్యక్షులు దాసరి నగేష్, గొడిషాల రవి ప్రసాద్, అకుతోట దయాకర్, పెద్దమ్మ సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : మండలపరిధి గ్రామాలలోని దేవాలయాలలో శ్రావణ మాస రెండో శుక్రవారంను పురస్కరించుకొని సామూహిక వరలక్ష్మీ వ్రతాలను ఘనంగా నిర్వహించుకున్నారు. శాయంపేట గ్రామంలోని శ్రీ శివ మార్కండేయ, వెంకటేశ్వర ఆలయ సముదాయాలలో, శ్రీ మత్స్యగిరి స్వామి దేవస్థానంలో ఆలయ అర్చకులు మార్త రాజకుమార్ ఆరుట్ల కష్ణమాచారి వేదమంత్రోచ్చారణల మధ్య వరలక్ష్మీ వ్రతాలను నిర్వహించారు. ముందుగా గణపతి పూజ, శ్రీ మహాలక్ష్మి అష్టోత్తర నామావళి, పసుపు కుంకుమలతో కలశారాధన, చేసి వరలక్ష్మి పూజను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ లు బాసాని సూర్య ప్రకాష్, సామల బిక్షపతి, మహిళలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అరూరికై ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ హ్యాట్రిక్ విజయం సాధించాలని జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్ మండలం లోని అన్నారం షరీఫ్ దర్గాలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వ్యాధుల నివారణ చర్యలు వేగవంతం చేయాలి

నవతెలంగాణ నెక్కొండ రూరల్

సీజనల్ వ్యాధుల నివారణకు చర్యలు వేగవంతం చేయాలని జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ మధుసూదన్ అన్నారు. నెక్కొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని ముదిగొండ దీక్షకుంట గ్రామాల్లో ఇటీవల పలువురికి డెంగ్యూ వ్యాధి సో కింది ఈ మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు పిహెచ్‌సీ ఆధ్వర్యంలో రెండు గ్రామాల్లో శుక్రవారం దోమల మందు పిచికారి చేశారు. ఈ కార్యక్రమాన్ని తనిఖీ చేసేందుకు ప్రోగ్రాం అధికారి గ్రామాలను సందర్శించారు వ్యాధుల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు తెలుసుకున్నారు. ముందుగా ప్రోగ్రాం అధికారి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి రికార్డులు రిజిస్టర్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట సబ్ యూనిట్ మలేరియా అధికారి నంద, సూపర్వైజర్ యాకస్వామి, దీక్షకుంట సర్పంచ్ ఆలకుంట సురేందర్, రవి చందర్‌రెడ్డి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే టికెట్‌కు నరుకుడు వెంకటయ్య దరఖాస్తు

నవతెలంగాణ-వర్ధన్నపేట

శాసనసభ వర్ధన్నపేట అసెంబ్లీ నియోజకవర్గ టికెట్ కోసం కాంగ్రెస్ పార్టీ హై కమాండ్ కు వరంగల్ ఎస్సీ సెల్ కన్వీనర్ నరకుడు వెంకటయ్య శుక్రవారం ధరకాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ పిసిసి అధ్యక్షులు ఏనుముల రేవంత్ రెడ్డి, సీఎల్పీ నాయకులు బట్టి విక్రమార్క, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వర్‌రావు, పిసిసి ఎస్సీ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు నాగరిగారి ప్రీతం దీవెనలతో వర్ధన్నపేట నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా దరఖాస్తు చేసుకోవడం జరిగిందన్నారు. తన వెంట కిసాన్ సెల్ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు గుజ్జ రవీందర్ రెడ్డి, జిల్లా నాయకులు గజ్జెల సదయ్య,కట్రియాల గ్రామ కమిటీ అధ్యక్షుడు బండారి సతీష్ గౌడ్ లు తదితరులు పాల్గొన్నారు.

పులుకుర్తిలో పశు వైద్య శిబిరం

నవతెలంగాణ-దామెర



మండలం పులకుర్తి గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరంలో గాలి కుంటు వ్యాధుల ముద్ద చర్మవ్యాధుల ఉచిత గర్భ కోశ వ్యాధుల నివారణకు పశుసంవర్ధక శాఖ, జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, వికాస తరంగిణి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ శిబిరాన్ని ఎంపీపీ కాగితాల శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ శంకర్, జడ్పిటిసి కల్పనా కృష్ణమూర్తిలు మాట్లాడుతూ మండలంలోని గ్రామాలలో శిబిరాలను ఏర్పాటు చేసి పశువులకు చికిత్సలు నిర్వహించడం శుభసూచకం అని పేర్కొన్నారు.

ఈ శిబిరంలో 56 పాడిపశువులకు గర్భకోశ వ్యాధులకు మందులను ఇవ్వడం జరిగినది 90పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు 85 పశువులకు నట్టల నివారణ మందులను పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకట్ నారాయణ, సర్పంచ్ గోవిందా అశోక్, మండల పశు వైద్యాధికారి డాక్టర్ దీపిక, విఎల్ఓ లక్ష్మణ్, జెవిఓ రవి, సిరాజుద్దీన్, శంకర్, ప్రకాష్‌రెడ్డి, సతీష్, కుమారస్వామి, వికాస తరంగిణి ప్రతినిధి దయాకర్ రెడ్డి రైతులు పాల్గొన్నారు.

నెలలు గడుస్తున్నా చేపట్టని మరమ్మతు పనులు



నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రం నుండి రోల్లకల్ కు వేసిన బైపాస్ రోడ్డు గత నెల 25, 26న కురిసిన భారీ వర్షాలకు బొంది వాగు ఉధతంగా ప్రవహించి కల్వర్టు తో పాటు తారు రోడ్డు కొట్టుకుపోయి భారీ లోయలు ఏర్పడటం వలన రైతులు నానా అవస్థలు పడుతున్నారు.పర్వతగిరి రైతులతోపాటు రావూరు, రోల్లకల్, నారాయణపురం గ్రామాలకు చెందిన రైతులు కూడా ఇదే దారిన వెళ్లి వారి వ్యవసాయ పనులు చూసుకుంటున్నారు. ఏది ఏమైనప్పటికీ భారీ వర్షాలు పోయి నెలరోజులు కావస్తున్నప్పటికీ ప్రజా ప్రతినిధులు, ఎన్నికల హడావుడిలో ఉన్నారే తప్పా... రైతుల గురించి పట్టించుకునే నాధుడే లేడని రైతులు ఆరోపిస్తున్నారు. రైతులు పడే ఇబ్బందులను, సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధుల దష్టికి తీసుకెళ్లి రోడ్డు మరమ్మతులకు కావలసిన నిధులు మంజూరు చేయించుకోవలసిన అవసరం ఉందని రైతులు తెలిపారు. నానా ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఈ క్రమంలో పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన కొల్లూరి పెద్ద వీరయ్య, బక్కి శ్రీనివాస్ తదితర రైతులు మాట్లాడుతూ మండల కేంద్రం నుండి దాదాపు 25 మందికి పైగా రైతులం ప్రతి నిత్యము వ్యవసాయ పనుల కోసం రోల్లకల్ బైపాస్ రోడ్డు ద్వారా దండుబోడకు వెళ్లి రావడం జరుగుతుందని, నెల రోజుల క్రితం భారీ వర్షాల వల్ల రోడ్డు మొత్తం కొట్టుకపోయి పెద్ద గొయ్యిగా ఏర్పడడం ద్వారా కాలినడకన కూడా వెళ్లలేక పోతున్నామని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ నేపథ్యంలో పొలాలకు కావలసిన ఎరువుల బస్తాలు తీసుకెళ్లడానికి నానా ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన చెందారు. ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని తక్షణమే రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

విద్యారంగాన్ని సంక్షోభంలోకి నెట్టి వేస్తున్న ప్రభుత్వం

ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్

నవతెలంగాణ-మట్టెవాడ



ఏఐఎస్ఎఫ్ కార్యాలయం శివనగర్ తమ్మర భవన్ లో వరంగల్ జిల్లా సమితి జనరల్ బాడీ సమావేశం జిల్లా కార్యాలయంలో నిర్వహించరు. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శి మణికంఠ రెడ్డి, పుట్ట లక్ష్మణ్ ముఖ్య అతిథులుగా హాజరై నూతన జిల్లా సమితిని ఏర్పాటు చేసారు. అధ్యక్షులుగా పార్థసారథి, కార్యదర్శిగా శరత్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ మాట్లాడుతూ కొట్లాడి తెచ్చుకున్న స్వరాష్ట్రంలో విద్యారంగ సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉన్నది అన్నట్టుగా ఉంది. ఉద్యమ సమయంలో కెసిఆర్ అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక ఇంత వరకు ఒక్కసారి కూడ విద్యారంగంపై సమీక్ష నిర్వహించలేదనీ రాష్ట్రంలో 26 వేల పై చిలుకు ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయనీ. అనేక పాఠశాలలో కనీస మౌలిక వసతులు లేవనీ ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయలేదనీఅన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయలేదు. పెండింగ్లో ఉన్న 5 వేలకు పై చిలుకు స్కాలర్షిప్స్, ఫీరీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నదని మండి పడ్డారు.

రాష్ట్ర అధ్యక్షులు మణికంఠ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ యూనివర్సిటీలు అనేకమైన సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని తెలంగాణ ఉద్యమానికి ఊపిరిపోసి, ప్రాణత్యాగాలు చేసి విద్యార్థి ఉద్యమాన్ని నడిపిన యూనివర్సిటీలు నేడు టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయకుండా, సరిపడా నిధులు కేటాయించకుండా ప్రభుత్వం కుట్రపూరితంగా వ్యవహరిస్తూ పేద, బడుగు , బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులను విద్యకు దూరం చేస్తున్నదనీ అన్నారు. రాష్ట్రంలో కేవలం గురుకులాలు కేటాయించి విద్యారంగాన్ని బలోపేతం చేసినం అని గొప్పలు చెపుతున్నారు.

వాస్తవానికి గురుకులాల్లో అనేక సమస్యలు ఉన్నాయి. సొంత భవనాలు లేవు. రానున్న కాలంలో విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమిస్తామనీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నిర్మాణ బాధ్యులు పనస ప్రసాద్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సహాయ కార్యదర్శిలు ఎస్ఎంపల్లి సాగర్ ,చిలుకూరి హరీష్, జిల్లా నాయకులు రాకేష్ ,సంతోష్ ,శివకుమార్ ,ప్రశాంత్, రామచందర్, స్టాలిన్, తదితరులు పాల్గొన్నారు.

మీసేవ కమిషన్లు పెంచాలని తహశీల్దార్‌లకు వినతి



నవతెలంగాణ-చెన్నారావుపేట

గత పది సంవత్సరాలుగా అనేక రకాల సమస్యలతో సతమతమవుతున్న మీసేవ నిర్వాహకుల కమిషన్లు పెంచాలని ములుక ఐలయ్య ప్రభుత్వాన్ని కోరారు. మీసేవ సమస్యలపై తెలంగాణ రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు శుక్రవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ షాపుల కిరాయిలు, కరెంట్ బిల్లులు, ఇంటర్ నెట్ బిల్లులు, స్టేషనరీ ధరలు విపరీతంగా పెరిగిన కూడా మీసేవ కమిషన్లు పెంచకపోవడం బాధాకరమన్నారు. అనేక రకాల సర్వీస్ లు మీసేవ నుంచి తొలగించడం ద్వారా మీ సేవ నిర్వాహకులకు తీవ్ర న్యాయం జరిగిందని, గతంలో ఇచ్చిన హామీ ప్రకారం కమిషన్లు పెంచి మరియు మీసేవ నిర్వాహకులకు కనీస సౌకర్యాలు హెల్త్ ఇన్సూరెన్స్ మరియు కరెంటు బిల్లు ఉచితంగా రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సఖ్బని రవి, రమేష్, ప్రసాద్, గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : మీసేవ నిర్వాహకులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని నిర్వాహకులు మామిడి ప్రమోద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం మీసేవ నిర్వాహకుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని శుక్రవారం డిప్యూటీ తహసిల్దార్ లక్ష్మణ్ కు అందజేశారు. ఈ సందర్భంగా ప్రమోద్ మాట్లాడుతూ 2011 నుండి నిర్వహిస్తున్న మీ సేవలను పునరుద్ధరించాలని, కమిషన్ పెంచాలని కోరారు. మీసేవలకు వార్షిక ఎంఎంసి పేమెంట్ రద్దుచేసి, ఉచితంగా విద్యుత్, ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలని కోరారు. హెల్త్ కార్డులు మంజూరు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మీసేవ నిర్వాహకులు నాలికె రవీందర్, మామిడి సాయి తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట : మండలం మీ సేవ కేంద్రాల నిర్వహకుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వర్ధన్నపేట మండల మీసేవ కేంద్రాల నిర్వహకులు శుక్రవారం వర్ధన్నపేట తహసిల్దార్ విజయ సాగర్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ సేవల ద్వారా 2017 డిసెంబర్ నాటికి 10 కోట్ల లావాదేవీలు జరగడంతో కేంద్ర స్థాయిలో రాష్ట్రానికి గుర్తింపు రావడం జరిగిందని, కష్టించి పనిచేసిన మీసేవ నిర్వాహకులకు మాత్రం ఎలాంటి ప్రయోజనం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా మీసేవ నిర్వాహకులకు కమిషన్ పెంచాలని, కుటుంబ సభ్యులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని, మీసేవ నుండి తొలగించిన పహానిలు, ఆర్ వో ఆర్ 1 బి మొదలగు సర్వీస్ లను పునరుద్ధరించాలని, ధరణి సర్వీసులను కేవలం మీ సేవలో మాత్రమే అందించే విధంగాచూడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత పది సంవత్సరాలుగా బాధపడుతున్న మీసేవ నిర్వాహకుల సమస్యలను ప్రభుత్వం గుర్తించి పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

లేనిపక్షంలో రోజుకో నిరసనను తెలుపుతూ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు కార్యాచరణ రూపొందించుకొని సమస్యల పరిష్కారం కోసం పోరాడుతామన్నారు. వినతిపత్రం అందించినవారిలో వర్ధన్నపేట మండలం మీసేవ నిర్వాహకులు నరేష్, రాంప్రసాద్, దేవరాజ్, ప్రదీప్, శ్రీకాంత్, నరేష్‌లు పాల్గొన్నారు.

అధికార పార్టీ నేతలకు ఓటమి భయం



నవతెలంగాణ-నెక్కొండ

అధికార పార్టీ నేతలకు ఓటమి భయం పట్టుకుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షు డు బక్కి అశోక్ పేర్కొన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ మండలంలో 963 మంది బీసీ బందు కోసం దరకాస్తు చేసుకోగా నామమాత్రంగా పార్టీ కార్యకర్తలకే మంజూరు చెయ్యడం సిగ్గుచేటన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏ సంక్షేమ పథకం అయినా ప్రజా సంక్షేమం కోసం ఉండాలే తప్ప సొంత పార్టీ కార్యకర్తల ఆర్థిక అభివద్ధి కోసం మాత్రమే ఏర్పాటు చేసినట్టు పథకాలను అమలు చేయడం సరైంది కాదన్నారు. ప్రజలు కట్టిన పన్నులను తమ ఇష్టారాజ్యంగా సొంత పార్టీ కార్యకర్తల లబ్ధికోసం పంచుతామంటే కాంగ్రెస్‌పార్టీ ఊరుకోదన్నారు. ప్రజా సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన పథకా లు పార్టీలకతీతంగా పక్షపాతం లేకుండా అందించాలని డిమాండ్ చేశారు. అధికా ర పార్టీ నాయకులకు ఓటమి భయం పట్టుకుందన్నారు. అమాయకపు ప్రజలను మభ్యపెట్టి పార్టీలో చేర్చుకుంటున్నారన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, ఓబీసీ సెల్ కార్యదర్శి రాచకొండ రఘు, మాజీ ఉపసర్పంచ్ కుసుమ చెన్నకేశవులు, యూత్ జిల్లా అధ్యక్షుడు బండి శివకుమార్, యూత్ మండల అధ్యక్షుడు రావుల మైపాల్ రెడ్డి, వార్డు సభ్యులు సింగం ప్రశాంత్, పోలిశెట్టి భాను ప్రకాష్, బానోత్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనకు చరమగీతం పాడాలి

నవతెలంగాణ-శాయంపేట

రాష్ట్రంలో పరిపాలన చేస్తున్న బిఆర్ఎస్ నియంత పాలనకు రానున్న ఎన్నికలలో ప్రజలే ఎన్నికలలో తగిన బుద్ధి చెప్పి చరమగీతం పాడాల ని కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు మారపల్లి కట్టయ్య అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం అయన విలేకరులతో మాట్లాడుతూ అధికారం తో సంబంధం లేకుండా ప్రజల కష్టసుఖాలలో పాలు పంచుకుంటూ, ప్రజల సమస్యలపై అలు పెరగని పోరాటం చేస్తున్న ప్రజా నాయకుడు గండ్ర సత్యనారాయణ రావు అని కొనియాడారు. రాబోయే ఎన్ని కల్లో ప్రజలందరూ జిఎస్ఆర్‌ను భారీ మెజారిటీ తో గెలిపించి అసెంబ్లీకి పంపాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ టికెట్ తో గెలిచిన ఎమ్మె ల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తన స్వార్థం కోసం పార్టీ ఫిరాయించాడని గుర్తు చేశారు.

గృహలక్ష్మికి దరఖాస్తుకు అవకాశం కల్పించాలి

నవతెలంగాణ-ఐనవోలు



ప్రభుత్వం గృహలక్ష్మీ పథకానికి దరఖాస్తు చేసుకోవడానికి పేదలకు మరోసారి అవకాశం కల్పించాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు తాహసిల్దార్ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో గృహలక్ష్మీ పథకం మొదటి విడత దరఖాస్తుదారులకు ప్రభుత్వం మూడు రోజులు దరఖాస్తుకు గడు ఇవ్వడంతో దరఖాస్తుదారులు కుల,నివాస ఆదాయ, ధృవపత్రాలు పొందసరికే సమయం ముగియడంతో పేద,నిరుపేద బడుగు బలహీన వర్గాలు ఇల్లు లేని పేదలు దరఖాస్తు చేసుకోవడంలో ఇబ్బందులు ఎదుర్కొని దరఖాస్తులు చేసుకోలేకపోయారన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ మాజీ కార్యదర్శి మార్నేని వెంకటేశ్వరరావు,జిల్లా నాయకులు రాయపురం సాంబయ్య, కూస చిరంజీవి రెడ్డి, తాళ్లపెల్లి వెంకటనారాయణ, కొత్తూరు సునీల్, సమ్మెటరాజు, ఎండి.రహీమ్ పాషా, రావుల రవి, యాకర సాంబయ్య, మండల ఎస్సి సెల్ ఉపాధ్యక్షులు బరిగేలా స్వామి పాల్గొన్నారు.

ఎల్‌పీఎస్ భూములను విక్రయించవద్దు

నవతెలంగాణ-వర్ధన్నపేట



భూమిలేని నిరుపేద దళిత రైతులకు ప్రభుత్వం కొనుగోలు చేసి పంపిణీ చేసిన భూములను కొనుగోలు చేసిన విక్రయించిన చట్టప్రకారం నేరమని తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట పట్టణంలోని ఎంఎంఆర్ గార్డెన్లో ఎస్సీ కార్పొరేషన్ భూముల పరిరక్షణ సమితి కన్వీనర్ జన్ను రాములు అధ్యక్షత నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నరసయ్య హాజరై మాట్లాడుతూ ఎస్సీ కార్పొరేషన్ ద్వారా నిరుపేద దళితులకు ప్రభుత్వం కొనుగోలు చేసి పంపిణీ చేసిన వ్యవసాయ భూములను అమ్మిన కొనుగోలు చేసిన చట్టం ప్రకారం నేరం కనుక దళితులు వ్యవసాయ భూములను ఇతరులకు అమ్మవద్దని ఇతరులు కూడా ఇలాంటి వ్యవసాయ భూములను కొనొద్దని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ అమ్మిన కొనుగోల్ను చేసి అట్టి భూములు చట్ట ప్రకారం చెల్లుబాటు కావన్నారు. ఈ కార్యక్రమంలో రెవల్యూషనరీ సోషలిస్టు పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి వల్లందాస్ కుమార్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జి ఈరెల్లి శ్రీనివాస్, తెలంగాణ అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షుడు కంచర్ల మహేష్, ఇలవెల్లి సురేందర్, తుళ్ళ అనిల్ మరుపట్ల అంజయ్య, గడ్డం కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి కరాటే పోటీలో కివి పబ్లిక్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-మట్టెవాడ



భారతదేశ జాతీయస్థాయి కరాటే పోటీలలో వరంగల్ జిల్లా కరీమాబాద్ ప్రాంతానికి చెందిన కివి పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. ఈనెల 20న మంచిర్యాల జిల్లా, మందమర్రి, అంగడి బజారు పద్మశాలి భవన్ ఫంక్షన్‌హాల్‌లో బిఎంఆర్ కరాటే డూ మార్షల్ ఆర్ట్స్ అకాడమీ మంచిర్యాల (బ్రాంచి) తెలంగాణ రాష్ట్రం వారు నిర్వహించిన భారత దేశ జాతీయ స్థాయి కరాటే పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను శుక్రవారం స్కూల్, యాజమానీ దాసి సతీష్ మూర్తి ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోటీలలో నాలుగు రాష్ట్రాలనుండి సుమారు 600 మంది విరద్యార్థిని, విద్యార్థులు పాల్గొనడం జరిగిందన్నారు. ఈ పోటీలలో వరంగల్ జిల్లా కు చెందిన తమ తమ విద్యార్థులు ఎస్.వరుణ్, బంగారు పథకం, బి.నీకేలేశ్వర్, ఎస్.సంజయ్ భరద్వాజ్, వి.సాయిచరణ్ లు సిల్వర్ పథకాలు సాధించి వరంగల్ ప్రతిష్ట, కివి పాఠశాల ప్రతిష్ఠను పెంచారని అన్నారు. కరాటే, బాక్సింగ్ కోచ్ అన్నదేవర ప్రవీణ్ బండారి సంతోష్, జి. వైష్ణవి వీరంతా స్కూల్ కు ప్రతిభ తెచ్చినందుకు గాను అభినందనలు తెలిపారని, రాష్ట్ర స్థాయిలోనే కాక జాతీయస్థాయిలో తమ పాఠశాల కు గుర్తింపు తెప్పించిన విద్యార్థులకు వారి తల్లి, దండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

బల్దియా హార్టికల్చర్ అధికారిగా రమేష్

నవతెలంగాణ-వరంగల్



బల్దియా హార్టికల్చర్ అధికారిగా బీ.రమేష్ నియమితులయ్యారు.ఈ సందర్భంగా ఆయన శుక్రవారం మేయర్ క్యాంప్ కార్యాలయంలో నగర మేయర్ గుండు సుధారాణిని మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈసందర్భంగా మేయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నర్సంపేట ఫారెస్ట్ రేంజ్ అధికారిగా విధులు నిర్వహించి ప్రస్తుతం బల్దియాలో హెచ్ఓగా నియామ కమయ్యారు.

మెప్మా టౌన్ ప్రాజెక్ట్ అధికారిగా రాజేష్ కుమార్

మెప్మా టౌన్ ప్రాజెక్ట్ అధికారి (టీపీఆర్ఓ)గా నియ మితులైన కోలా రాజేష్ కుమార్ శుక్రవారం మేయర్ క్యాంప్ కార్యాలయంలో నగర మేయర్ గుండు సుధారాణిని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.

కేసీఆర్, అరూరి చిత్ర పటాలకు పాలాభిషేకం

నవతెలంగాణ-వర్ధన్న పేట



వర్ధన్నపేట మున్సిపల్ కేంద్రంలో గల 5వ డివిజన్ లో దుబ్బ తండాలో ఇంటర్నల్ రోడ్స్ శిథిల అవస్థలో ఉన్నందున ఈ విషయాన్ని శాసన సభ్యులు అరూరి రమేష్ దృష్టికి తీసుకువెళ్లగా ఆ విషయమై సీసీ రోడ్స్, ట్రాన్స్‌ఫార్మర్ 15కేవి నుండి 25 కేవి ఇంప్రూవ్మెంట్, కరెంట్ స్థంబాలు , మిషన్ భగీరథ పైపులైన్ వేస్తానని హామీ ఇచ్చి వెంటనే పనులు ప్రారంభం చేస్తానని చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా కెసిఆర్, ఆరూరి రమేష్ లా చిత్ర పటాలకు తండా ప్రజలు స్వచందన్గా పాలభిషేకలు చేసి జిందాబాద్‌లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ మార్గం బిక్షపతి, మున్సిపల్ చైర్మన్ అంగోత్అరుణ, వైస్ చైర్మన్ కోమండ్ల ఏలేందర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తూల్ల కుమారస్వామి, పట్టణ అధ్యక్షుడు పులిశ్రీను, కౌన్సిలర్స్ బానోతు అనిత శ్రీను, తుమ్మల రవీందర్, సిలివేరు కుమారస్వామి, తుమ్మల యాకయ్య, అనిమిరెడ్డి శ్యామ్ సుందర్ రెడ్డి, అంగోతు బిక్షపతి, గోధుమల మధు, బుక్యా రామన్న కొండేటి.సంపత్, బుక్యా మైబల్లి, కంజార్ల రవి, కొండేటి మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన ఉద్యమనేత రహీమున్నిసా

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



తెలంగాణా ఉద్యమ నాయకురాలు రహీమున్నిసా బిఆర్ఎస్ పార్టీ కి రాజీనామా చేసి తన ముఖ్య అనుచరులతో శుక్రారం హన్మకొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మిర్జా అజీజుల్లా బేగ్ ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి వరంగల్ పార్లమెంట్ ఇంచార్జి రవీంద్ర ఉత్తంరావు దళ్వి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి రహీమున్నిసా తన ముఖ్య అనుచరులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. తెలంగాణా కోసం అహర్నిశలు కొట్లాడిన తెలంగాణా ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన రహీమున్నిసా పై 153 కేసులు ఉన్నాయి. తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణా కోసం కొట్లాడిన రహీమున్నిసా పై ఉన్న కేసుల్లో ఇప్పటి వరకు ఏఒక్క కేసుఎత్తేయలేదని, మైనార్టీలను, తెలంగాణా కోసం కొట్లాడిన ఉద్యమకారులను విస్మరించిందన్నారు. రహీమున్నిస్సాతో పాటు ముఖ్య అనుచరులైన నజీమా బేగం, నిజాముద్దీన్, సాబీర్,సమీర్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మహమ్మద్ ఆయుబ్, జిల్లా మైనారిటీ సెల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ అబ్దుల్ బాఖి, మైనారిటీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఇబ్రహీం, మైనారిటీ సెల్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమ్మద్ అజహర్ తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ జిల్లా నూతన కమిటీ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా





ఏఐఎస్ఎఫ్ సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గన్నీ ఎన్నుకున్నట్లు రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కసిరెడ్డి మణికంఠ రెడ్డిపుట్ట లక్ష్మణ్ లు తెలియజేశారు.జిల్లా అధ్యక్షులుగా ఊట్కూరి ప్రణీత్ గౌడ్,జిల్లా ప్రధాన కార్యదర్శిగా భాషబోయిన సంతోష్, జిల్లా ఉపాధ్యక్షులుగా వేల్పుల చరణ్‌యాదవ్, కసరబోయిన రవితేజ, మాచర్ల రాజు గౌడ్,జిల్లా సహాయ కార్యదర్శిగా కేసరి ఉపేందర్, కే.కుమారస్వామి జక్కుల భాను, జిల్లా సమితి సభ్యులుగా కే.కుశల్, జి.సంజయ్‌గాంధీ, కొల్లారి సాయి, ముంజ పూర్ణ, చిర్ర సాయిచంద్, ఎల్ లోకేష్మ, మహేష్, హరీష్, పవన్, బి.రంజిత్, కే.మనోహర్, లతోపాటు ఆఫీస్ బేరల్లో ఇద్దరు సభ్యులకు కో-ఆప్షన్ కౌన్సిల్లో ఇద్దరు సభ్యులకు కో-ఆప్షన్ ఇచ్చారు.

గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

నవతెలంగాణ-శాయంపేట



కేంద్రంలో, రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని గోవా రాష్ట్రం నవెలిం నియోజకవర్గ ఎమ్మెల్యే ఉల్లాస్ యశ్వంత్ తుయెంకర్ పిలుపునిచ్చారు. శాయంపేట మండల కేంద్రంలో కార్యక్రమ కోఆర్డినేటర్ తాటికొండ రవికిరణ్ అధ్వర్యంలో శుక్రవారం ఎస్‌వి కే కె ఫంక్షన్ హాల్లో బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇంచార్జీ, జిల్లా నాయకులు, ప్రజా ప్రతినిధుల కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీ ఉల్లాస్ తుయెంకర్ హాజరై మాట్లాడుతూ బూత్ స్థాయి నుంచి 25 సంవత్సరాలుగా బిజెపిలో పనిచేసి ఎమ్మెల్యేగా గెలిచి మీ ముందుకు వచ్చానని తెలిపారు. కార్యక్రమంలో రాయరాకుల మొగిలి, నరహరిశెట్టి రామకృష్ణ, కానుకుల నాగరాజు, ఉప్పు రాజు, సత్యనారాయణ, సీనియర్ నాయకులు గంగుల రమ ణారెడ్డి, కోడపాక స్వరూప, రమాదేవి, మల్లారెడ్డి, లడే శివ, సురేష్, చంద్రమోగిలి, సుమన్, నవీన్, భాస్కర్ రెడ్డి, చంద్రమౌళిలు పాల్గొన్నారు.

జనగామలో బీజేపీ నాయకుల ఆందోళన, అరెస్ట్

నవతెలంగాణ-జనగామ

బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ బీజేపీ శ్రేణులు జనగామ జిల్లా కేంద్రంలో ఆందోళన నిర్వహించారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ వద్ద ఆందోళన నిర్వహించి లోనికి ప్రవేశించేందుకు యత్నించారు. పరిస్థితిని గమనించిన పోలీసులు అప్పటికే కలెక్టరేట్ ప్రధాన ద్వారం ఎదుట ముండ్ల కంచతో అడ్డుకట్ట వేశారు. అక్కడనుండి హుటా హుటిన బీజేపీ శ్రేణులు స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కాంపు కార్యాలయాన్ని ముట్టడించేందుకు వెళ్లారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం గేటు వద్ద బైఠాయించి ఆందోళన చేశారు. వీరిని ఏసీపీ దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సిఐ శ్రీనివాస్ పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు బీఆర్ఎస్ ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేర్చాలని డిమాండ్ చేశారు. దళితులందరికీ దళిత బంధు, బీసీల అందరికీ రుణాలు, అవసరం ఉన్న పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు చౌడ రమేష్, శ్రీనివాస్, బుడుగుల రమేష్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం

మండల పార్టీ అధ్యక్షుడు రామ్ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మండల కాంగ్రెస్ పార్టీ సమావేశం శనివారం నిర్వహించబడుతుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామ్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం రోజున ఉదయం 10 గంటలకు తొర్రూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి బైక్ ర్యాలీ ఎల్‌వైఆర్ గార్డెన్ వరకు ఉంటుందని, అనంతరం 11గంటలకు ఎల్‌వైఆర్ గార్డెన్‌లో కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించబడుతుందని, ముఖ్య అతిధులుగా పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి హాజరవుతున్నారు. కావున ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు,బ్లాక్ ,మండల ముఖ్య నేతలు, ఎస్సీ సెల్, ఎస్టి సెల్ , బీసీ సెల్, మైనారిటీ సెల్, కిసాన్ సెల్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మండల అధ్యక్షులు,మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షులు, ఎంపీటీసీ లు, గ్రామ, మండల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు, కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.

కామన్ సర్వీస్ సెంటర్‌లలో...

అదనపు సర్వీసులు కల్పించాలి

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డు సామాన్యులకు బహుళ ప్రయోజనకరమైనదని ప్రజలు ప్రశంసిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం గతంలో ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన(పిఎంజెఏవై) పథకం పేరుతో కుటుంబానికి సంవత్సరానికి 5 లక్షల రూపాయల విలువ గల ఉచిత వైద్య ఆరోగ్య సేవలు అందించుటకు గాను ప్రతిపాదించినది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకం ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ పేరుతో అమలు చేయుచున్నది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆరోగ్యశ్రీ అమలు పరిచినప్పుడు రెండు లక్షల రూపాయల పరిమితి కలిగి ఉండేది. అదే స్కీమును ఇప్పుడు ఐదు లక్షల వరకు పరిమితిని పెంచి అమలు చేయుటకు రాష్ట్ర ప్రభుత్వం సన్నద్ధము చేయుచున్నది. ప్రస్తుతం రాష్ట్రంలో దాదాపు 90 లక్షల జనాభాకు ఇట్టి ఆరోగ్యశ్రీ కార్డుకు కేవైసీ చేయుటకు కామన్ సర్వీస్ సెంటర్ల ద్వారా అమలు చేయుటకు ప్రభుత్వము ఆదేశాలు జారీ చేసింది. గత కొన్ని సంవత్సరాల నుండి చత్తీస్గడ్, ఆంధ్రప్రదేశ్, గుజరాత్, ఝార్ఖండ్ వంటి రాష్ట్రాలు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన పథకంతో పాటు కామన్ సర్వీస్ సెంటర్ల ద్వారా జనన, మరణ ధ్రువీకరణ పత్రాలజారీ, భూమి రికార్డులు, విద్యుత్, మున్సిపాలిటీ, ఆర్టీసీ వంటి ఇతరత్రా అనేకమైన సర్వీసులను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు అందించుచున్నవి.అదేవిధంగా తెలంగాణలో కూడా అటువంటి సర్వీసులు అందించాలని ఆయా కామన్ సర్వీస్ సెంటర్ల నిర్వాహకులు కోరుతున్నారు.

కొమ్మూరిని కలిసిన కాంగ్రెస్ శ్రేణులు



నవతెలంగాణ-లింగాలఘనపురం

జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డిని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శివరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో లింగాలఘణపురం మండలం నేలపోగుల ఎంపీటీసీ, సంస్కృతిక సేన రాష్ట్ర కార్యదర్శి గుగ్గిల్ల నర్సయ్య శుక్రవారం శుభాకాంక్షలు తెలిపారు. వీరితోపాటు ఓబీసీ సెల్ సభ్యులు జోగురాజు యుత్ నాయకులు గైని ప్రవీణ్, ఆకుల సాయిప్రసాద్, కందగట్ల భాస్కర్, గోలనకొండ నాగరాజు, గుగ్గిల్ల ప్రభాకర్, మైల రాజు, పన్నీరు అరుణ్, నోముల సతీష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల సదస్సు విజయవంతం చేయండి : యాకేందర్

నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం తొర్రూరు మండల సదస్సు ఈనెల 27న స్థానిక హై స్కూల్ ఆవరణలో నిర్వహించబడుతుందని అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షుడు రాయిశెట్టి యాకేందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి సంఘం జిల్లా, రాష్ట్ర నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్న నేపథ్యంలో అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు, అంబేద్కర్ వాదులు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని రాయిశెట్టి యాకేందర్ కోరారు.

చంద్రయాన్-3 విజయం గర్వకారణం : విమల



నవతెలంగాణ-తొర్రూరు

చంద్రయాన్-3 విజయవంతం కావడం యావత్ భారత్ గర్వించదగ్గ విషయమని ధర్మశ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకురాలు ధరావత్ విమల అన్నారు. చంద్రయాన్-3 విజయవంతంగా ప్రయోగించిన ఇస్రో శాస్త్రవేత్తలను అభినందిస్తూ ధర్మ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ఇంటిగ్రేటెడ్ బాలికల వసతి గృహంలో సంబరాలు నిర్వహించారు. విమల కేక్ కట్ చేసి శాస్త్రవేత్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డెన్ వాణి, కస్తూర్బా ఉపాధ్యాయురాలు మణెమ్మ, ఏఎన్ఎం షాహినా, విద్యార్థులు పాల్గొన్నారు.

డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-నరసింహులపేట(మరిపెడ)

ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా మహబూబాబాద్ జిల్లాలోని మరిపెడలోని సెయింట్ ఆగస్టీన్ హై స్కూల్లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాట్లకై జిల్లా కలెక్టర్ శశాంక, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్‌తో కలిసి పరిశీలిచారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ డేవిడ్, అదనపు ఎస్పీ చెన్నయ్య ఆర్డీవో నరసింహారావ, తహసీల్దార్ సైదులు, ఎంపీడీవో ధన్సింగ్ తదితరులు ఉన్నారు.

మానవత్వం చాటుకున్న ఉపసర్పంచ్

నవతెలంగాణ-కొత్తగూడ

నిరుపేద వృద్ధురాలి పాడేమోసి దహన సంస్కారాలు నిర్వహించి తన మానవత్వాన్ని నిరూపించుకున్నాడు ఓ ఉపసర్పంచ్. వివరాల్లోకి వెళితే మండలంలోని నిరుపేద వృద్ధురాలు కట్ల కొమరమ్మ(70) మృతి చెందడంతో గ్రామస్తుల తో విషయం తెలుసుకున్న ఉపసర్పంచ్ ఉల్లెంగుల సురేష్ అన్నీ తానై దహన సంస్కారాలకు కావలసిన ఏర్పాట్లను దగ్గర ఉండి చేసి వృద్ధురాలి పాడేమోసి తన సేవా నిరతిని చాటుకున్నాడు. గ్రామస్తులు ఉపసర్పంచ్‌ను నిరంతరం గ్రామస్తులకు సహాయ సహకారాలు అందిస్తూ ఉండాలని అభినందించారు.

గుర్తు తెలియని వృద్ధుడు ఆత్మహత్య

నవతెలంగాణ-గార్ల

గుర్తు తెలియని రైలు క్రింద పడి వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన గార్ల-గుండ్రాతి మడుగు రైల్వే స్టేషను మధ్యలో కిలోమీటర్ నెంబర్ 455/9-11 వద్ద రాంపురం సమీపంలో శుక్రవారం చోటు చేసుకుంది.డోర్నకల్ రైల్వే పోలీసు అధికారి కె.శ్రీ కాంత్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రాంపురం గ్రామానికి చెందిన సంగు మంగళగిరి(83) అనే వృద్ధుడు గత రెండు సంవత్సరాల క్రితం నుండి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ గుర్తుతెలియని రైలు క్రింద కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. డిప్యూటీ ఎస్ఎస్ మహ-బాద్ రైల్వే అధికారుల సమాచారం మేరకు జీఆర్పి పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ మార్చురీకి తరలించి నట్లు రైల్వే ఎస్సై శ్రీ కాంత్ తెలిపారు.

ఛలో కోకాపేట పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-బచ్చన్నపేట

రాష్ట్ర ఉపాధ్యక్షులు మాడిశెట్టి కష్టమూర్తి ముత్తినేని ఉపేందర్ జిల్లా గౌరవ సలహాదారుడు బోడ కుంటి మల్లయ్య చేతుల మీదుగా శుక్రవారం జిల్లా కేంద్రంలో చలో కోకాపేట పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోకాపేటలో ఈ ఆదివారం జరుగుతున్న పెరికకుల ఆత్మగౌరవ భవన నిర్మాణ భూమి పూజ కార్యక్రమం విజయవంతం కావాలని హాజరైన పెటిక కుల బంధువుల సమక్షంలో ఛలో కోకాపేట పోస్టర్ ఆవిష్కరణ చేసి రాష్ట్ర సంఘ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆత్మగౌరవ భవన నిర్మాణంలో మనం ప్రాంతం వారి భాగస్వామ్యం తప్పనిసరిగా ఉండాలని, రాజకీయాల్లో మన పార్టీ మనకుల భాగస్వామ్యం లేకుండా అయిందని రాష్ట్ర సంఘం దీనిపై పోరాడాలన్నారు. మినీ మహాగర్జనలో ఈ జిల్లా వాసులంతా పాల్గొనాలని ఆ హ్వానించారు. జనగామ జిల్లా పెరిక సంఘం అధ్యక్షుడు ముత్తిని రమణ మాట్లాడుతూ మన జిల్లా నుండి ఆత్మగౌరవ భావన నిర్మాణ భూమి పూజకు భారీగా తరలి వెళ్దామన్నారు.ఈ కార్యక్రమంలో పెరిక సంఘం కార్యనిర్వహణ కార్యదర్శి సందెల బాలసిద్దులు, యూత్ అధ్యక్షులు మల్యాల హరినాథ్,ఆర్థిక కార్యదర్శి సుంకరి దిలీప్, గ్రామ అధ్యక్షుడు మంచాల వెంకటయ్య, రాష్ట్ర కార్యదర్శి కానుగంటి బాలచందర్, బోడ కుంటి తుకారాం, గుండ నాగరాజ్, పెద్దన్న పాల్గొన్నారు.

రెడ్యా గెలుపొందడం ఖాయం : సర్పంచ్ యాదలక్ష్మి

నవతెలంగాణ-నరసింహులపేట

సీఎం కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల జాబితాను ప్రకటించడంతో డోర్నకల్ శాసనసభ్యుడు డిఎస్ రెడ్యానాయక్ డోర్నకల్ నియోజకవర్గంలో అధిక మెజార్టీ 40 వేల ఓట్లతో గెలుపు ఖాయమని పడమటి గూడెం గ్రామ సర్పంచ్ జొన్న గడ్డ యాదలక్ష్మి అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో శాసనసభ్యుడు రెడ్యా నాయక్ గెలుపొందడం ఖాయమని, ముచ్చటకు మూడోసారి బీఆర్ఎస్ అధికారంలో వస్తుందని ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని డిఎస్ రెడ్యా డోర్నకల్ నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదంతో గెలుపొంది మంత్రి పదవి చేయడం ఖాయమని ఆమెధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ని గెలిపిస్తాయన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు











నవతెలంగాణ-మహబూబాబాద్

అభివృద్ధిని ఆదరించాలని బీఆర్ఎస్‌ను బలోపేతం చేయాలని రాబోయే ఎన్నికల్లో సీఎం కేసీఆర్‌ను మరోసారి గెలిపించాలని ఎమ్మెల్యే భానోత్ శంకర్ నాయక్ పిలుపు నిచ్చారు. శుక్రవారం మహబూబాబాద్‌లో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేసముద్రము మండలం కాట్రపల్లి, కల్వల గ్రామానికి చెందిన 200 మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరారు. ఎమ్మెల్యే స్వాగతం పలికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

ఇనుగుర్తి : ఇనుగుర్తి మండలం చిన్ననాగారం గ్రామానికి చెందిన బోశెట్టి రాజు శుక్రవారం బీజేపీ పార్టీ నుండి బీఆర్ఎస్ పార్టీలోకి చేరడం జరిగింది. ఈ సందర్భంగా మహబూబాబాద్ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అలాగే మన మహబూబాబాద్ ప్రాంతంలో ఎమ్మెల్యే శంకర్ నాయక్ చేస్తున్న అభివృద్ధిని చూసి రాబోయే ఎన్నికల్లో శంకర్ నాయకును అధిక మెజార్టీతో గెలిపించేందుకు తన వంతు బాధ్యతగా పనిచేస్తామని ఎమ్మెల్యేకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ కసనబోయిన విజయ్ యాదవ్, చిన్న నాగారం సర్పంచ్ గాయ జైపాల్ రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు మద్దెల సుధాకర్, రైతు కోఆర్డినేటర్ బైరు కొమురయ్య, చెడుపాక యాకోబు, భద్రయ్య, కరుణాకర్, యాదగిరి, వెంకన్న, దర్గయ్య, యాకయ్య పాల్గొన్నారు

కొత్తగూడ : రానున్న ఎన్నికల్లో ములుగు గడ్డమీద బడే నాగజ్యోతక్క నాయకత్వంలో గులాబీ జెండా ఎగరబోతుందని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కొమ్మనబోయిన వేణు అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓటాయి కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు దయ్యాల నరేష్, దగ్గు నరసయ్య, దయ్యాల రాజు, బుడిమ రాజు, మండల ప్రమీల, దయ్యాల రేణుక, దయ్యాల రాజయ్య, మురళిలతోపాటు సుమారు 20 మంది కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్‌లో చేరారు. మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ఆవరణలో కార్యకర్తలకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధికార ప్రతినిధి భానోత్ జవహర్ లాల్ నెహ్రూ,మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ చింత అనిల్, మండల పార్టీ నాయకులు మాజీ ఎంపిటిసి బంగారి నారాయణ, భానోత్ వీరన్న, బీఆర్ఎస్ ఉద్యోగ సంఘం రాష్ట్ర నాయకులు ఈసం స్వామి, వల్లెపు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : మండలంలో కాట్రపల్లి, కల్వల గ్రామానికి చెందిన వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సమక్షంలో మహబూబాబాద్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో భారాస పార్టీలో చేరారు. ఎమ్మెల్యే శంకర్ నాయక్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దాదాపు 200 మంది కాంగ్రెస్, ఇతర పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారని వారిని కంటికి రెప్పల కాపాడుకుంటానని, వివిధ గ్రామాల్లో ఉన్న వివిధ పార్టీల నాయకులు త్వరలో బీఆర్ఎస్ పార్టీలోకి రాబోతున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం జెడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్, కేసముద్రం మండల పరిషత్ వైస్ చైర్మన్ రావుల నవీన్ రెడ్డి, కమటం శ్రీనివాస్, కాట్రపల్లి గ్రామ సర్పంచ్ జల్లె సైదమ్మ- రవీందర్, గ్రామ శాఖ అధ్యక్షులు గుడ్ల శ్రీనివాస్, ఇంటికన్నె గ్రామ సర్పంచ్ గణపారపు సరిత రమేష్, పెద్దగోని వెంకటేశ్వర్లు, యాకూబ్, జితేందర్ గౌడ్ ప్రజా ప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

దేవరుప్పుల : బీఆర్ఎస్ పార్టీ జిల్లా యువజన నాయకులు ప్రముఖ సామాజికవేత్త బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో ధరావత్ తండా గోప్య నాయక్ తండా గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు 50 మంది పెద్ద ఎత్తున శుక్రవారం హైదరాబాదులోని మంత్రుల నివాసంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. మంత్రి వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలకుర్తిలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేస్తున్న అభివృద్ధిని చూసి ఆకర్షితులై కాంగ్రెస్ వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరినవారిలో బానోత్ జగన్,యూత్ అధ్యక్షుడు కాంగ్రెస్ గ్రామ పార్టీ మాజీ అధ్యక్షుడు ధరావత్ కీమా నాయక్, బానోత్ సురేష్, బానోత్ అశోక్, జి.అశోక్, ఏ.సిద్ధు, ఏ గౌతం, రాజు, స్వామి, రమేష్, సోమన్న ఉన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్, మండల సమన్వయకర్త పల్లె సుందర్ రాంరెడ్డి, సర్పంచ్ బానోత్ గేమా నాయక్, గ్రామ అధ్యక్షుడు దేవా నాయక్ మండల యువజన నాయకులు చంద్రగిరి సంపత్ గౌడ్, జోగు శ్రీశైలం పార్టీ ముఖ్య నాయకులు ఉన్నారు.



అసంఘటిత రంగ కార్మిక హక్కుల కోసం పోరాడుదాం : ఐఎఫ్‌టీయూ

నవతెలంగాణ-బయ్యారం

ఐఎఫ్‌టీయూ జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం మండలంలోని వెంకట్రాంపురంలో దొరన్న స్మారక భవనంలో ఆగస్టు 29న ఛలో హైదరాబాద్ మహా ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం గోడ పత్రికలను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఐఎఫ్‌టీయూ మహబూబాద్ జిల్లా సహాయ కార్యదర్శి రాసమల్ల ఉప్పలయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాల నిర్వహించాలని పిలుపు నిచ్చారు. అందులో భాగంగానే హైదరాబాదులో ఆగస్టు 29న జరిగే మహా ధర్నాకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ప్రభుత్వాలు కనీస వేతనాల చట్టాన్ని కూడా అమలు చేయకుండా కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఉద్యోగ భద్రత లేక ఉపాధి లేక కార్మికులు వీధుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలను సవరణ పేరుతో నాలుగు కోడ్‌లుగా విభజించి హక్కులను హరించి వేస్తున్నారని, ఈ విధానాలకు వ్యతిరేకంగా కార్మిక వర్గం మిలిటెంట్ పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో ఐఎఫ్టియు హమాలీ యూనియన్ జిల్లా నాయకులు నందగిరి సత్యం, కుషిని వెంకన్న, వై వెంకటేష్, ఆటో యూనియన్ జిల్లా నాయకులు అత్తునూరి వీరన్న, ఆటో యూనియన్ మండల నాయకులు పేరం సత్యం, దుబ్బాకుల ఉపేందర్, భూక్య బిచ్చు, అత్తునూరి ప్రభాకర్ పాల్గొన్నారు.

ప్రతి రైతు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి

నవతెలంగాణ-కొత్తగూడ

ప్రతి రైతు వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ వ్యవసాయంలో అధిక లాభాలను పొందాలని జిల్లా వ్యవసాయ అధికారి చత్రు నాయక్ అన్నారు. శుక్రవారం మండలంలోని గ్రామంలోని వివిధ పంటలలో క్షేత్ర సందర్శన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు చేసే పంటల వివరాలను ఏఈఓలకు అందజేయాలన్నారు. అనంతరం ఏఈఓలు చేస్తున్న పంటల నమోదు సర్వేలను పరిశీలించారు.ఆయన వెంట ఏఈఓ రాజు, రైతులు శ్రీరాములు, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

మండల కమిటీని విజయవంతం చేయండి

నవతెలంగాణ-బచ్చన్నపేట

బచ్చన్నపేట మండలంలో ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ మండల కమిటీని రేపు 27న శ్రీనివాస గార్డెన్‌లో జరగబోయే మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి, మహాజన సోషలిస్ట్ పార్టీ మండల కమిటీలను వేయడానికి బచ్చన్నపేట మండలంలోని గ్రామాల నుండి ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీల వర్గాల బహుజనులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బచ్చన్నపేట మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జి కొంపెల్లి అంబేద్కర్ మాదిగ పిలుపు నిచ్చారు. బిజెపి అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఎస్సీ ఏబిసిడి వర్గీకరణ చేస్తామని మాట ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం మోడీ మాట తప్పి మాదిగలను మోసం చేసేడని కేంద్ర ప్రభుత్వం పై మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కో ఇన్చార్జి జనగామ జిల్లా అల్వాల నర్సింగరావు మాదిగ, ఎంఎస్పి మండల కో ఇంచార్జ్ ఆల్వాల రాజు, మాదిగ మాజీ మండల అధ్యక్షులు అల్వాల అనిల్ మాదిగ, నల్ల అంజయ్య మాదిగ, మాజీ సర్పంచ్ గంధమల్ల ఇస్తారి, ముంచన పల్లి కుమార్ మాదిగ, లక్ష్మణ్, ఎండీ.యు న్నిస్ తదితరులు పాల్గొన్నారు.

మీసేవ నిర్వాహకుల సమస్యలు పరిష్కరించండి

తహసీల్దార్ వినోద్ కుమార్‌కు వినతిపత్రం అందజేత

నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్రవ్యాప్తంగా మీసేవ నిర్వహిస్తున్న నిర్వాహకులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని వారి సమస్యలు పరిష్కరించాలని మీసేవ తెలంగాణ రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర నాయకులు అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి కోరారు. మీసేవ సమస్యలపై తెలంగాణ రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు శుక్రవారం మహబూబాబాద్ జిల్లా తొర్రుర్ మండలం మీసేవ నిర్వాహకులు అందరూ కలిసి స్థానిక తహసిల్దార్ వినోద్ కుమార్‌కి మీ సేవ యొక్క సమస్యల పైన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మీ సేవ జేఏసీ రాష్ట్ర నాయకులు అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ అనేక రకాల సమస్యలతో మీసేవ నిర్వాహకులు సతమవుతున్నామని గత పది సంవత్సరాల నుంచి కమిషన్లు పెంచలేదని, షాపుల కిరాయిలు, కరెంట్ బిల్లులు, ఇంటర్నెట్ బిల్లులు పెరిగినా కూడా మీసేవ కమిషన్లు పెంచకపోవడం బాధాకరమన్నారు. స్టేషనరీ ధరలు కూడా విపరీతంగా పెరిగాయని, అనేక రకాల సర్వీస్‌లు పహనీ నకల్, ఆర్ఓఆర్, 1బిలు మీసేవ నుంచి తొలగించడం జరిగిందన్నారు. ఈవిషయాల పైన మీ సేవ నిర్వాహకులకు న్యాయం చేయవలసిందిగా, గతంలో ఇచ్చిన హామీ ప్రకారం కమీషన్లు పెంచి మీసేవ నిర్వాహకులకు కనీస సౌకర్యాలు అయినటువంటి హెల్త్ ఇన్సూరెన్స్, కరెంటు బిల్లు ఉచితంగా ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని మీసేవ జాయింట్ యాక్షన్ కమిటీ తరపున కోరమన్నారు. ఈ కార్యక్రమంలో మూల చంద్రశేఖర్, మాచర్ల అరవింద్, అజాస్, ప్రవీణ్ రెడ్డి, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా శ్రావణ మహాలక్ష్మి వేడుకలు









నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్‌లో శ్రావణ శుక్రవారం మహాలక్ష్మీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం మహబూబాబాద్‌లో 23వ వార్డు కౌన్సిలర్ మారినేని శ్రీదేవి రఘు ఇంట్లో శ్రావణ మహాలక్ష్మి పూజ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రావణ మహాలక్ష్మి విగ్రహాన్ని ఘనంగా అలంకరించి పిండి వంటలు పంచభక్ష పరమాణాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ సతీమణి డాక్టర్ సీత మహాలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి సతీమణి డాక్టర్ సౌజన్య, బంధుమిత్రులు పాల్గొన్నారు.

చిన్నగూడూరు : శ్రావణమాసం రెండో శుక్రవారం సందర్భంగా పలు దేవాలయాలు, నివాసాల్లో మహిళలు వరలక్ష్మి వ్రతాలను మండల వ్యాప్తంగా ఆయా గ్రామాలలో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు.అనంతరంవాయినాలు ఇచ్చు పుచ్చుకున్నారు.

నరసింహులపేట : పసుపు కుంకుమలు, ఆయురారోగ్యాలు ప్రసాధించి కోరిన కోరికలు తీర్చి చల్లంగా చూడమ్మ వరాలు ఇచ్చే వరలక్ష్మి తల్లి అంటూ మండల కేంద్రంలోని శివాలయంలో శుక్రవారం మహిళలు యువతులు పవిత్ర హదయాలతో భక్తి భావంతో సామూహికంగా వరలక్ష్మి దేవి వ్రతాలు, కుంకుమ పూజలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి సామూహిక వరలక్ష్మి వ్రతాలు చేపట్టడంతో ఆలయ ప్రాంతం భక్తులతో సందడిగా మారింది. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు దేవేందర్ శర్మ, వివిధ గ్రామాల మహిళలు పాల్గొన్నారు.

ఇనుగుర్తి : శుక్రవారం రోజున వరలక్ష్మి వ్రతం పర్వదినం సందర్భంగా ఇనుగుర్తి గ్రామంలోని లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో లక్ష్మి దేవి అమ్మవారికి సామూహిక లక్ష్మీ పూజ కార్యక్రమం జరిపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు, తదితరులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు తిరునాహరి కృష్ణమాచార్యులు మాట్లాడుతూ వరాలిచ్చే తల్లి వరలక్ష్మి ఈ సందర్భంగా శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం లేదా రెండో శుక్రవారం నాడు వరలక్ష్మీ వ్రతాన్ని జరుపుకుంటారు. మహిళలు దీర్ఘకాలం సుమంగళీగా ఉండేందుకు ఈ వ్రతం ఆచరించడం తప్పనిసరి.

నేటి నుండి బూత్ స్థాయిలో స్పెషల్ డ్రైవ్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఆదేశాల మేరకు ఈనెల 26 నుండి 4 రోజుల పాటు జనగామ నియోజకవర్గ వ్యాప్తంగా బూత్ లెవెల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఎలక్టోల్ రిజిస్ట్రేషన్ అధికారి, స్థానిక ఆర్డిఓ మురళీకష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఈ నెల 26, 27, వచ్చే నెల 2, 3 తేదీల్లో నిర్వహించే ఈ ప్రత్యేక డ్రైవ్ లో 01-01-2023 నాటికి 18 సంవత్సరాలు పైబడిన వారందరూ ఫారం 6 ద్వారా ఓటర్‌గా నమోదు చేసుకోవాలని, ఫామ్ 7 ద్వారా ద్వారా తొలగింపులు, 7 ఫామ్ 8 ద్వారా మార్పులు చేసుకోవాలని, నియోజకవర్గంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఆమ్ ఆద్మీ పార్టీ మహబూబాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి కన్వీనర్‌గా గుగులోతు గణేష్

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ఆమ్ ఆద్మీ పార్టీ మహబూబాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి కన్వీనర్‌గా గుగులోతు గణేష్ ని నియమించినట్లు ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు శోభన్ బాబు తెలిపారు. శోభన్ బాబు భూక్య వారి స్వగృహం అయ్యగారి పల్లెలో మర్యాదపూర్వకంగా కలిసి కేసముద్రం మండలంలో బైక్ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసిన గుగులోతు గణేష్ మాట్లాడుతూ మహబూబాబాద్ నియోజకవర్గంలో ఆమ్ ఆద్మీ పార్టీని బలోపేతం చేయడానికి అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు. అరవింద్ కేజ్రీవాల్ ఆమ్ ఆద్మీ పార్టీ అందిస్తున్నటువంటి సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లి ప్రచారం చేస్తానని తెలిపారు. యువత రాజకీయాల్లోకి రావాలని యువకులలో చైతన్యం వచ్చి యువకులే పాలన చేసే దిశగా అడుగులు వేయాలని, ఆమ్ ఆద్మీ పార్టీ నేడు ఒక జాతీయ పార్టీ అని అతి తక్కువ కాలంలో జాతీయ పార్టీగా ఎదిగిందని వారు అన్నారు. తనపై ఎంతో నమ్మకంగా ఈ బాధ్యతలు అప్పజెప్పినందుకు తన బాధ్య తను సక్రమంగా నిర్వహిస్తానని అన్నారు. తన ఎన్నికకు సహకరించిన ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్యా శోభన్ బాబుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆమ్‌ఆద్మీ పార్టీ విద్యార్థి విభాగం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు సురేష్ బాబు, జిల్లా నాయకులు శరత్ నాయక్, నల్లకుంట రాజేంద్ర పటేల్, ధరావత్ హరీష్, మాలోతు హర్షత్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్ జాబితా పరిశీలనలో...

సమగ్ర అవగాహన ఉండాలి : కలెక్టర్ శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్

ఓటర్ జాబితా పరిశీలనను పూర్తి అవగాహనతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. శుక్రవారం ఐ.డి.ఓ.సి.లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఓటర్ల జాబితా పరిశీలన అవగాహన కార్యక్రమాన్ని బి.ఎల్.ఓ.లతో ఒక రోజు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వంద సంవత్సరాలు నిండిన వారు 80 మంది ఉన్నారని నివేదిక చెబుతున్నదని మరికొన్ని పోలింగ్ కేంద్రాలలో 18 సంవత్సరముల వాళ్ల ఓటర్ నమోదు శాతం తక్కువగా ఉండటం జరిగిందని అదేవిధంగా పోలింగ్ కేంద్రానికి రెండు శాతం దివ్యాంగులు ఉండాలని అందుకో పెన్షన్ డేటా పరిశీలించాలని మృతుల వివరాలు తగిన ఆధారాలు లేక తొలగించకపోవడం వంటివి సరి చేసేందుకు సమగ్ర దర్యాప్తు చేపట్టాలన్నారు. కొత్తగా వివాహాలు చేసుకుని వచ్చిన వారికి వెంటనే ఫామ్ సిక్స్ ఇవ్వరాదని గతంలో ఓటు హక్కు ఉన్నదా లేదా ఉంటే ఎక్కడ ఉన్నది అన్నది పరిశీలించుకోవాలన్నారు ఎక్కడ ఓటు లేని పక్షంలోనే ఫారం 6 ద్వారా ఓటు హక్కు కల్పించాలన్నారు.ఈ వర్క్ షాప్‌లో అదనపు కలెక్టర్ డేవిడ్, డిఆర్‌డిఓ సన్యాసయ్య, ఆర్డీవోలు అలివేలు, నరసింహారావు, తహసిల్దార్లు, అధికారులు బిఎల్వోలు తదితరులు పాల్గొన్నారు.

శాసనసభ ఎన్నికల నిర్వహణకు ముందస్తు పరిశీలన

శాసనసభ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లకై ముందస్తు పరిశీలన చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో మహబూబాబాద్ నియోజక వర్గ ఎన్నికలకు కావాల్సిన స్ట్రాంగ్ రూమ్, కౌన్టింగ్, భద్రత ఏర్పాట్లను పరిశీలించేందుకు అధికారులు సిబ్బందితో టి.ఎస్.డబ్ల్యూ. ఆర్.జె.సి. గురుకులంలో జిల్లా ఎస్పీ, కలెక్టర్‌లు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్కూల్ ఇంచార్జ్ ఉపాధ్యాయులు విజయ కుమారితో మాట్లాడారు. వసతుల కల్పనను అడిగి తెలుసుకున్నారు. డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ఏర్పాట్లు చేపడుతున్నందున సహకరించాలన్నారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్‌తో కలిసి పాఠశాలను సందర్శిస్తూ భద్రత ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ శశాంక పరిశీలించారు.

గృహలక్ష్మీ డాటా ఎంట్రీ తనిఖీ

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండల కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయంలో గృహలక్ష్మి డాటా ఎంట్రీని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి అనిల్ కుమార్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వీరి వెంట ఎంపీడీవో సురేందర్, ఎంపీవో మల్లికార్జున్ ఉన్నారు. అనంతరం బండ్లగూడెం గ్రామంలో కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో మొక్కలు నా టే ప్రదేశంను పరిశీలించారు.

మృతుని కుటుంబానికి పరామర్శ...

మండలం కుందారం గ్రామానికి చెందిన బూత్ అధ్యక్షులు కొమ్మురాజు సందీప్ తండ్రి కొమ్మురాజు పరుశరాములు నిన్న మృతి చెందారు. శుక్రవారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదాసు వెంకటేష్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఐదువేల రూపాయల ఆర్థిక సాయం అందచేశారు.వారితో పాటు మండల పార్టీ అధ్యక్షులు గొరిగె సంపత్, యువ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు ప్రజ్ఞాపూర్ ఆంజనేయులు, నల్ల బాబు రావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో వార్డు మెంబర్ చేరిక



నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

మండలంలోని ఫతేపురంలో వార్డు సభ్యులు కసర బోయిన మౌనిక సూరి బాబు శుక్రవారం మండల పార్టీ అధ్యక్షులు రామ్‌రెడ్డి సమక్షంలో నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి హనుమాన్ల ఝాన్సీరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ పాలకుర్తిలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరేవేయడానికి కార్యకర్తలు అందరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మేకల కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.





జెడ్పీ చైర్‌పర్సన్‌ను కలిసిన అంగరక్షకులు

నవతెలంగాణ-ములుగు

ములుగు జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతికి అంగరక్షకులను ఏర్పాటు చేస్తూ పోలీసు శాఖ వారు ఉత్తర్వులు జారీ చేయడంతో శుక్రవారం వారు విధుల్లో చేరారు. అందులో భాగంగా వారు ఆమెను ములుగు జిల్లా కేంద్రం లోని స్వగృహం లో కలిసి ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈమేరకు జడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ తనను కంటికి రెప్పలా కాపాడుతూ ప్రజల మన్ననలు పొందుతూ తన వద్దకు వివిధ సమస్యలపై వచ్చే ప్రజలకు, తనకు అనుసంధాన కర్తలుగా ఉంటూ మంచి పేరు తీసుకు రావాలని ఆమె సూచించారు.



మంథని కాంగ్రెస్ టికెట్ కోసం సీనియర్ జర్నలిస్టు దరఖాస్తు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

కాంగ్రెస్ పార్టీ మంథని ఎమ్మెల్యే టికెట్ కోసం సీనియర్ జర్నలిస్ట్ ఎస్ ప్రమోద్‌కుమార్ శుక్రవారం గాంధీ భవన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. తన తండ్రి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనడంతోపాటు ఇంటి పేరే కాంగ్రెస్‌గా మారి పోయిన తనకు కాంగ్రెస్ పార్టీ అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు.

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-కాటారం

రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని 18 సంవ త్సరాలు పూర్తయిన ప్రతి యువత తన పేరును ఓటరు జాబితాలో నమోదు చేసుకోవాలని కాటారం తహసీల్దార్ నాగరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కమిషన్ వారిచే ఈనెల 26, 27 తేదీల్లో ప్రత్యేక ఓటర్ నమోదు కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఓటరు నమోదు దరఖాస్తులు పోలింగ్ ప్రాంతం బీఎల్ఓలో గానీ, తహసీల్ధార్ కార్యాలయంలోగానీ నమోదు చేసుకోవాలని తెలిపారు.

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చేయూత

నవతెలంగాణ-ములుగు



ములుగు మండల పొట్లాపూర్ గ్రామంలోని బానోత్ కేశా పూరిల్లు ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల దగ్ధమైంది. శుక్రవారం బాధిత కుటుంబానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అండగా నిలిచింది. సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీనివాస్, జిల్లా పాలక మండలి సభ్యుడు కొట్టె రాజిరెడ్డి తార్పాలిన్, కిచెన్ సెట్, రగ్గు, దాతల సహాయ, సహకారాలతో బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. రెడ్ క్రాస్ సొసైటీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా పొట్లాపూర్ సర్పంచ్ అంకిరెడ్డి మాట్లాడుతూ... ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ములుగు జిల్లా శాఖ వారు సుమారు రూ.13000 విలువైన సామాగ్రి అందచేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ములుగు జిల్లా వైస్ చైర్మన్ గంగిశెట్టీ శ్రీనివాస్, జిల్లా పాలకమండలి సభ్యుడు కొట్టే రాజిరెడ్డి, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వాలంటీర్ ముప్ప భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

నాయి బ్రాహ్మణ నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-మహాదేవ్‌పూర్



మహాదేవపూర్ మండలం నాయి బ్రాహ్మణ నూతన కార్యవర్గ సంఘాన్ని జిల్లా నాయకుల ఆధ్వర్యంలో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా దాగం సంతోష్‌కుమార్. గౌరవ అధ్యక్షునిగా మంథని రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా నిట్టూరి రాకేష్, ఉపాధ్యక్షుడిగా దామరకుంట శ్రీను, చిట్యాల మారుతి దడిగల రామకృష్ణ, కోశాధికారిగా మురహరి రాజేందల్, సహాయ కార్యదర్శిగా దామరకుంట నవీన్, అడ్డూరి స్వామి, నిట్టూరి నగేష్, గౌరవ సలహాదారు మంథని వెంకటయ్య, దడిగల రాజయ్య, దాగం బాబు, మండల యువజన కమిటీ అధ్యక్షులుగా దాగం కృష్ణమోహన్, ప్రధాన కార్యదర్శిగా బంధువుల సంతోష్, కోశాధికారిగా బంధువుల రామకృష్ణ ఉపాధ్యక్షులుగా నిట్టూరి సాయికిరణ్ కార్యవర్గ సభ్యులుగా అడ్డూరి శ్రావణ్, దడగల పవన్, నిట్టూరి మహేష్, దడుగల అజయ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన అధ్యక్షుడు దాగం సంతోష్ కుమార్ మాట్లాడుతూ సంఘం బలోపేతం చేయడానికి, సభ్యుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మాదాసు రాజశేఖర్ జిల్లా ఉపాధ్యక్షులు అడ్డూరి కిష్టయ్య రాచకొండ చలపతి సహాయ కార్యదర్శి భాగం మల్లేష్ సలహాదారులు దాగం బాపు తో పాటు పలువురు పాల్గొన్నారు.



వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ-ములుగు

ఆపత్కాలంలో ఆదుకోవడంలో ఉన్న సంతృప్తి, ఆపదలో పరామర్శించడంలో ఉన్న ఆనందం గొప్పదని రిలయబుల్ ట్రస్ట్ చైర్మన్ సత్య నాదం అన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు సర్వం కోల్పోయి ఆపన్న హస్తం కోసం ఎదురు చూస్తున్న ఊరట్టం, కొత్తూరు, కన్నెపల్లి, జంగాలపల్లి ఎస్సీ కాలనీ, కొత్త నాగారం గ్రామాలలోని 200 కుటుంబాలకు రిలయబుల్ ట్రస్ట్(హైదరాబాద్) ఆధ్వర్యంలో శుక్రవారం ఉచితంగా 15 రోజులకు సరిపడా నిత్యవసర ధాన్యాలు, నూనె, వంట పాత్రలు, బట్టలు, చెప్పులు పంపిణీ చేశారు. అనంతరం జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ ఈపి ప్రేమలత మాట్లాడుతూ వరద బాధితులకు అవసరమైన వస్తువులు అందించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రిలయబుల్ ట్రస్ట్ రవి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ బదిలీలు, పదోన్నతులు చేపట్టాలి

నవతెలంగాణ-ములుగు



రాష్ట్రోపాధ్యాయ సంఘం ఏటూర్‌నాగారం మండల అత్యవసర కార్యవర్గ సమావేశం శుక్రవారం ఏటూర్‌నాగారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఎస్‌టీయూ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మంచర్ల వీరభద్రం, వాంకుడోత్ రాంబాబు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యా వ్యవస్థపై నిర్లక్ష్య ధోరణి అవలంభిస్తున్నదని అన్నారు. ఉపాధ్యాయుల బకా యిలను దీర్ఘకాలికంగా చెల్లించకుండా వారిని ఆర్థికంగా దోచుకోవడం సరికాదన్నారు. ఉపాధ్యాయుల పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. బదిలీలు, పదోన్నతులపై కొనసాగుతున్న కోర్టు కేసులను పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని, బదిలీలు పదోన్నతులు చేపట్టి రాష్ట్రంలో ఉన్న మొత్తం ఉపాధ్యాయ ఖాళీలను డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందే పీఆర్సీ కమిటీ వేసి ఐఆర్ ప్రకటించాలని, పెండింగ్ డిఏ లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల అసోసియేట్ అధ్యక్షులు అడప రాజేందల్, జిల్లా సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ ఎస్సీ నాయుడు, ఉపాధ్యాయులు, ఎస్‌టీయూ జిల్లా నాయకులు ఉట్లూరి రాంబాబు పోతు రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

దళిత డిక్లరేషన్ సభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

దళితబంధు పేరుతో తెలంగాణ ప్రభుత్వం దళితులను మోసం చేసే విధానాన్ని ప్రజల్లో ఎండగడుతూ.. రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా దళితుల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమ పథకాల ఎస్సీ డిక్లరేషన్ బహిరంగ సభ నేడు సాయంత్రం 4 గంటలకు చేవెళ్లలోని కేవీఆర్ గ్రౌండ్స్‌లో ఉంటుందని కాంగ్రెస్ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దండు రమేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, ఎఐసీసీ తెలంగాణ ఇన్‌ఛార్జ్ మాణిక్ రావు ఠాక్రే, సీఎల్పీ లీడర్ భట్టి విక్రమార్క, జాతీయ కార్యదర్శి దుద్దిళ్ల శ్రీదర్‌బాబు తో పాటుగా ఎఐసీసీ, టీపీసీసీ పలువురు అగ్ర నాయకులు పాల్గొననున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో మండలాల, గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు, సీనియర్ నాయకులు, ప్రజా ప్రతినిధులు, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, బీసీ, మహిళా సేవాదళ్ లతోపాటు అనుబంధ సంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

కేసీఆర్ ఎన్నికల హామీలను నెరవేర్చాలి

బీజేపీ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముట్టడి

నవతెలంగాణ-ములుగు



డబుల్ బెడ్ రూమ్ ఇండ్లతోపాటు ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. బీజేపీ శ్రేణులు జిల్లా కలెక్టర్ కార్యాలయ ముట్టడికి సిద్ధపడ్డారని విషయం తెలుసుకున్న పోలీసులు కలెక్టర్ కార్యాలయం ముందు భారీ ఎత్తున పోలీసులను మోహరించారు. దీంతో పోలీసులకి బిజెపి కార్యకర్తలకు మధ్య తోపులాట చోటు చేసుకొంది. ఈ తోపులాటలో పలువురు బిజెపి నాయకులు గాయాల పాలై అస్వస్థతకు గురయ్యారు. అనంతరం చింతలపూడి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ కెసిఆర్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని శాంతియుతంగా నిరసన చేస్తున్న బిజెపి నాయకులపై కెసిఆర్ ప్రభుత్వం కుట్టపూరితమైన దాడులకు పాల్పడుతుందని అన్నారు. కెసిఆర్ నియంతలా రాష్ట్రాన్ని పరిపాలిస్తూ ప్రశ్నిస్తున్న గొంతులను అణిచివేయాలని భౌతిక దాడులకు దిగుతూ అక్రమ కేసులు పెట్టడం నిజాం పరిపాలనను అద్దం పడుతుందని అన్నారు. ఇప్పటికైనా కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయాలని, లేనిపక్షంలో రాబోయే ఎన్నికల్లో ప్రజలే బుద్ధి చెప్తామన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నగరపు రమేష్ గాజుల కష్ణ, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కష్ణ, పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ తక్కెలపల్లి దేవేందర్ రావు, అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం, జిల్లా ఉపాధ్యక్షులు ముఖ్య జవహర్ లాల్, అడప బిక్షపతి, ఏనుగు రవీందర్ రెడ్డి, అల్లే జనార్ధన్, జిల్లా కార్యదర్శి శీలమంతుల రవీంద్ర చారి, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొంతిరెడ్డి రాకేష్ రెడ్డి, జిల్లా మోర్చా అధ్యక్షులు జినుకల కష్టాకర్ రావు, కొత్త సురేందర్, చంద మహేష్, మహమ్మద్ యాకుబ్ పాషా, మండల అధ్యక్షులు రాకేష్ పాల్గొన్నారు.

ఆలయాల్లో వరలక్ష్మీ వ్రతాలు









మహదేవ్‌పూర్: మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం సూరారం మహాదేవపూర్ మండల కేంద్రంలో ప్రఖండ ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మి వ్రతం కార్యక్రమం రామాలయం ఆవరణలో నిర్వహించారు. గ్రామ మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా కాళేశ్వరం పుణ్యక్షేత్రంలో ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన సందర్శకులు దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేశారు. వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానం అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సూరారం, మహాదేవపూర్ మందరగిరి దేవస్థానం, అంబటిపెల్లి అమరేశ్వర ఆలయంలో వరలక్ష్మీ వ్రతాలు ఘనంగా నిర్వహించారు.

గణపురం: మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శుక్రవారం శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని వైశ్య సంఘం ఆధ్వర్యంలో వరలక్ష్మి వ్రతం వైభవంగా నిర్వహించారు. ఆలయా అర్చకులు శ్రీమాన్ గోవర్ధన దూర్వాస చారి, శ్రీనివాసాచార్యులు. ఈకార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు భక్తులకు అందించారు. ఆలయ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ పాల్గొన్నారు.

రేగొండ: మండలంలోని సుప్రసిద్ధ శ్రీలక్ష్మీనసింహస్వామి కొడవటంచ దేవస్థానంలో శుక్రవారం ఘనంగా వరలక్ష్మి వ్రతాలు నిర్వహించారు. శ్రావణ మాసంలో నిర్వహించే వరలక్ష్మి వ్రతాలకు మండల వ్యాప్తంగా మహిళా భక్తులు పిల్లాపాపలతో ఉదయాన్నే పెద్ద ఎత్తున తరలి వచ్చారు. ఉదయం ఆలయ సన్నిధిలో సామూహిక కుంకుమార్చనలు అత్యంత వైభవంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారిని గజవాహన సేవలో భాగంగా గ్రామంలో మాడ వీధుల గుండా భక్తుల ఊరేగించారు. ఆలయ చైర్మన్ మాదాడి అనిత కరుణాకర్‌రెడ్డి, ఆలయ ఈవో బిల్లా శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజేందర్, ఎంపీటీసీల పోరం జిల్లా అధ్యక్షులు రవీందర్‌రావు, మహిళా భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గోవిందరావుపేట: మండల కేంద్రంలోని గోవిందరాజస్వామి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా మహిళలు సామూహిక వరలక్ష్మి వ్రతం ఆచరించారు. ప్రధాన అర్చకులు ఆలయానికి వచ్చిన మహిళలతో కుంకుమ పూజాది కార్యక్రమాలను నిర్వహించారు.

సెకండ్ ఏఎన్ఎంల పట్ల సీఎం వైఖరి మారాలి

నవతెలంగాణ-ములుగు

శ్రావణ శుక్రవారం సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్ సమ్మె శిబిరంలో సెకండ్ ఏఎన్ఎంలు వరలక్ష్మీ వ్రతం నిర్వహించి ఇప్పటికైనా సీఎం వైఖరి మారాలని కోరారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్, సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోడి సుజాత ఉపాధ్యక్షురాలు సిలువేరు వజ్రలు మాట్లాడుతూ 16 సంవత్సరాలుగా సేవలందిస్తున్న మా శ్రమను గుర్తించి ముఖ్యమంత్రి మా సర్వీస్ దృష్ట్యా అందరిని రెగ్యులరైజ్ చేసి ఆదుకోవాలని కోరారు. రెగ్యులర్ చేసే విషయంలో ఏదైనా టెక్నికల్ ప్రాబ్లం వస్తే దాన్ని అధిగమించైన కొత్త ఆర్డినెన్స్ గాని కొత్త జీవో ద్వారా గాని మాకు రెగ్యులర్ కు అవకాశం కల్పించి ఆదుకోవాలని కోరుతున్నామన్నారు. ఇంకా కారుణ్య నియామకాలు, రిటైర్మెంట్, బెనిఫిట్స్ ఇంకా తదితర సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తూనే ఉంటామన్నారు. ఈ సందర్భంగా యుటిఎఫ్, డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శులు, లింగారెడ్డి, సోమశేఖర్, వాసుదేవరెడ్డి,చాప బాబు, ఆదిరెడ్డి లు గాంధీ పార్క్ సెంటర్‌లో జరుగుతున్న ఏఎన్ఎం ల సమ్మె కు సంఘీభావం తెలిపారు.



ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు జేరిపోతుల పైడి బాబు, కోడి సుజాత, సిలువేరు వజ్ర, రజిత, ఆదిలక్ష్మి, సులోచన, శకుంతల, సోమలక్ష్మి, భాగ్య ధనలక్ష్మి, చంద్రకళ, పున్యవతి, సమ్మక్క, కవిత, లక్ష్మి, సునీత, పుష్ప, సుగుణ, లక్ష్మి, సరోజిని, స్వప్న, మంగ, వెంకటమ్మ, ఎల్లారీశ్వరి, గంగ, ఆదిలక్ష్మి, వెంకటనర్సమ్మ, మమత, రమ, లలిత, రాజ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



అధైర్య పడొద్దు అండగా ఉంటాం

నవతెలంగాణ-మల్హర్ రావు

అధైర్య పడవద్దు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇన్‌ఛార్జి, పెద్దపెల్లి జిల్లా చైర్మన్ పుట్ట మధుకర్ అన్నారు. మండలంలోని నాచారం గ్రామానికి చెందిన ఎండీ. మజాహారు హుస్సేన్ (గోరే జాన్) అనారోగ్యంతో యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడనే విషయాన్ని తెలుసుకొని శుక్రవారం బాధితున్ని పరామర్శించిఓదార్చారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఈకార్యక్రమంలో మండల మైనార్టీ అధ్యక్షుడు ఎండీ.యాకూబ్ పాషా, సర్పంచ్ కాసాని రామయ్య, కాసాని శ్రీశైలం, కొడారి అశోక్, గాజు శ్రీనులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌ను సన్మానించిన నాయకులు

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలం నూతన తహసీల్దార్‌గా ఇటీవల పదవీ బాధ్యతలు చేపట్టిన లక్ష్మిరాజయ్యను శుక్రవారం అన్నారం ఎంపీటీసీ మంచినీళ్ల దుర్గయ్య, కాంగ్రెస్ నాయకులు సురేందర్, పరిశివేనా, నగేష్‌యాదవ్, చంద్రశేఖర్ రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.



కోటగుళ్ళలో డీఎఫ్ఓ లావణ్య పూజలు

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీభవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో శ్రావణ మాస ఉత్సవాలలో భాగంగా వరలక్ష్మీ వ్రతం పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం కోటగుళ్ళ లో జిల్లా అటవీ శాఖ అధికారి లావణ్య స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు నరేష్ ఆమెను సాధరంగా ఆహ్వానించి అర్చన నిర్వహించారు. ఈసందర్భంగా గోమాతలకు పండ్లను అందజేశారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నరేష్ తీర్థ ప్రసాదాలను ఆశీర్వచనాలను అందజేసి ఘనంగా సన్మానించారు.



కోట గుళ్ళలో ఘనంగా గోమాత పూజ

నవతెలంగాణ-గణపురం

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో శ్రావణ మాస ఉత్సవాలలో భాగంగా వరలక్ష్మీ వ్రతం పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం కోట గుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో గోమాత పూజ ఘనంగా నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను అర్చకులు నరేష్ ప్రారంభించారు. అనంతరం నందీశ్వరునికి, గణపేశ్వరునికి రుద్రాభిషేకం నిర్వహించి గోమాతలకు పండ్లను అందజేశారు. పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నరేష్ భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరు

నవతెలంగాణ-గణపురం

అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరని బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంద మహేష్ అన్నారు, శుక్రవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కలెక్టరేట్ కార్యాలయం ముట్టడికి వెళుతున్న బిజెపి నాయకులను ముందస్తు అరెస్టులు చేశారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి ఇప్పటివరకు నెరవేర్చకపోవడం విడ్డూరమన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు జిట్టబోయిన సాంబయ్య, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మధాసు మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్ల: రాష్ట్ర బీజేపీ పిలుపుమేరకు శుక్రవారం కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్నికి వెళుతున్న బిజెపిపార్టీ మండల నాయకులను ముందస్తుగా అరెస్టులు చేయడం దారుణమని బిజెపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గుర్రపు నాగరాజు అన్నారు. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని ప్రజా సమస్యలపై నిత్యం పోరాడే పార్టీ బిజెపి పార్టీయేనని రాబోయేది డబుల్ ఇంజన్ సర్కారే అని ఆయన అన్నారు. అరెస్టు అయిన వారిలో సమ్మయ్య, బిల్లా కొమరయ్య, కొలుగూరి రమేష్ తదితరులు ఉన్నారు.

కాటారం: భారతీయ జనతా పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరిన కాటారం బిజెపి నాయకులను కాటారం పోలీస్ అధికారులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల సమయంలో ఇచ్చినటువంటి వాగ్దానాలు ప్రతి ఒక్క వ్యక్తికి డబ్బులు బెడ్ రూమ్, దళితులకు మూడెకరాల భూమి, 57 సంవత్సరాలు నిండిన వారికి పింఛన్, నిరుద్యోగులకు భతి అనేక హామీలను కురిపించి తెలంగాణ ప్రజలను నిత్యం మోసగిస్తున్నారని అన్నారు. అరెస్టు అయన వారిలో కాటారం మండల అధ్యక్షులు బొమ్మన భాస్కర్ రెడ్డి, జిల్లా కోశాధికారి దుర్గం తిరుపతి నేత ,ప్రధాన కార్యదర్శి గంట అంకయ్య నేత, పూసాల రాజేంద్రప్రసాద్ పటేల్, జిల్లా బీజేవైఎం ప్రధాన కార్యదర్శి పాగే రంజిత్ కుమార్, మండల ఉపాధ్యక్షులు దోమల సమ్మయ్య , మండల కార్యదర్శి బొంతల రవి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

మహదేవ్‌పూర్: అక్రమ అరెస్టులతో ప్రజా ఉద్యమాన్ని ఆపలేరని బీజేపీ యూత్ అధ్యక్షులు రేవెల్లి రాకేష్ అన్నారు. చలో కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి శుక్రవారం వెళ్తున్న సందర్భంగాపోలీసులు ముందస్తు అరెస్ట్ చేయడాన్ని ఖండించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చకపోతే భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి గోర శ్రీకాంత్ మండల ప్రధాన కార్యదర్శి బొల్లం కిషన్ కాళేశ్వరం బూత్ కార్యదర్శి రేవెల్లి సతీష్ బూత్ ఉపాధ్యక్షులు రేవెల్లి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

బస్టాండ్‌లో సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-నెక్కొండ

మండల కేంద్రంలోని బస్టాండ్ సమస్యలను పరిష్కరించాలని ఆర్టీసీ ఉన్నత అధికారులకు ఎంఆర్‌పిఎస్‌టీఎస్ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ దళిత రత్న వడ్డూరి కుమారస్వామి కోరారు. గత 40 ఏళ్ల ముందు నిర్మించిన బస్టాండ్ సేవలను తిరిగి పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. బస్టాండ్‌లో షాపింగ్ కాంప్లెక్స్ నిరుపయోగంగా మారిందని బస్టాండ్ ప్రాంగణం మొత్తం పిచ్చి మొక్కలతో చెత్తాచెదారంతో గుంతలు పడి పూర్వ వైభవాన్ని కోల్పోయిందని రైల్వే స్టేషన్ కు అతి సమీపంలో ఉండడం. వారాంతపు సంత మంగళవారం కిక్కిరిసిపోయేది. నిత్యం విద్యార్థులు చుట్టుపక్కల గ్రామాల నుండి ఈ బస్టాండ్‌కు వచ్చి వెళ్లేవారు. చుట్టు ప్రక్కల మండలాలకు గ్రామాల ప్రజలకు సేవలందించిన బస్టాండ్ ఆలన పాలన లేక ఉంటుంది. స్థానిక అంబేద్కర్ సెంటర్ మినీ బస్టాండ్‌గా తక్కువ విస్తీర్ణంలో ఉండడం వలన ప్రయాణికులకు చుట్టు ప్రక్కల ఇబ్బందికరంగా ఉంటుంది. చిన్న పిల్లలు. వృద్ధులు నిలువ నీడలేక కూర్చోవడానికి నిలబడడానికి ఇబ్బందికరంగా ఉంటుంది. వర్షం వస్తే దుకాణాల వద్ద ఉండవలసిన పరిస్థితి. పక్కనే ప్రభుత్వ కార్యాలయం ఉండడం వలన నిత్యం రద్దుగా ఉంటుంది. దాదాపుగా నర్సంపేట డివిజన్ లో రెండవ అతి పెద్ద బస్టాండ్ గా పేరు ప్రతిష్టలు పొందిన బస్టాండ్ యొక్క పరిష్కరించాలని కోరారు.

గొర్రెల మందపై కుక్కల స్వైర విహారం

నవతెలంగాణ-చెన్నారావుపేట

గొర్రెల మందలపై కుక్కలు స్వైర విహారం చేసి ఆరు గొర్రెలను చంపిన సంఘటన చోటు చేసుకుంది, మండల పరిధిలోని కోనాపురం గ్రామానికి చెందిన పరికి లచ్చయ్య గొర్రెల మందపై శుక్రవారం ఉదయం కుక్కలు ఒక్కసారిగా గొర్రెల మందపై దాడి చేయడంతో ఆరు గొర్రెలు చనిపోయాయని, 20 పైగా గొర్రెలు తీవ్ర గాయాలయ్యాయి అన్నారు. దీనితో 60 వేల పైగా నష్టం వాటిల్లిందని బాధితుడు రోధిస్తూ తెలిపారు. గొర్రెలు చనిపోయిన విషయం తెలుసుకున్న జిఎంపిఎస్ వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారికి బాలకృష్ణ, ఉప్పరపల్లి డాక్టర్ రాధికకి సమాచారం అందించారు. డాక్టర్ సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన గొర్రెలకు చికిత్స అందించారు. ఈ కార్యక్రమంలో జీఎంపీస్ మండల సలహాదారుడు ఆవుల రాములు, స్థానికులు అశ్రము, కుక్కల రాజు,పోగుల అశోక్, బోయిని రాజు,పరికి అశోక్,మధు, బట్టమేకల కొమురయ్య, తదితరులు ఉన్నారు.

తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ ఎం అర్ ఓ కార్యాలయం ఎదుట శుక్రవారం బీజేపీ వరంగల్ జిల్లా అధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఉద్దేశించి రాష్ట్ర కార్యదర్శి, వరంగల్ జిల్లా ఇంచార్జ్ మాదగాని శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతు రెండు ఏళ్లు కావస్తున్న ఈ జిల్లాకు చెందిన చతకాని ఇంచార్జ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, జిల్లా ఎమ్మెల్యేల అసమర్ధత వల్ల ఇప్పటికి కలెక్టర్ కార్యలము లేదు పక్క జిల్లా లో వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యలయం లేదు పక్క జిల్లాలో వరంగల్ జిల్లా కార్యాలయం వుండటం అక్కడికి వెళ్లడం ఆత్మభిమానం అడ్డు వస్తుంది చీము నెత్తురు ఉంటే వరంగల్ లో తక్షణమ్ కలెక్టరేట్ కార్యాలయం ఏర్పాటు చేయాలి. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్, రత్నం సతీష్ షా నాయకులు డాక్టర్ వన్నాల వెంకటరమణ, గంట రవి జిల్లా ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్, ప్రధాన కార్యదర్శి, బాకం హరిశంకర్, టేకుమట్ల రెణుక, ఆడెపు వెంకట్, కందిమల్ల మహేష్ గోకె వెంకటేష్, మాచర్ల. దీన్ దయల్ , కోట. సతీష్, చిలువేరు రాజేందర్, ఇనుముల అరుణ్, అపురూప రాజీనిష్, గోవింద్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్‌ను సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-హనుమకొండ



అనుమతులేని ప్రైవేట్ కళాశాలపై ఎలాంటి చర్యలు తీసుకొని హనుమకొండ జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని అఖిలభారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున డిమాండ్ చేశారు. శుక్రవారం హనుమకొండ లోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ హనుమకొండ జిల్లా లో కొన్ని ప్రైవేటు జూనియర్ కళాశాలలకు అనుమతి లేకుండా నిర్వహిస్తున్నారని వారిపై చర్యలు తీసుకోవాలని అనేకమార్లు హనుమకొండ డీఐఈఓ గోపాల్ ను కలిసి మెమోరండాలు ఇవ్వడం జరిగింది కానీ డిఐఈఓ గోపాల్ వారి పైన చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు.

కొన్ని ప్రైవేటు కళాశాలలకు ఒక ప్రాంతం లో పర్మిషన్ ఒక దగ్గర ఉంటే మారో ప్రాంతం లో నిర్వహిస్తున్నారని ఆ కళాశాల లకు ఎలాంటి షిఫ్టింగ్ లేకుండా నిర్వహిస్తున్నారని అదేవిధంగా కొన్ని ప్రైవేటు కళాశాలలు ఒక పర్మిషన్ తీసుకొని పదుల సంఖ్య లో కళాశాలలో నిర్వహిస్తున్నారని అకాడమీ ల పేరుతోనీ హాస్టళ్ల పేర్లుతోని కళాశాల నిర్వహిస్తున్నారు వారిపై చర్యలు తీసుకోవాలని అనేకసార్లు డిఐఈఓ ను కోరమని ఆయన వారికి షోకేస్ నోటీసు ఇచ్చి అవి నిజమని తెలిసికూడా నిజం నిర్ధారణ చేయకుండానే వారిపై చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అనుమతులేని కళాశాల యజమాన్యాలకు కొమ్ముకాస్తున్న గోపాల్ ని తక్షణమే సస్పెండ్ చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య తెలంగాణ రాష్ట్ర కమిటీ తరపున రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నామని లేనియెడల పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనకు దిగుతామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

కేసీఆర్‌కి ఎన్నికలంటేనే ఇండ్లు గుర్తుకొస్తాయి



నవతెలంగాణ-సుబేదారి

పేద ప్రజలకు డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని అదేవిధంగా ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు పద్మ ఆధ్వర్యంలో బిజెపి శ్రేణులు ఆందోళన కార్యక్రమం చేపట్టారు. మొదట కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి ర్యాలీగా వచ్చిన బిజెపి నాయకులు కలెక్టర్ కార్యాలయం వద్ద రోడ్ పై బైఠాయించి ధర్నా చేశారు. ఈ సందర్భంగా బిజెపి శ్రేణు లు సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ కు వ్యతిరేకంగా భారీఎత్తున నినాదాలు చేసారు. అనంతరం కలెక్టరేట్‌లోకి చొచ్చుకెళ్లేందుకు బీజేపీ కార్యకర్తల ప్రయత్నించడంతో పోలీసులకు, బీజేపీ కార్యకర్తలకు మధ్య తోపులాట జరిగి మరోసారి కలెక్టరేట్ ప్రాంతం ఉద్రిక్తంగా మారింది. అనంతరం పోలీసులు బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ, జిల్లా ఇన్చార్జ్ డాక్టర్ వి. మురళీధర్ గౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావుల కిషన్, గురుమూర్తి శివకుమార్, డా.పేసరు విజయచందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి దేశినీ సదానందం గౌడ్, కొండి జితేందర్ రెడ్డి, కార్పొరేటర్ గుజ్జుల వసంత మహేందర్ రెడ్డి,కార్యకర్తలను అరెస్ట్ చేసి సుబేదారి పోలీస్‌స్టేషన్‌కు తరలించి అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు జువ్వాడి నర్సింగ రావు, బైరీ శ్రావణ్, వివిధ మోర్చల అధ్యక్షులు భరత్ గౌడ్, నాంపల్లి శ్రీనివాస్, పుల్యాల రవీందర్ రెడ్డి, జన్ను మధు, సయాధుద్దిన్, మలోతు నానునాయక్, మండల, డివిజన్ అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు.

మునుగోడు హామీలను తక్షణమే నెరవేర్చాలి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మునుగోడు ఎన్నికల లో గీత కార్మికులకు ఇచ్చిన హామీలను తక్షణమే నెరవేర్చాలని, రాబోయే ఎన్నికలలో అన్ని పార్టీల మేనిఫెస్టోలో కల్లగీతా కార్మిక సంక్షేమం ఉండేలా చూసి వాటిని అమలు చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి, సోషల్ మీడియా కన్వీనర్ బుర్ర శ్రీనివాస్ గౌడ్ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గీత కార్మికులు అష్ట కష్టాలు పడుతూ ఏ ఆదరణకు నోచుకోకుండా, అత్యంత ప్రమాదకరమైన వత్తిలో కొనసాగుతున్నారన్నారు. వృత్తిలో భాగంగా ఇంటి నుండి బయలుదేర గీతా కార్మికులు మళ్లీ ఇంటికి వచ్చేంతవరకు ప్రాణాలు అర చేతిలో పెట్టుకొని కుటుంబ సభ్యులు ఎదురు చూడటం ఏ వత్తిలో లేని దీన పరిస్థితి అని ఆవేదన వ్యక్తంచేశారు.

ఎన్నికల ప్రచారానికి వచ్చే పార్టీలకు ప్రతినిధులకు ప్రతి గీత కార్మిక సొసైటీ నుండి గీతా కార్మిక సంక్షేమం కోసం కల్లుగీతా కార్మిక సంఘం ప్రతిపాదించిన డిమాం డ్లను అన్ని పార్టీలు వారి మేనిఫెస్టోలో పొందుపరిచేలా డిమాండ్ చేస్తూ వినతి పత్రాలు అందజేయాలని సొసైటీ అధ్యక్షులను, గీతా కార్మికులను ఈ సందర్భంగా వారు కోరారు.

రామాలయంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండలోని శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయంలో శుక్రవారం సామూహిక శ్రీవరలక్ష్మీ వ్రతాలు ఘనంగా జరిగాయి .ప్రతీ సంవత్సరం శ్రావణమాసంలో పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం రోజున ఇక్కడి ఆలయ ప్రధాన మండపంలో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలో ఆలయ అర్చకులు బివియన్ శాస్త్రి, ఆలయ కమిటీ చైర్మన్ పొడిశెట్టి సత్యం ఆధ్వర్యంలో పూజాది కార్యక్రమాలు జరిగాయి. ఆలయంలో కొలువుదీరిన ఉత్సవ మూర్తులకు మూలవిరాట్టులకు, పంచామత అభిషేకాలు నిర్వహించిన అనంతరం శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి ఉత్సవమూర్తికి శ్రీ సూక్త విధానంలో పంచామత అభిషేకాలు నిర్వహించి అలంకరించారు. అనంతరం అర్చకులు వరలక్ష్మి వ్రత మహత్యాన్ని వివరించి శాస్త్రోక్తంగా వ్రతాన్ని హాజరైన మహిళా భక్తులచే నోమించారు. కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు బూరుగుపల్లి శ్రవణ్ శాస్త్రి, గన్ను సత్యం పద్మలత, డింగరి పవన్ కుమార్, పలుసం పూర్ణచందర్, కిషన్, సావిత్రి, కొమురవెల్లి శారద, తాటిపల్లి సురేఖ పాల్గొన్నారు.

ఇనుగాలను కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించాలి

నవతెలంగాణ-నడికూడ

పరకాల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఇనగాల వెంకట్రాం రెడ్డిని ప్రకటించాలని కోరుతూ నియోజకవర్గంలోని మండలాల, పరకాల పట్టణ, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ చెందిన మూడు డివిజన్ల అధ్యక్షులు జిల్లా నాయకులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పిసిసి కోఆర్డినేటర్ బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, చాడ కొమురరెడ్డి, కొండేటి కొముర రెడ్డి, నాలుబల కృష్ణన్న, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్, కొయ్యడ శ్రీనివాస్, డాక్టర్ మలహాల్‌రావు, గుండాల క్రాంతి, బొమ్మతి చంద్రపాల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వర్ధన్నపేట టికెట్‌కు డాక్టర్ రామకృష్ణ దరఖాస్తు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హనుమకొండ జిల్లా ఎస్సీ డిపార్ట్‌మెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా గాంధీభవన్లో అల్లం భాస్కర్ జనరల్ సెక్రటరీ అడ్మిన్ అప్లికేషన్ అందజేయడం జరిగింది. అనంతరం డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ నియోజ కవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ కష్ట సుఖాలను పాలుపంచుకుంటూ నియోజకవర్గాన్ని అభివద్ధి పథంలో నడిపిస్తానన్నా రు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సెల్ చైర్మన్ డాక్టర్ శ్రవణ్ పాలూరి మాజీ సర్పంచ్ సామ్యూల్ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ రమేష్ మహేందర్ రెడ్డి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భూకంపంపై అధికారికంగా సమాచారం లేదు

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ జిల్లా లో భూకంపం శుక్రవారం ఉదయం 3:48 నిమిషాలకు భూకంపం సంభవించిందని ఇటీవల సోషల్ మీడియాలో వచ్చిన వార్త పైన అధికారికంగా ఎలాంటి సమాచారం లేదని వరంగల్ రెవిన్యూ అధికారులు చెపుతున్నారు. భూకంపం వచ్చినట్లుఎలాంటి సంఘటనలు చోటు చేసుకోలే దని సంబంధించిన అధికారులు చెపుతున్నారు.

ఉద్యోగులకు ఇచ్చిన బీసీబంధు రద్దు చేయాలి

నవతెలంగాణ-నెక్కొండ

నెక్కొండ మండలం అప్పలావుపెట గ్రామంలో మంజూరైన బీసీ బందులో ఇద్దరు ఉద్యోగులకే చెక్కులు మంజూరయ్యని తక్షణమే ఆ చెక్కులను రద్దు చేయా లని జిల్లా కలెక్టర్ గ్రామస్తుడు చిలకలపల్లి యాకయ్య ఫిర్యాదు చేశాడు. గ్రామం లోని వ్యక్తి రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగి కుమారుడు విద్యార్థి రాంచరణ్, ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ గా పని చేస్తున్న రాము వ్యక్తికి బీసీ బందు మంజూరు చేయడం అనర్హతగా గుర్తించి తక్షణమే ఆ చెక్కులను రద్దు చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇద్దరు చెక్కులను రద్దుచేసి గ్రామంలో అర్హత గల పేదలకు బిసి బందు చెక్కులను తక్షణ మంజూరు చేసి పంపిణీ చేయాలని కోరారు.